తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 29.07.2024 | సంపుటి : 11 సంచిక : 19 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.APTEL / 2013 /50370

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698






## ఆగస్టు 1న స్కిల్ యూనివర్సిటీకి

# శంకుస్థాపన



- ముచ్చర్లలో రూ.100 కోట్లతో 50 ఎకరాల్లో నిర్మిస్తాం
- కల్వకుర్తి - హైదరాబాద్ నాలుగు లేన్ల రహదారి నిర్మిస్తాం
- జులై 31లోపే రూ.1.50లక్షల లోపు రుణమాఫీ
- ఆగస్టు ఆఖరుకల్లా రూ.2 లక్షలలోపు పూర్తి చేస్తాం
- కల్వకుర్తి బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**కల్వకుర్తి(జనంసాక్షి):** జులై 31 లోపే రెండో విడత రుణమాఫీ పూర్తి చేస్తామని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో మూడు రోజుల్లో ముచ్చెర్లలో స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేస్తామని సీఎం వివరించారు. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లోనూ భారాసకు గుండుసున్నానే వస్తుందని సీఎం జోస్యం చెప్పారు."కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం. ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్, రహదారుల కోసం రూ.180కోట్లు మంజూరు చేస్తాం. ఆమన్‌గల్‌కు డిగ్రీ కళాశాల మంజూరు చేస్తాం. కల్వకుర్తి నుంచి హైదరాబాద్‌కు నాలుగు లేన్ల రహదారి తెస్తాం. దీనిపై ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కూడా మాట్లాడాం. నేను చదువుకున్న తాండ్ర హైస్కూల్ అభివృద్ధికి రూ.5కోట్లు మంజూరు చేస్తున్నా. కల్వకుర్తిలో నిరుద్యోగం పారదోలడానికి స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. మాడగుల మండల కేంద్రంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తాం" అని సీఎం ప్రకటించారు.కల్వకుర్తి

మిగతా 2లో..



## హైదరాబాద్ హెరిటేజ్‌ను కాపాడుతాం

- అపూర్వ,అద్భుత కట్టడాలకు తెలంగాణ నిలయం
- కుతుబ్‌షాహీ హెరిటేజ్ పార్క్‌లో అగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్(జనంసాక్షి):** నగరంలోని కుతుబ్‌షాహీ హెరిటేజ్ పార్క్‌లో అగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుతుబ్‌షాహీ టూంబ్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పరిశీలించారు.సీఎం అక్కడ మొక్క నాటి హరిత స్ఫూర్తిని చాటారు. 2013 లో కుతుబ్‌షాహీ వారసత్వ

మిగతా 2లో..

### దివంగత నేత జైపాల్‌రెడ్డికి

## సీఎం ఘన నివాళి

కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. జైపాల్‌రెడ్డి చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డి, పొన్నం, వేంనరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు.





### మను భాకర్‌కు

## కాంస్యం

ఒలింపిక్స్‌లో భారత్ తరపున షూటింగ్ విభాగంలో 12 ఏళ్ల ఎదురుచూపులకు తెరదించుతూ.. మను భాకర్ కాంస్యాన్ని కైవసం చేసుకుంది.దీనిపై హర్షం వ్యక్తం చేసిన మను..ఇదంతా మాటల్లో వర్ణించలేకపోతు న్నానని.. ఓ కలలా ఉందని పేర్కొంది. పతకం సాధించిన సందర్భంగా తన ఆనందాన్ని పంచుకుంటూ..భారత్‌కు చాలా కాలం తర్వాత షూటింగ్‌లో పతకం వచ్చిందని.. దీన్ని గొప్పగా భావిస్తున్నట్లు తెలిపింది.

స్పోర్ట్ పేజీలో..

### కేంద్ర మంత్రి కుమారస్వామికి

## అస్వస్థత

ఆస్పత్రికి తరలింపు



వార్త 2లో

## నిండుకుండలా శ్రీశైలం

### ఏ క్షణమైనా గేట్లు తెరిచేందుకు అధికారుల సన్నద్ధం

**కర్నూలు(జనంసాక్షి):** శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం చేరుతోంది. జలాశయానికి ప్రస్తుతం జూరాల నుంచి దాదాపు 3లక్షల క్యూసెక్కులు, సుంకేశుల నుంచి 1.40లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.కుడిగట్టు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి 60,977 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 872.60 అడుగులకు చేరింది.అల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయి నీటిమట్టం ఉండటంతో ఎగువ ప్రాంతం నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. మరో వైపు తుంగభద్ర, సుంకేశుల జలాశయాలు కూడా నిండిపోవడంతో అటువైపు నుంచి కూడా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. మరో 13 అడుగుల మేర నీటిమట్టం పెరిగితే శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయికి చేరుకుంటుంది. దీంతో ఈనెల 30న శ్రీశైలం గేట్లు తెరిచేందుకు ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం.



### చోరీకి గురైన సెల్‌ఫోన్ల రికవరీలో..

## తెలంగాణకు దేశంలోనే రెండో స్థానం



**హైదరాబాద్(జనంసాక్షి)** చోరీకి గురైన సెల్‌ఫోన్లు రికవరీ చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి జులై 25 వరకు 21,193 సెల్‌ఫోన్లు రికవరీ చేశారు.ఫోన్ల దొంగతనాలను అరికట్టేందుకు టెలికమ్యూనికేషన్ల శాఖ సిఈఐఆర్ పోర్టల్‌ను అభివృద్ధి చేసింది. ఈ పోర్టల్‌ను గతడాది మే 17న దేశవ్యాప్తంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో దీన్ని 2023 ఏప్రిల్ నుంచి ప్రయోగాత్మకంగా

మిగతా 10లో..

## మోటార్లకు మీటర్లు ఒప్పందం మేం చేయలేదు

### భారాస ఎమ్మెల్యే హరీశ్ వెల్లడి



**హైదరాబాద్(జనంసాక్షి):**విద్యుత్ మీటర్ల విషయమై శాసనసభలో వాడీవేడి చర్చ జరిగింది. బడ్జెట్‌పై సాధారణ చర్చకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమాధానం అనంతరం బీఆర్‌ఎస్ సభ్యుడు హరీశ్‌రావు వివరణలు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేవనెత్తిన అంశంపై హరీశ్ స్పందిస్తూ ఉదయ్ పథకం ఒప్పందం తీసుకొచ్చి వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ అంగీకరించారని సీఎం చెప్పారని ఆక్షేపించారు. మేము ప్రభుత్వంలో ఉండగా వ్యవసాయ మీటర్లకు పెట్టకూడదని రూ. 30వేల కోట్లు వదులుకున్నామని హరీశ్ స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతామని తాము ఎప్పుడూ చెప్పలేదని తలకిందులుగా తపస్సు చేసినా మీటర్లు పెట్టబోమన్నారు. తిరిగి హరీశ్‌రావు మాట్లాడుతుండగా జోక్యం చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడానికి అని ఒప్పందం అని తాను చెప్పలేదన్నారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర మీటర్లు పెడతామని ఒప్పందాలు చేసుకున్నారని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ తప్పులు ఒప్పుకుంటే వచ్చేసారి రెండు సీట్లైనా వస్తాయని, లేదంటే వార్డు మెంబర్ కూడా గెలవరని వ్యాఖ్యానించారు. గతంలో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే రాష్ట్ర డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న సీఎం స్మార్ట్ మీటర్లు పెట్టక తప్పనిసరి పరిస్థితి వచ్చిందన్నారు. అనంతరం చర్చను ముగించిన శాసనసభాపతి ప్రసాద్ కుమార్ సభను సోమవారానికి వాయిదా వేశారు.

### ప్రశాంత్ కిశోర్

## రాజకీయ పార్టీ..

### త్వరలో ప్రారంభం

**పట్నా(జనంసాక్షి)** ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు ప్రశాంత్ కిశోర్ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం చేపడుతోన్న 'జన్ సురాజ్' యాత్రను. .రాజకీయ పార్టీగా మలచనున్నట్లు తెలిపారు. అక్టోబరు 2న గాంధీ జయంతి రోజు ప్రారంభించనున్నట్లు చెప్పారు. వచ్చే

మిగతా 10లో..



## ఏటా ఆరున్నరలక్షల ఎకరాల ఆయకట్టు పెంచుతాం



- గత ప్రభుత్వాలు కమిషన్ల కోసం ప్రాజెక్టులు కట్టారు
- కేటీఆర్ మాటలను ప్రజలు నమ్మరు
- ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలోని ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. నీటపారుదలశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు."ఈ ఆర్థిక సంవత్సరం నీటిపారుదలశాఖలో రూ.10,820 కోట్ల మేర పనులకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. ఈ పనులపై రాష్ట్రంలోని ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించాం. ఇక ప్రతి ఏడాది ఆరు నుంచి ఆరున్నర లక్షల కొత్త ఆయకట్టు కోసం కృషి చేయాలని నిర్ణయించాం. ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిపై సమీక్షిస్తాం. గత ప్రభుత్వ హయాంలో కమీషన్లకు కక్కుర్తి పడి ప్రాజెక్టులు కట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మళ్లీ అనాలోచితంగా మాట్లాడారు. ఆయన అవగాహనా రహిత్యాన్ని, బాధ్యతలేని మాటలను ఖండిస్తున్నాం. కేటీఆర్.. జోసెఫ్ గోబెల్ రామారావు అని పేరు పెట్టుకుంటే మంచిది. ఆయన్ను కూడా మించిపోయారు. గతంలో భారాస తీసుకున్న చర్యలతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కేటీఆర్ మాటలను ప్రజలు నమ్మరు" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

### పశ్చిమాసియాలో

## పరిస్థితులు ఉద్రిక్తం

- హెజ్‌బొల్లా దాడిని సహించేది లేదు
- 12 మంది పిల్లలు, యువత మృతి చెందారు
- ఫలితం అనుభవిస్తారని నెతన్యాహు హెచ్చరిక



**జెరుసలెం(జనంసాక్షి):**లెబనాన్ వైపు నుంచి హెచ్‌బొల్లా ప్రయోగించిన రాకెట్లు మాజ్‌దల్ షామ్స్ అనే ప్రాంతంలో 12 మంది ఇజ్రాయెలీ పిల్లలు, యువత ప్రాణాలు బలిగొన్నాయి. ఈ ఘటనతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. ఈ పిల్లల హత్యకు హెజ్‌బొల్లాపై తీవ్ర స్థాయిలో ప్రతీకారం తీర్చుకొంటామని ప్రధాని నెతన్యాహు హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం సీనియర్ సైనికాధికారులతో భేటీ అయ్యారు. అక్టోబర్ 8వ తేదీ నుంచి ఇజ్రాయెల్‌-లెబనాన్ మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. నాటి నుంచి ఇదే హెజ్‌బొల్లా అతిపెద్ద దాడి. ఈ ఘటన తర్వాత ఇజ్రాయెల్ చూస్తూ కూర్చోదని నెతన్యాహు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ చూడనంత మూల్యం హెజ్‌బొల్లా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈ ఘటన జరిగే సమయానికి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

మిగతా 2లో..



## ప్రతిచర్యలు తప్పవు

### జర్మనీలో అమెరికా క్షిపణుల మొహరింపు వ్యాఖ్యలపై పుతిన్ ఆగ్రహం

**మాస్కో(జనంసాక్షి)** జర్మనీలో క్షిపణులను మోహరి సామని అమెరికా పేర్కొనడాన్ని తీవ్రంగా పరిగణిస్తోన్న రష్యా.. మరోసారి దీనిపై స్పందించింది. జర్మనీలో లేదా యూరప్‌లో ఎక్కడైనా సుదూర లక్ష్యాలను ఛేదించే క్షిపణులను మోహరించే ఉద్దేశం ఉంటే మాత్రం..తాము కూడా మధ్యంతర శ్రేణి అణ్వాయుధాల తయారీని

మిగతా 10లో..



## ఖాదీ ధరించండి.. చేనేతను ఆదరించండి

### మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ పిలుపు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశ వ్యాప్తంగా ఖద్దర్ విక్రయాలు 400 రెట్లు పెరిగి తొలిసారి రూ.1.5 లక్షల కోట్లను దాటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రతీ ఒక్కరు ఖాదీని ధరించి చేనేతకు చేయూతనివ్వాలని ఆయన పిలుపునిచ్చారు.పారిస్ ఒలింపిక్స్‌లో బరిలోకి దిగుతున్న భారత అథ్లెట్లకు దేశం మొత్తం మద్దతుగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆయన నేడు 112వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ఎదుట భారత పతాకాన్ని రెపరెలాడించే అరుదైన అవకాశం వారికి ఉందని.. మనం వారిని

మిగతా 10లో..

## వ్యవస్థల వైఫల్యం వల్లే విద్యార్థుల మృతి

### దిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనపై రాహుల్ గాంధీ స్పందన



**దిల్లీ(జనంసాక్షి):** పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, భద్రతలేని నిర్మాణం, ప్రభుత్వ సంస్థల బాధ్యతారాహిత్యానికి సామాన్య ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో భారీ వర్షాల కారణంగా సివిల్స్ శిక్షణా కేంద్రంలోకి వరద పోటెత్తి ముగ్గురు అభ్యర్థులు మృతిచెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాల పట్ల రాహుల్ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపర్చారు."దిల్లీలోని ఓ భవనం బేస్‌మెంట్‌లో నీరు చేరి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మృతి చెందడం చాలా దురదృష్టకరం. కొద్దిరోజుల క్రితం వర్షాలకు విద్యుదాఘాతంతో ఓ విద్యార్థి మృతి చెందాడు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ ఘటన వ్యవస్థల సంయుక్త వైఫల్యం. అసురక్షిత నిర్మాణం, పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, సంస్థల బాధ్యతారాహిత్యం వల్ల సామాన్య పౌరులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. సురక్షితమైన, సౌకర్యవంతమైన జీవితం ప్రతీ పౌరుడి హక్కు. దాన్ని అందించడం ప్రభుత్వాల బాధ్యత" అని రాహుల్ 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. సెంట్రల్ దిల్లీలోని రాజిందర్ నగర్‌లో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద పోటెత్తి సివిల్స్‌కు సన్నద్ధమవుతున్న ముగ్గురు

మిగతా 2లో..

## పేదల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

### రహదారులను నాణ్యతతో నిర్మిస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ఖమ్మం(జనంసాక్షి):** రాష్ట్రంలో పేదల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో సుమారు రూ.2.5 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న కిష్టాపురం- తురకగూడెం, తురకగూడెం- చితల్‌తండా రహదారుల నిర్మాణాలకు, పాలేరులో సైడ్‌డ్రైన్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి

మిగతా 10లో..



## కేంద్ర మంత్రి కుమారస్వామికి అస్వస్థత

**బెంగళూరు(జనంసాక్షి):** కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం బెంగళూరులో మీడియాతో మాట్లాడుతుండగా ఆయన ముక్కు నుంచి రక్తం కారడం ఆందోళనకు గురిచేసింది.వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, పార్టీ నేతలు ఆయన్ను హుటాహుటిన అపోలో ఆసుపత్రికి తరలించారు. వచ్చే వారం ప్రారంభం కానున్న భాజపా–జేడీఎస్ పాదయాత్రకు సంబంధించిన బెంగళూరులోని ఓ హోటల్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆయన ముక్కు నుంచి రక్తం కారడం, చొక్కాపై రక్తపు మరకలతో ఉన్న దృశ్యాలు ప్రసారమాధ్యమాల్లో చూసిన జేడీఎస్ శ్రేణులు ఆందోళనకు గురయ్యారు. అయితే, కుమారస్వామికి వైద్యులు అందిస్తున్న చికిత్సకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు.భాజపా–జేడీఎస్ సమన్వయ కమిటీ సమావేశం ఆదివారం ఉదయం జరిగింది. ఈ సమావేశంలో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ఎత్తిచూపుతూ బెంగళూరు నుంచి మైసూర్ పాదయాత్ర నిర్వహించే అంశంపై చర్చించారు. ఈ పాదయాత్ర వచ్చే శనివారం మొదలై ఏడు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది.

## యుద్ధం వస్తే.. వినాశం చేస్తాం

– ఉత్తర కొరియా



సియోల్(జనంసాక్షి): ఒకవేళ యుద్ధం వస్తే శత్రువులను వినాశనం చేస్తామని ఉత్తర కొరియా పేర్కొంది. కొరియన్ యుద్ధ విరమణ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ దేశ సైనిక ఉన్నతా ధికారులు ఈ వ్యాఖ్యలు చేశారు.కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్న ఆ భేటీలో.. సైనికాధికారులు ఈ విధంగా స్పందించినట్లు ఉ.కొరియా అధికారిక మీడియా వెల్లడించింది.”అణు యుద్ధానికి అమెరికా, దక్షిణ కొరియాలు రెచ్చగొడుతున్నాయి. ఈ తరుణంలో అధినేత ఆదేశాలతో ఎటువంటి ఆలస్యం లేకుండా శత్రువును పూర్తిగా నాశనం చేసేందుకు అవసరమైన యుద్ధ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకుంటాం” అని ఉత్తర కొరియా సైనికాధికారులు ప్రతిజ్ఞ చేశారు.దక్షిణ కొరియాతో మూడేళ్ల యుద్ధానికి విరామమిస్తూ.. అమెరికా, చైనాలతో జులై 27, 1953న ఉత్తర కొరియా ఓ తాత్కాలిక సంధి చేసుకుంది. జులై 27న విక్టరీ దినోత్సవంగా ఉత్తర కొరియా ఉత్సవాలు నిర్వహించుకుంటుండగా.. దక్షిణ కొరియా మాత్రం ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించదు. అయితే, అది కేవలం తాత్కాలిక సంధిగానే పరిగణిస్తున్నారు. ఒప్పందం జరగకపోవడంతో సాంకేతికంగా ఇరు పక్షాలు ఇంకా యుద్ధంలో ఉన్నట్లేనని భావిస్తున్నారు.మరోవైపు, కొంతకాలంగా అమెరికా, ఉత్తర కొరియాల మధ్య దౌత్య సంబంధాలు లేకపోవడంతోపాటు అణునిరాయుధీకరణపై 2019 నుంచి చర్చలు కూడా నిలిచిపోయాయి. అమెరికా అధ్యక్షుడిగా కొత్తగా ఎవరు వచ్చినా ఈ పరిణామంలో మార్పు ఉంటుందని ఆశించడం లేదని ఉ.కొరియా ఇటీవల పేర్కొంది.

## చైనాలో విరిగిపడ్డ కొండచరియలు..

– 12 మంది సజీవ సమాధి

బీజింగ్(జనంసాక్షి):చైనా దేశాన్ని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. గత గురువారం నుంచి అక్కడ కుంభవృష్టి కురుస్తున్నది. ఆగ్నేయ ప్రాంతంలో కురుస్తున్న ఈ భారీ వర్షాలకు జనజీవనం విలవిల్లాడుతోంది. హునాన్ ప్రావిన్స్‌లోని హెంగ్‌యాంగ్ నగర పరిధిలోగల యూలిన్ గ్రామంలో ఓ ఇంటిపై కొండచరియలు విరిగిపడ్డాయి.దాంతో ఆ ఇంట్లోని 18 మంది కొండచరియల కింద చిక్కుకుపోయారు. దాంతో సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్స్ హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నాయి. కొండ చరియలు తొలగించి తీవ్ర గాయాలతో ఉన్న ఆరుగురిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మిగతా 12 మంది ప్రాణాలు కోల్పోయారు.గేమి తుపాను కారణంగా చైనాలో గురువారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం ఈ తుపాను బలహీన పడినప్పటికీ ఇంకా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. భారీ వర్షాల కారణంగా పర్వతాల పైనుంచి వస్తున్న నీటి కొండచరియలు విరిగిపడ్డాయని స్థానిక మీడియా తెలిపింది.కాగా భారీ వర్షాల వల్ల చైనాలోని చాలా ప్రాంతాల్లో మరణాలు నమోదయ్యాయి. భారీ వర్షాలు, ఈదురు గాలుల ధాటికి షాంఘై నగరంలో ఓ భారీ చెట్టు నేలకూలింది. ఈ ఘటనలో ఓ డెలివరీ బాయ్ అక్కడికక్కడే మృతిచెందాడు. పలుచోట్ల కాలువల్లో గల్లంతై, కరెంటు షాక్ కొట్టి పలువురు మరణించారు.

## కమలకు విరాళాల వెల్లువ

వాషింగ్టన్: డెమోక్రటిక్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సేకరణలో దూసుకెళ్తున్నారు. బైడెన్ వైదొలిగిన అనంతరం బరిలోకి వచ్చిన ఆమె.. వారం వ్యవధిలోనే దాదాపు 20 కోట్ల డాలర్లను సేకరించడం గమనార్హం. పార్టీలో ఆమెకు రోజురోజుకూ మద్దతు పెరుగుతుండగా ట్రంప్ తో పోటీ విషయంలోనూ దూసుకెళ్తున్నారు. అయితే.. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ తీవ్రంగా ఉండనుందని, కేవలం కొన్ని రాష్ట్రాల్లోని తక్కువ ఓటర్లే గెలుపోటములను నిర్ణయిస్తారని ఆమె ప్రచార బృందం తెలిపింది. ”అధ్యక్ష రేసు నుంచి బైడెన్ నిష్క్రమించిన అనంతరం.. ‘టీమ్ హారిస్’ రికార్డు స్థాయిలో 200 మిలియన్ డాలర్ల విరాళాలు సేకరించింది. ఈ మొత్తంలో 66 శాతం మొదటిసారి దాతల నుంచే వచ్చాయి. అదేవిధంగా 1.70 లక్షల మంది కొత్త వాలంటీర్లు ప్రచార పర్వంలో చేరారు. క్షేత్రస్థాయిలో లభిస్తోన్న విశేష ఆదరణకు ఇదే నిదర్శనం” అని హారిస్ ఫర్ ప్రెసిడెంట్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ మైఖేల్ టైలర్ తెలిపారు. అధ్యక్ష అభ్యర్థి రేసులోకి ప్రవేశించి వారమే అయినప్పటికీ.. డెమోక్రాట్ల మద్దతు పొందినట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో నిధుల సేకరణ మొదలు.. పెద్దఎత్తున వాలంటీర్లను కూడగట్టడం వరకు.. ట్రంప్– వాన్స్ జోడీని ఓడించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. హారిస్‌తో సంవాదం జరిపేందుకు ట్రంప్ భయపడుతున్నట్లు పేర్కొన్నారు.”ఎన్నికల రేసులో కమల దూసుకెళ్తుండటం, పెద్దఎత్తున మద్దతు లభిస్తుండటం వాస్తవమే. అయితే.. ఎన్నికలు హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. కొన్ని రాష్ట్రాల్లోని అతి తక్కువ ఓటర్లే విజయావకాశాలను నిర్ణయిస్తారు. ఎన్నికలకు ఇంకా 100 రోజుల సమయమే మిగిలి ఉంది. అందుకే.. దేశవ్యాప్తంగా ప్రచారాన్ని మరింత ముమ్మరం చేస్తాం. ఈ వారాంతంలోనే 2300కుపైగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం” అని టైలర్ తెలిపారు. నవంబరులో జరగబోయే ఎన్నికల్లో ప్రజాశక్తితో భారీ మెజార్టీతో గెలుస్తానని కమల ఇప్పటికే ధీమా వ్యక్తం చేశారు.



# ఆగస్టు 1న స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన

ప్రజలతో వాదించి గెలవడం కష్టమని, ప్రజా సమస్యల పరిష్కారంలో కల్వకుర్తి ప్రజాప్రతినిధులకు ప్రత్యేకత ఉందని సీఎం రేవంత్ కొనియాడారు. కల్వకుర్తి ప్రజాప్రతినిధుల్లో జైపాల్‌రెడ్డి నేర్పించిన విలువలు కనిపిస్తుంటాయని పేర్కొన్నారు. తల్లిని చంపి బిడ్డను కాపాడారు అని ప్రధాని మోదీ ఆరోపణ చేశారని సీఎం గుర్తు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి ప్రత్యేక తెలంగాణ ప్రాధాన్యతను జైపాల్‌రెడ్డి వివరించారని రేవంత్ పేర్కొన్నారు.రుణమాఫీ చేసి చూపించాలని బీఆర్ఎస్ నేతలు సవాల్ విసిరారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఆగస్టులోపే రుణమాఫీ చేస్తామని, జులై 31లోపే రూ.1.50 లక్షల్లోపు రైతు రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు ఆఖరుకల్లా రూ.2 లక్షల్లోపు రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు కష్టాలు వచ్చాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, పేదలకు ఎవరికీ కష్టాలు రాలేదని, కేసీఆర్ కుటుంబానికి కష్టాలు వచ్చాయని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. అధికారం పోయిందనే బాధ కేసీఆర్‌లో స్పష్టంగా కనిపిస్తోందని, ప్రజలు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించారని పేర్కొన్నారు. కల్వకుర్తిని అభివృద్ధి చేస్తానని ఎన్నికల సభలో చెప్పానని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని, కల్వకుర్తిలో ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్, రోడ్ల కోసం రూ.180 కోట్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కల్వకుర్తిలో నిరుద్యోగితను పారదోలడానికి స్కిల్ సెంటర్, ఆమన్‌గల్‌లో డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మాడుగల మండల కేంద్రంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.కల్వకుర్తి నియోజకవర్గంలో బీటీ రోడ్లు వేస్తామని, కల్వకుర్తి నుంచి హైదరాబాద్‌కు 4 లైన్ల రహదారి వేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. తాను చదివిన తాండ్ర ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేస్తామని, రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. ముచ్చర్లలో 50 ఎకరాల్లో రూ.100 కోట్లతో ఆగస్టు 1న యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.జైపాల్‌రెడ్డికి పదవులతో గౌరవం రాలేదు, జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం వచ్చింది. రుణమాఫీ చేసి చూపించాలని బీఆర్ఎస్ నేతలు సవాల్ విసిరారు. ఆగస్టులోపే రుణమాఫీ చేస్తాం. జులై 31లోపే రూ.1.50 లక్షల్లోపు రైతు రుణాలు మాఫీ చేస్తాం. ఆగస్టు ఆఖరుకల్లా రూ.2 లక్షల్లోపు రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తాం.





## హైదరాబాద్ హెరిటేజ్‌ను కాపాడుతాం

సంపద పరిరక్షణ ప్రాజెక్టును అగాఖాన్ ఫౌండేషన్ చేపట్టింది. రాష్ట్ర సాంస్కృతిక శాఖతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్‌షాహీలు ఈ ప్రాంతాన్ని పాలించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ప్రత్యేకమైన సాంస్కృతిక ముద్రను వేశారని చెప్పారు. చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్‌షాహీ సమాధులు, పైగా సమాధులు, వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, అలంపూర్ దేవాలయాలు వంటి వాస్తు అద్భుతాలకు తెలంగాణ నిలయంగా ఉందన్నారు. శతాబ్దాలుగా హైదరాబాద్ ‘గంగా–జమునా తెహజీబ్’గా పిలువబడుతూ బహుళ జాతులు, సంస్కృతుల సామరస్యాన్ని చూసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడటంతో పాటు ప్రపంచ పటంలో సగర్వంగా ఉంచుతుందని చెప్పారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం తెలంగాణకు గర్వకారణమని రేవంత్‌రెడ్డి చెప్పారు.



## ఎల్‌ఆర్‌ఎస్‌పై కాంగ్రెస్ మాట తప్పింది: హరీశ్‌రావు

హైదరాబాద్: హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఎల్‌ఆర్‌ఎస్ రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని చెప్పిన కాంగ్రెస్..నేడు మాట తప్పిందన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ పేరిట ఫీజు వసూలు చేసేందుకు సిద్ధమైందని పేర్కొన్నారు. ‘నో ఎల్‌ఆర్‌ఎస్– నో బీఆర్‌ఎస్’ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి ఇప్పుడు ఫీజులు వసూలు చేస్తామనడం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. గతంలో చేసిన ప్రకటనకు అనుగుణంగా ఎల్‌ఆర్‌ఎస్‌ను ఎలాంటి ఫీజులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మోసపూరిత హామీ ఇచ్చినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## కర్ణాటకలో పాలన గాడితప్పింది

క్షీణించిన శాంతి భద్రతలు..
ప్రభుత్వంపై మండిపడ్డ నిర్మలా

**బెంగళూరు:** కాంగ్రెస్ నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వంపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తీవ్ర విమర్శలు చేశారు.రాష్ట్రంలో ద్రవ్యోల్బణం పెరిగిందని ఆరోపించారు. శాంతి భద్రతలు క్షీణిస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కారణంగా కర్ణాటకకు అన్యాయం జరిగిందని సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపై సీతారామన్ తాజాగా స్పందించారు.ఇంధనం, పాలు, స్టాంప్ డ్యూటీ ధరలను పెంచడంతో పాటు మూలధన వ్యయం తక్కువ ఉండడం వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ”జాతీయ సగటు కంటే కాంగ్రెస్ నేతృత్వంలో కర్ణాటకలో ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. జూన్ 2023– జూన్ 2024 మధ్య ద్రవ్యోల్బణం జాతీయ సగటు 5.4శాతంగా ఉంటే.. కర్ణాటకలో మాత్రం అది 6.1శాతంగా ఉంది” అని మీడియా సమావేశంలో వెల్లడించారు. భాజపా, కాంగ్రెస్ పాలనల మధ్య వ్యత్యాసాలను వివరిస్తూ విమర్శలు గుప్పించారు. జూన్ 2022– మే 2023 మధ్య కాలంలో కర్ణాటకలో ద్రవోల్బణం జాతీయ సగటు (6 శాతం) కంటే తక్కువగా (5.39 శాతం) ఉంది.. కానీ, కాంగ్రెస్ హయాంలో విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ‘రెవెన్యూ లోటు చాలా ఎక్కువగా ఉంది. మూలధన వ్యయం జరగట్లేదు. క్యాపిటల్ కోసం వెచ్చించకపోతే రాష్ట్రంలో ఉపాధి కల్పన కష్టమే. నిరుద్యోగ సమస్య పెరిగేందుకు దారి తీసే అవకాశం ఉంది” అని హెచ్చరించారు.

## సీయూఈటీ-యూజీ ఫలితాలు విడుదల

– ప్రకటించిన ఎన్‌టీఏ

న్యూఢిల్లీ(జనంసాక్షి):కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్–అండర్‌గ్రాడ్యుయేట్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదివారం ప్రకటించింది. అభ్యర్థులు ఫలితాలల కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించింది. అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో లాగిన్ కావాల్సి ఉంటుందని పేర్కొంది. సీయూఈటీ యూజీ–2024 పరీక్షలు మే 15, 16, 17, 18, 21, 22, 24, 29 తేదీల్లో తేదీల్లో జరిగిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా 379 నగరాలు, విదేశాల్లోని 26 నగరాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 13.48లక్షల మందికిపైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.దేశంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యాసంస్థల్లో 2024 సంవత్సరానికి గాను సాధారణ యూజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించారు. వాస్తవానికి సీయూఈటీ ఫలితాలు జూన్ 30న విడుదల కావాల్సి ఉండగా.. ఆలస్యం జరిగింది. నీట్, నెట్ పరీక్షల వ్యవహారం వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో ఫలితాల వెల్లడిలో జాప్యం జరిగింది. దాంతో పరీక్షలకు హాజరైన విద్యార్థులంతా ఫలితాల కోసం నిరీక్షిస్తూ వచ్చారు. తాజాగా సీయూఈటీ పరీక్షల ఫలితాలను ప్రకటించింది. ఫలితాల కోసం పేజీలో సంప్రదించాలని సూచించింది.

## రీఫండ్లపై అవగాహన అవసరం

దిల్లీ: రీఫండ్ల కోసం బోగస్ వ్యయాలు చూపడం, ఆదాయాలను తక్కువ చేయడం, పన్ను కోతలను అధికంగా పేర్కొనడం.. వంటి చర్యలకు పాల్పడొద్దని ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసేవారికి ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ హెచ్చరించింది. రీఫండ్లు ఆలస్యమైతే పన్ను చెల్లింపుదారులు తొలుత ఈ–ఫైలింగ్ అకౌంట్‌ను చెక్ చేసుకోవాలని ఆదాయపు పన్ను (ఎనిఇనీఎవ ఎజీలీ) విభాగం తెలియజేసింది. ఏమైనా అభ్యంతరాలు వచ్చి ఉంటే ఐటీఆర్ పోర్టల్‌లో ‘పెండింగ్ యాక్షన్ వర్క్‌లిస్ట్ సెక్షన్’ కింద స్పందనను తెలియజేయాలని సూచించింది. రీఫండ్ల గడువును 30 నుంచి 60 రోజులకు పొడిగించనున్నట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించిన విషయం తెలిసిందే. అయితే, అలా ఆలస్యమయ్యే సందర్భాలు చాలా తక్కువగా ఉంటాయని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ రవి అగర్వాల్ వివరించారు. ఐటీఆర్ సమీక్ష పూర్తయిన తర్వాత 30 రోజుల్లోగా రీఫండ్ జమవుతుందని తెలిపారు. ప్రత్యేక సందర్భాల్లో ఆయా రిటర్నులలోని అంశాలను బట్టి మరింత సమాచారం అవసరమని భావిస్తేనే రీఫండ్ ఆలస్యమవుతుందని వివరించారు. అలాంటి సందర్భాలు చాలా తక్కువే ఉంటాయని తెలిపారు. కేవలం వెసులుబాటు కోసమే 60 రోజులకు పొడిగిస్తున్నట్లు ప్రతిపాదించారని పేర్కొన్నారు.ఆడిట్ అవసరం లేని పన్ను చెల్లింపుదారులంతా తమ రిటర్నులను జులై 31కల్లా సమర్పించాల్సి ఉంటుంది. జులై 26 నాటికి దేశవ్యాప్తంగా ఐదు కోట్ల ఐటీఆర్‌లు దాఖలైనట్లు సీబీడీటీ తెలిపింది.

# పశ్చిమాసియాలో పరిస్థితులు ఉద్రిక్తం

అమెరికా పర్యటనలో ఉన్నారు. కానీ, దాడి వార్త తెలిసిన వెంటనే ఆయన అర్ధంతరంగా స్వదేశానికి బయల్దేరారు. “సాకర్ ఆడుకొనే పిల్లలను హత్య చేశారు.ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఆ దృశ్యాలను చూసి నా హృదయం ముక్కలైంది” అని పేర్కొన్నారు.సాకర్ ఆడుతూ హెజ్‌బొల్లా దాడిలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారుల మృతదేహాలకు నేడు అంతిమయాత్ర నిర్వహించారు. దీనిలో వేల మంది పాల్గొన్నారు. గోలన్ హైట్స్‌లోని డ్రూజ్‌టౌన్‌లో ఈ చిన్నారుల మృతదేహాలను కడసారి వీక్షించేందుకు భారీ సంఖ్యలో జనాలు వీధుల్లోకి వచ్చారు. దీనిలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రులను ప్రజలు నిలదీశారు. ‘ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి మీకు సిగ్గులేదు’ అని దూషించారు. దాదాపు తొమ్మిది నెలలుగా లెబనాన్ వైపు నుంచి దాడులు జరుగుతున్నా.. తమని వదిలేశారని నిందించారు.ఇన్నాళ్లు ఓపిక పట్టిన ఇజ్రాయెల్ ఇక లెబనాన్‌తో పూర్తి స్థాయి యుద్ధానికి దిగుతుందని రక్షణరంగనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తగ్గట్లే ప్రభుత్వ ప్రకటనలు కూడా ఉన్నాయి. మరోవైపు అమెరికాలోని బైడెన్ సర్కారు కూడా యుద్ధం మొదలవుతుందనే అంచనాల్లో ఉంది. ”దాదాపు 10 నెలల నుంచి ఏం జరగకుండా అడ్డుకొన్నామో.. ఇప్పుడు అదే జరిగేట్లుంది” అని ఓ అధికారి వ్యాఖ్యానించారు.

## వ్యవస్థల వైఫల్యం వల్లే విద్యార్థుల మృతి



విద్యార్థులు మృతిచెందిన విషయం తెలిసిందే. దిల్లీ పోలీసులు ఆదివారం కోచింగ్ సెంటర్ యజమాని, సమన్వయకర్తను అదుపులోకి తీసుకున్నారు.

**విద్యార్థుల ఆందోళన**

సెంట్రల్ దిల్లీలోని రావ్ ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే తమ స్నేహితులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. చిన్నపాటి వర్షాలకే వరదలు ముంచెత్తుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉందని 12 రోజుల క్రితమే కౌన్సిలర్‌కు తెలియజేశామని పేర్కొన్నారు. వారు వెంటనే చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ ఘటన జరిగిందన్నారు. దీనికి కౌన్సిలర్, ఇతర ప్రభుత్వ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు స్టడీ సర్కిల్ యజమాని, కోఆర్డినేటర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థులను తానియా సోని (25), శ్రేయా యాదవ్ (25), నెవిన్ డాల్విన్ (28)గా గుర్తించారు.ఘటనా స్థలానికి చేరుకున్న ఆప్ ఎంపీ స్వాతీ మాలీవాల్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రమాదం జరిగి 12 గంటలు అవుతున్నా ఇప్పటి వరకు ప్రభుత్వ అధికారులు, మంత్రులు ఇక్కడికి రాలేదని దుయ్యబట్టారు. ఈ మరణాలు ప్రమాదం వల్ల జరిగినవి కాదని.. అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగినవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భవనం బేస్‌మెంట్‌లో ముగ్గురు విద్యార్థులే చిక్కుకున్నారా?ఇంకా ఉన్నారా అనే విషయం తెలియరాలేదన్నారు.కాగా ఘటనా స్థలానికి చేరుకున్న స్వాతీ మాలీవాల్‌ను విద్యార్థులు అడ్డుకున్నారు. దీనిని రాజకీయం చేయొద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతీ మాలీవాల్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.ఈ ఘటనపై దిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్ మాట్లాడుతూ.. “ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్, నేనూ ఇక్కడికి వచ్చాం. డ్రైనేజీ ఒక్క సారిగా పైకి ఉబికి వచ్చిందని స్థానికులు చెప్పారు. ఘటనపై విచారణ జరుగుతోంది. రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకుంటాం. చట్టాలకు విరుద్ధంగా బేస్‌మెంట్లలో కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశాం” అని తెలిపారు.ఘటనపై భాజపా అధికార ప్రతినిధి మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ దిల్లీ ప్రభుత్వంపై మండిపడ్డారు. డ్రెయిన్‌లను శుభ్రం చేయాలని స్థానికులు పదేపదే చెబుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి బాధ్యత వహిస్తూ జల్ బోర్డు మంత్రి ఆతిశీ, దుర్గేష్ పాఠక్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**’శ్రేయ మృతి గురించి ఎవరూ చెప్పలేదు..**
**ఆ ఘటనను టీవీలో చూసే తెలుసుకున్నాం’**

**దిల్లీ:** దేశ రాజధాని నగరంలోని రావూస్ ఐఏఎస్ అకాడమీలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంపై తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.’సివిల్స్’ సాధించాలన్న కలతో శిక్షణ కోసం వచ్చి ఇలా ప్రాణాలు కోల్పోవడం పలువురిని కలిచివేస్తోంది. భారీ వర్షంతో కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి భారీగా వరదనీరు పోటెత్తడంతో తానియా సోని (తెలంగాణ), శ్రేయా యాదవ్ (యూపీ), నవీన్ డెల్విన్ (కేరళ) ప్రాణాలు కోల్పోవడం పెను విషాదం రేపింది. సివిల్ సర్వీసెస్‌పై ఇష్టంతో ఏప్రిల్‌లోనే శ్రేయ యాదవ్ ఘజియాబాద్ నుంచి దిల్లీకి వచ్చినట్లు ఆమె కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఆమె మరణ వార్తను వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఘటనలో కోచింగ్ సెంటర్, అధికార యంత్రాంగం తీరును శ్రేయ అంకుల్ ధర్మేంద్ర యాదవ్ తీవ్రంగా తప్పుబట్టారు.ఈ ఘటనపై తన ఆవేదన వ్యక్తం చేస్తూ.. “నిన్న సాయంత్రం టీవీలో న్యూస్ ద్వారా ఈ ఘటన గురించి తెలిసింది. వెంటనే శ్రేయ కోసం కాల్ చేశా.. కానీ తనతో మాట్లాడలేకపోయాను. వెంటనే ఘజియాబాద్ నుంచి దిల్లీలో ఆమె నివాసం ఉండే రూమ్‌కి వెళ్తే.. లాక్ చేసి ఉంది. ఈ ఘటనపై అటు కోచింగ్ సెంటర్ నుంచి గానీ, ఇటు అధికారుల నుంచి గానీ ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు. టీవీ వార్తల్లో చూసే.. వారిని సంప్రదించాం. తీరా మార్చురీ దగ్గరకు వెళ్లి మృతదేహాలను గుర్తించేందుకు చూపించాలని అడిగితే పోలీసులు నిరాకరించారు. ఇది పోలీస్ కేసు అని చెప్పారు. చివరకు మృతుల్లో శ్రేయా యాదవ్ పేరు ఉన్న పేపర్‌ని చూపించారు” అని వాపోయారు.కోచింగ్ సెంటర్‌లో ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతి ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన దిల్లీ పోలీసులు.. వేర్వేరు దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వారిపై హత్యానేరం సహా పలు సెక్షన్ల కింద రాజేందర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు డీసీపీ హర్షవర్ధన్ వెల్లడించారు. ఈ ఘటనలో ఇప్పటివరకు యజమాని అభిషేక్ గుప్తా, కోఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముగిశాయని.. బేస్‌మెంట్ నుంచి మూడు మృతదేహాలను తీసినట్లు చెప్పారు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఈ భవనం, బేస్‌మెంట్ గురించి నివేదిక అందించాలని అగ్నిమాపక శాఖను కోరగా.. స్టోర్ రూమ్‌ను లైబ్రరీగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. నిన్న సాయంత్రం భారీ వర్షాలతో వరద సంభవించిన సమయంలో 18 మందికి పైగా విద్యార్థులు అందులో ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. బేస్‌మెంట్ గేట్ మూసివేసి ఉన్నప్పటికీ.. వరద నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో నీరు లోపలికి ప్రవేశించినట్లు పేర్కొంటున్నారు. ఈ ఘటనలో అసలేం జరిగిందో తెలుసుకొనేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటన సమయంలో ఇన్‌స్టిట్యూట్‌కు సమీపంలో ఉన్న వ్యక్తులను గుర్తించి వారి స్టేట్‌మెంట్‌లను రికార్డు చేస్తామన్నారు.





# జర్నలిస్టులు నిత్య విద్యార్థులు

- త్వరలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు
- ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తాం
- ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

**జనగామ ప్రతినిధి, జూలై 28(జనంసాక్షి) :** జర్నలిస్టులు నిత్య విద్యార్థుల్లా ఉంటూ కొత్త విషయాలను తెలుసుకోవాలని తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వెళుతున్న ఆయనకు జనగామలో టీయుడబ్ల్యూజే - ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి, కోశాధికారి ఓరుగంటి సంతోష్ఆధ్వర్యంలో జనగామ జర్నలిస్టులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. జనగామ ఆర్టీసీ చౌరస్తాలో పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు శాలువాలు కప్పి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు త్వరలోనే శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయమై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పంపిణీ జరిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించడంతో పాటు పక్కా గృహాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేమిడి ఉపేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పార్నంది వెంకటస్వామి, ఇంగె మాధవరావు ,సీనియర్ జర్నలిస్టులు కన్నా పరశురాములు, బొల్లు ఎల్లారెడ్డి, కొత్తపల్లి కిరణ్ కుమార్, వంగ శ్రీకాంత్ రెడ్డి, కాసాని ఉపేందర్, ఉల్లెంగుల మణికుమార్, లక్ష్మణ్ కుమార్, సందెన రమేష్, బండి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలంచి నరేందర్, రానా ప్రతాప్ ,శ్రీకాంత్ గౌడ్ పబ్బా వేణు ,బిట్ల మధు, తౌటి గణేష్, సద్దనపు, ఉపేందర్, భాస్కర్ ,తిప్పారపు ఉపేందర్, జైపాల్ రెడ్డి, మణి, ఆశిష్ కుమార్, కుడికందుల కృష్ణ, ఎజాజ్, సాగర్, మంగ శంకర్, సుప్రీం, పవన్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యమానేరు నిండేదెలా?

**మేడిగడ్డ మరమ్మతుతో కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఇన్‌ఫ్లో లేనట్టే..**



- ఎస్సారెస్పీ జలాశయంలో 20 టీఎంసీల నీటి నిల్వ
- మానేరు, మూలవాగు నుండి ఆశించిన స్థాయిలో చేరని వరద నీరు
- ఎల్లంపల్లి ఎత్తిపోతలపైనే ఆశలు
- వరద కాలవ ద్వారా వస్తున్న నీరు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 28 (జనంసాక్షి) :** తెలంగాణకు గుండెకాయ లాంటి మిడ్ మానేరు ప్రాజెక్టులో నీటి నిలువలపై ఆయకట్టు రైతులలో ఆందోళన నెలకొంది. వాటర్ హబ్ గా పేరొందిన మిడ్ మానేరు ప్రాజెక్టులో ప్రస్తుతం నీటి నిలువలు అడుగంటి పోయాయి.ప్రాజెక్టుకు ఎస్సారె-స్పీ,కాళేశ్వరం,ఎల్లంపల్లి ,అప్పర్ మానేరు నుంచి ఇన్ ఫ్లో వచ్చి చేరుతుంది. ఇదే సమయంలో జలాశయం నుంచి దిగువన లోయర్ మానేరు డ్యాం, అన్నపూర్ణ ప్రాజెక్టు, వేములవాడ రాజన్న గుడి చెరువు, రైట్ లెఫ్ట్ కెనాల్ కు నీటిని విడుదల చేస్తుంటారు. మిడ్ మానేరు ప్రాజెక్టు నుండి మిషన్ భగీరథ తాగునీటి అవసరాలకు రుద్రారంలోని ఇంటెక్ వెల్ ద్వారా నీరు వెళ్తుంది. మిడ్ మానేరు ప్రాజెక్టు నుంచి సుమారు రెండు లక్షల ఎకరాలు ఆయకట్టు ఉంది. గత ఏడాది ప్రాజెక్టులో సుమారు 20 టీఎంసీలు నీరు నిల్వ ఉండగా ప్రస్తుతం ఆరు టీఎంసీల లోపు నిలువ ఉంది. జలాశయంలో నీరు తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్టులో ముంపు గ్రామాలలోని ఇండ్లు తేలాయి.



**మేడిగడ్డ కుంగడంతో...**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ కుంగడంతో మిడ్ మానేరు ప్రాజెక్టుకు నీటిని ఎత్తిపోయడం లేదు. ఎస్సారెస్పీలో సుమారు 20 టీఎంసీల లోపు నీరు ఉండడంతో అక్కడి నుంచి నీరు ప్రాజెక్టుకు వచ్చే పరిస్థితి లేదు. దీంతో ప్రాజెక్టు నీటి నిల్వపై ఆయకట్టు రైతులు ఆందోళన నెలకొంది.

**ఎల్లంపల్లి ఎత్తిపోతలతో చిగురిస్తున్న ఆశలు...**

ఎల్లంపల్లి జలాశయానికి ఎగువ నుంచి వస్తున్న వరదతో జలాశయంలో సుమారు 17 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. జలశానికి ఇన్ఫ్లో కొనసాగుతుండడంతో జగిత్యాల జిల్లా ధర్మారం మండలం నంది మేడారంలోని పంప్ హౌస్ లను ఆన్ చేసి అక్కడి నుండి కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని గాయత్రి పంప్ హౌస్ ఆన్ చేసి వరద కాల ద్వారా నీటిని మిడ్ మానేరు ప్రాజెక్టులోకి ఎత్తిపోస్తున్నారు.ఎల్లంపల్లి జలాశయం నుంచి 12 వేల క్యూసెక్కుల నీరు మిడ్ మానేరు ప్రాజెక్టులోకి వచ్చి చేరనుంది. ఎల్లంపల్లికి ఇలాగే ఇంఫ్లో కొనసాగితేనే ప్రస్తుతం మిడ్ మానేర్ ప్రాజెక్టులోకి నీరు వచ్చే అవకాశం ఉంది. మిడ్ మానేర్ ప్రాజెక్టులోకి సుమారు నెలరోజుల పాటు ఇలాగే వరద నీరు కొనసాగితే పది టీఎంసీల వరకు మీరు నిల్వ ఉండే అవకాశం ఉంటుంది.

## వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో బదిలీలపై ప్రకటన ఇవ్వలేదు

**హైదరాబాద్, జూలై 28 (జనంసాక్షి) :** వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో జరుగుతున్న బదిలీలపై తాము ఎటువంటి పత్రిక ప్రకటనలు ఇవ్వలేదని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) స్పష్టం చేశారు. ఈ రోజు కొన్ని ఉద్యోగ సంఘాల పేరిట కొన్ని దిన పత్రికలలో వచ్చిన వార్తలలో తమకు సంబంధం లేదని తెలియచేశారు. కొంతమంది ఉద్యోగులు తమ స్వార్థం కోసం సంఘం పేరును దుర్వినియోగం చేసి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని వారి దృష్టికి వచ్చింది. వారి పై తప్పని సరిగా చర్యలు ఉంటాయని అన్నారు. వైద్యారోగ్య శాఖ సంచాలకులు కర్ణన్ పారదర్శకంగా పని చేస్తున్నారని వారు తెలిపారు. కొంతమంది స్వార్థపరుల వల్ల బదిలీలలో కొన్ని ఆటంకాలు జరిగాయని వారి వల్లనే ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని తెలిపారు శ్రీ కర్ణన్ గారికి తాము పూర్తిగా సహకారం అందిస్తామని అదే సమయములో ఉద్యోగుల శ్రేయస్సు విషయములో రాజీ పాడమని అన్నారు

# రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలం

- హత్యలు జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది
- మాజీ మంత్రి హరీష్‌రావు



**హైదరాబాద్, జూలై 28 (జనంసాక్షి) :** రాష్ట్రంలో యథేచ్ఛగా హత్యలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని, శాంతిభద్రతల నిర్వహణలో ప్రభుత్వం,పోలీసులు విఫలయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయన్నారు. 8 నెలల్లో 500 హత్యలు జరిగాయని తాను అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మర్నాడే హైదరాబాద్‌లో రెండు హత్యలు జరగడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తోందని, హోం మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో జరుగుతున్న నేరాలపై ఇంతవరకు పోలీసులతో సమీక్ష నిర్వహించలేదని, హత్యలు, అత్యాచారాలు యథేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వానికి, పోలీసులకు చీమ కుట్టినట్టయినా లేదని, ప్రజల మానప్రాణాలను రక్షించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాల్లో లా అండ్ ఆర్డర్ లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని వెంటనే శాంతిభద్రతలను పునరుద్ధరించాలన్నారు. పదేళ్లలో హైదరాబాద్ సహా తెలంగాణ నెలకొల్పిన శాంతి భద్రతల కారణంగా వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఇలాంటి పరిస్థితులు చూస్తే రాష్ట్ర ప్రతిష్టతో పాటు హైదరాబాద్ ప్రతిష్ట కూడా దెబ్బతినే అవకాశం ఉందని, ఫలితంగా రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులపై ప్రభావం పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంఘ విద్రోహశక్తులపై ఉక్కుపాదం మోపాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమాత్రం సరికాదన్నారు. సీఎం రాజకీయాలకు అతీతంగా స్పందించి, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడంపై దృష్టి సారించాలని కోరారు.

# జీడీకే-2 ఇంక్లైన్‌లో గాయపడ్డ ఉద్యోగులకు సీఎండీ బలరామ్ పరామర్శ

- గచ్చిబౌలి ఒమేగా ఆసుపత్రికి వెళ్లిన సీఎండీ
- మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులకు విజ్ఞప్తి
- ప్రాణాపాయం లేదని సీఎండీకి తెలిపిన వైద్యులు



**(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి) :** రామగుండం-1 ఏరియాలోని జీడీకే-2 ఇంక్లైన్ లో శనివారం రూఫ్ ఫాల్ జరిగిన ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న సింగరేణి ఉద్యోగులు సంపత్, శంకర్, నోయల్ రాజ్‌లను సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదివారం రాత్రి 8 గంటలకు పరామర్శించారు. మొదటగా సంపత్‌ని కలిసి త్వరలోనే కోలుకుంటావని మనో ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం ఇతర ఉద్యోగులు శంకర్, నోయల్ రాజ్‌ను కలిశారు. వైద్యం అందిస్తున్న డాక్టర్ల బృందంతో మాట్లాడారు. ముగ్గురు ఉద్యోగులకు ప్రాణాపాయం లేదని వారు సీఎండీకి తెలిపారు. ఖర్చుకు వెనకాడకుండా నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన వారికి సూచించారు. ఆ తర్వాత వారి కుటుంబ సభ్యులను కలసి ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని.. త్వరలోనే వారు పూర్తిగా కోలుకుంటారని భరోసా ఇచ్చారు. ముగ్గురు ఉద్యోగులకు అందుతున్న వైద్య సేవలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని డివైసీఎంవో డాక్టర్ బాలకోటయ్యను ఆదేశించారు.

# శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలి

- ప్రజలు అధికారులకు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, జులై 28(జనంసాక్షి) :** శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని, వర్షాలు, వరదల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం వల్ల, ఎగువ కురుస్తున్న వర్షాలకు గోదావరి హై లెవెల్ కు పెరుగుతూ తగ్గుతున్నదని అన్నారు. జిల్లాలో లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ, శిధిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, సమీప బంధువుల దగ్గరికి, పునరావాస కేంద్రాల్లోకి, పంపడం జరుగుతుందని, అదేవిధంగా మంగపేట మండలం బ్రహ్మణపల్లి గ్రామ పంచాయతి పెరకులకుంట హ్యాబిటేషన్, పాండ్ర వెంకటరమణ, భర్త మల్లేశం, గృహం శిధిలావస్థ లో ఉన్న విషయం గ్రహించి మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శి ముందస్తు గా ఇంట్లో ఉన్నవారిని, ఇంటిలో ఉన్న విలువైన సామాగ్రిని తేది 25/07/2024 న సంబంధిత బంధువుల ఇంటికి తరలించడం జరిగినదని, తేది 27.07.2024న అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆ ఇంటి గోడ కూలీ పోయినదని అధికారుల సూచనల ప్రకారం ముందస్తుగా ఇంటి నుండి తరలి వచ్చినందున ఎటువంటి ప్రాణ నష్టం గాని ఆస్తి నష్టం గాని జరగలేదని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేసి అధికారులకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# వర్షానికి కూలిన పాత ఇల్లు



**చెన్నూర్, జూలై, 28 (జనంసాక్షి) :** మండలంలోని వెంకంపేట గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గూ న పెంకుల ఇల్లు, ఇంటి గోడలు కూలిపోయాయి. వారం 10 రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు గూన పెంకులతో కట్టుకున్న ఇండ్లు గోడలు వర్షానికి నాని వెంకంపేట గ్రామంలోని మోతే లక్ష్మి కులం ఎస్సీ ఇంటి గోడ మరియు మోతేపోసక్క పెద్ద రాజయ్య కులం ఎస్సీ ఇల్లు వర్షానికి కూలిపోవడం జరిగింది. రెక్క ఆడితేనే డొక్క నిండని పరిస్థితుల్లో ఉన్నామని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# చదువుల బడి.. సమస్యల ఒడి

- మల్లూరు పాఠశాలలో మౌలిక సదుపాయాలు కరువు
- ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు ఇక్కట్లు






**మంగపేట జూలై 27(జనంసాక్షి) :** విద్యాబుద్ధులు నేర్పే బడులు సమస్యలకు నిలయాలుగా మారాయి అనడానికి మండలంలోని మల్లూరు జడ్పీ పాఠశాల ఒక ఉదాహరణగా నిలిచింది.ఈ పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు సరైన మౌలిక వసతులు లేక అలాగే ముఖ్యంగా ఉపాధ్యాయుల కొరత ఏర్పడడంతో విద్యార్థులకు విద్య పట్ల తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు.ఈ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు సుమారుగా 174 ఉండగా కేవలం 1 నుండి 5 తరగతి వారు 94 మంది ఉండగా వారికి బోధించే ఉపాధ్యాయులు (ఎస్జిటి)లు 5గురు ఉండగా ఈ విద్య సంవత్సరంలో బదిలీలు జరగగా ఇప్పుడు కేవలం ఇద్దరు మాత్రమే ఉండడం చేత విద్యార్థులు విద్యకు దూరం కావడం జరుగుతుందని తల్లిదండ్రులు తెలిపారు.ఇక్కడ పని చేసి బదిలీలపై వెళ్ళిన వారి స్థానంలో ఎవరు కూడా ఇంకా రాకపోవడంతో విద్యార్థులకు తీరమైన అన్యాయం జరుగుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు.గతంలో ఈ పాఠశాలలో విద్యార్థులు సంఖ్య సుమారుగా 300 పైచిలుకు మాటే కానీ గడిచిన కాలక్రమేనా మౌలిక వసతులు కల్పించడంలో విద్యాశాఖ అధికారులు పట్టింపు లేనట్టుగా ఉండడంతో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉండే పాఠశాలలో ఈ విధ్యా సంవత్సరానికి కేలవం 170 కి చేరింది.

**పాఠశాలలో మౌలిక సదుపాయాలు అస్తవ్యస్తం**

ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలపై దృష్టిసారిస్తూ పాఠశాలల మౌలిక వసతులు కల్పించడం కొరకై 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ' లని ఏర్పాటు చేస్తూ పాఠశాలల మరమ్మత్తులకై నిధులను మంజూరు చేసింది.అందులో భాగంగా మల్లూరు జడ్పీ పాఠశాలలో మే నెలలో పాఠశాల మరమ్మత్తుల కొరకై 430000 రూపాయల నిధులను మంజూరు చేయగా ముందుగా 1లక్ష రూపాయలను అడ్వాన్సుగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటి చైర్మన్ ఆధ్వర్యంలో మరమ్మత్తల పనులు మొదలుపెట్టగా మూడు నెలలు కావస్తున్న నత్తనడకనే మరమ్మత్తు పనులు సాగుతున్నాయని చేసిన పనులల్లో కూడా నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదని మూత్రశాలలు, మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందని దీని దృశ్య పాఠశాల నుండి నలుగురు బాలికలు తమ టీసీ (ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్) లను తీసుకపొవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకన్న తెలిపారు.

**మధ్యాహ్న భోజన పథకం:**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉదయం పాఠశాలకు రాగానే ముందుగా అల్పాహారం అలాగే మధ్యాహ్నం భోజనం వసతి కల్పిస్తుంది. ఇందులో భాగంగా మధ్యాహ్నం భోజన పథకాన్ని స్థానికంగా ఉండే పొదుపు సంఘాల ద్వారా వారికి ఆర్థిక స్వలంబన అందిస్తూ మధ్యాహ్నం భోజన పథకాన్ని నిర్వహిస్తుంది.కానీ మల్లూరు పాఠశాలలో విద్యార్థులకు ఉదయం అందించే అల్పాహారంలో కేవలం దొడ్డు రవ్వ (ఉప్మా), సన్న రవ్వ (ఉప్మా), కిచిడి లతోనే విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం పూరి, ఇడ్లీ, బోండా, ఇతరత్ర వెరైటీలు వంటివి కూడా విద్యార్థుల మెనూలో పొందుపరచగా ఇక్కడ పాఠశాలలో అవి పెట్టడం లేదని అలాగే వారంలో మూడు రోజులు సోమ,బుధ,శుక్ర వారాలలో క్రమం తప్పకుండా గుడ్డు పెట్టాల్సి ఉండగా కొన్ని సందర్భాల్లో విద్యార్థులకు పెట్టడం లేదని పాఠశాల విద్యార్థులు అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తను బీరెల్లి జెడ్పీ పాఠశాల నుండి బదిలీపై ఇటీవల జూన్ నెలలో పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి హోదాలో రావడం జరిగినది అని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరత ఉన్న మాట వాస్తవమని అన్నారు.




## కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

- బిఎంఎస్ సింగరేణి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కన్వీనర్ నాతాడి శ్రీధర్ రెడ్డి

**నస్పూర్, జూలై 28, (జనం సాక్షి):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని శ్రీరాంపూర్ ఏరియా బిఎంస్ సింగరేణి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కన్వీనర్ నాతాడి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం నస్పూర్ పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కోల్ ఇండియా వేతనాలు సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులందరికీ సింగరేణి హాస్పిటల్లలో వైద్య సదుపాయం అందించాలన్నారు.లాభాలలో వాటా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం బిఎంఎస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు కలవేని స్వామి,సిహెచ్ రవి, కాంపెల్లి శ్రీనివాస్,కుంటాల రాజు,ఎస్ హెన్రీ లతో పాటు 20 మంది బిఎమ్ఎస్ యూనియన్ లో చేరారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ రాగం రాజేందర్, కోశాధికారి గూడ శ్రీకాంత్,జిల్లా బిఎమ్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడకుంట శ్రీధర్,మిట్టపల్లి మొగిలి,గోనె రామకృష్ణ,ఆసరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్య చరిత్రలో

# విశ్వంభరుడు సినారే




**తెలుగు సాహితీ సమైక్యతను భరతజాతి సమగ్రతను తన సాహిత్యం ద్వారా అఖండ ప్రఖ్యాతి చేకూర్చారు సినారే. నా పేరు కవి, ఇంటిపేరు చైతన్యం, ఉదయం నా హృదయం, తేజస్సు నా తపస్సు, తూర్పున ఓర్పు, మార్పు నా తీర్పు, నా వచనం బహువచనం, ఊరు సహజీవనం, తీరు సమబావనం, అని గళమెత్తి తన కవిత్వ వ్యక్తిత్వాన్ని చాటిన సాహితీ మూర్తి సినారే.**

ఆ నల్లని రాళ్లలో ఏ కన్నులు దాగినో", ఈ బండల మాటున ఏ గుండెలు మ్రోగిననో",నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని", కన్నులలో దాచుకొందు నిన్నే నా స్వామి","తెలుగు జాతి నాది నిండుగా వెలుగు జాతి మనది"అంటూ మొదలైన సినారే సాహితీ ప్రస్థానం పాటైనా, పద్యమైనా, గేయమైన, గజలైనా, తెలుగు సాహిత్యంలో ఉన్న అన్ని ప్రక్రియలను అలవోకగా రాయగల సాహితీయోధుడు సహృదయుడు డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి .సింగిరెడ్డి నారాయణ రెడ్డి, లేదా సినారే అని ప్రసిద్ధిగా పిలువబడే ఈ మహాకవి తెలుగు సాహిత్యాన్ని ఒక కొత్త మలుపు తిప్పారు. ఆయన కవిత్వం, వ్యాసాలు, నాటకాలు, అనువాదాలు ఇలా అన్ని రంగాల్లోనూ తన ప్రభావం చూపించారు. సినారే కవిత్వం కేవలం మాటల సముదాయం కాదు, అది జీవితం, సమాజం, మానవ సంబంధాల గురించి లోతైన ఆలోచనలను కలిగి ఉంటుంది.

సీనారే 1931 జులై 29న కరీంనగర్ జిల్లాలోని మారుమూల గ్రామమైన హనుమాజీపేటలో ఒక రైతు కుటుంబంలో జన్మించారు. మారుమూల పల్లె నుండి మొదలైన తన విద్యాభ్యాసం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తెలుగు సాహిత్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి. విద్యార్థిగా ఉన్న దశలోనే శ్రీకృష్ణ ఆంధ్ర విశ్వవిద్యాలయం గ్రంధాన్ని రచించారు. ఆ తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగు సాహిత్యంలో డాక్టరేట్ అందుకొని అదే విశ్వవిద్యాలయంలో ఆచార్యుడిగా ఉద్యోగాన్ని ప్రారంభించి. ఒకవైపు ఉద్యోగం, మరొకవైపు, సాహితి ఉద్యానవనాన్ని సమతుల్యంగా నడుపుతూ, తెలుగు సాహిత్యాన్ని ప్రపంచ శిఖరాగ్రస్థాయికి చేర్చారు.సినారే కవిత్వం ప్రయోగాత్మకంగా ఉంటుంది. ఆయన కొత్త కొత్త ప్రక్రియలను ప్రయత్నించి, తెలుగు కవిత్వాన్ని సుసంపన్నం చేశారు. ఆయన కవిత్వంలో సమాజంలోని అన్ని వర్గాల వారి సమస్యలు, ఆశయాలు ప్రతిబింబిస్తాయి.సినారే భాష సరళంగా, అందంగా ఉంటూనే అర్థవంతంగా ఉంటుంది. ఆయన భాషలో ఒక శక్తి ఉంది. ఆయన కవిత్వం ప్రేమ, విరహం, స్నేహం, జీవితం, మరణం, సమాజం, రాజకీయాలు ఇలా అన్ని అంశాలను తాకుతుంది. సినారే కవిత్వంలో ప్రయోగాత్మకత ఎక్కువగా కనిపిస్తుంది. ఆయన కొత్త కొత్త ప్రయోగాలతో తెలుగు కవిత్వాన్ని మరింత ఆసక్తికరంగా మార్చారు.

సినారే తెలుగు సాహిత్యంపై చూపించిన ప్రభావం అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. ఆయన కవిత్వాన్ని అనేక భాషల్లోకి అనువదించారు. ఆయన కవిత్వం కేవలం తెలుగు వారికే కాకుండా అన్ని భాషల వారికీ స్ఫూర్తిగా ఉంది.సినారే తెలుగు సాహిత్య చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయం. ఆయన కవిత్వం కేవలం ఒక కాలానికి చెందినది కాదు, అది అజరామరం. ఆయన కవిత్వాన్ని చదివితే మనం జీవితం గురించి, సమాజం గురించి మరింత లోతుగా ఆలోచించేలా ప్రేరేపిస్తాము.

సినారే ప్రపంచ పదులు ఆయన కవిత్వంలో ఒక ప్రత్యేకమైన ప్రక్రియ. సినారే తెలుగు నాదం తెలుగు స్వరం కవితా సముద్రం అక్షరాల వెల్లువ "విశ్వంభర"తెలుగు సాహిత్యంలో ఒక మలుపు మానవ పరిణామ క్రమం నుండి ఆధునిక సాంకేతిక విజ్ఞానం వరకు ఈ భూగోళంపై జరిగిన తాత్విక, రాజకియ, ప్రకృతి, దైవత్వని, తన తత్వంతో కవిత్వంతో విశ్వవ్యాప్తం చేశారు సినారే. 1988వ సంవత్సరములో సీనారే రాసిన విశ్వాంభర సాహితీ ప్రస్థానానికి భారత అత్యున్నత సాహితీ పురస్కారమైన జ్ఞానపీఠ అవార్డు లభించడం తెలుగు తెలుగు భాషకు తెలంగాణ జాతికి గర్వకారణంగా చెప్పవచ్చు. సినారే ప్రముఖ రచనలు విశ్వంభర కలం సాక్షిగా, నాగార్జునసాగర్, కర్పూర వసంత రాయలు, మట్టి మనిషి ఆకాశం, తేజస్సు తపస్సు, మాటలు మానవుడు, రెక్కల సంతకాలు, పరిణత వాణి సినారె గేయాలు నాటికలు అనేకం ప్రసిద్ధి చెందిన రచనలు ఉన్నాయి. సీనారే సినీ సాహిత్యానికి వస్తే 1962లో మొదలైన గులేబకావళి చిత్రం నుంచి 2011 ఇంకెన్నాళ్లు చిత్రం వరకు కొన్ని వందల పాటలను తెలుగు సినిమాకు అందించారు. ప్రముఖ చిత్రాలైన రక్తసంబంధం, తిరుపతమ్మ కథ, గుడిగంటలు, రాముడు భీముడు, బంగారు గాజులు, అల్లూరి సీతారామరాజు, స్వాతిముత్యం, ప్రేమించు, అరుంధతి మొదలగు చిత్రాలకు అద్భుతమైన పాటలను అందించారు. స్వాతిముత్యం సినిమాలో లాలి పాట, ప్రేమించు సినిమాలో కంటేనే అమ్మ అని అంటే ఎలా కరుణించే ప్రతి దేవత అమ్మే కదా, అరుంధతి సినిమాలో జేజమ్మ తెలుగు సినిమా సాహిత్యంలో మరువలేని గేయాలు ఎన్నో అందించారు. సినారే సాహితీ ప్రస్తానానికి ఎన్నో అవార్డులు పురస్కారాలు అంది వచ్చాయి. 1988 జ్ఞానపీఠ పురస్కారం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం, సోవియట్ నెహ్రూ పురస్కారం, పద్మశ్రీ పురస్కారం పద్మభీషణ్ పురస్కారం, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తెలుగు డాక్టరేట్ పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయం నుంచి తెలుగు సాంస్కృతిక రంగా విశిష్ట పురస్కారం, ఆంధ్ర కాకతీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయాల నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 1981లో ఆంధ్ర అధికార భాషా సంఘ అధ్యక్షులుగా,1985లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా, 1989లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా, ఆ తర్వాత 1997 నుండి ఆరు సంవత్సరాలు పాటు రాజ్యసభ సభ్యుడుగా తన పదవులను నిర్వహించారు. విశ్వ మానవ హృదయాంతరాలలో చైతన్య జలపాతాల సవ్వడి విప్లవ జ్వాలలతో వేడిని రగిలించిన కవిత జగత్తులో చైతన్య పతాకం సినారే



**పూసపాటి వేదాద్రి**
**కవి సాహితీ విశ్లేషకులు**
**9912197694**

# బొగ్గు బ్లాకులతోనే భవిష్యత్తు!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223



**సింగరేణి బేసిక్‌గా ఒక బొగ్గు ఉత్పత్తి ప్రభుత్వ రంగ సంస్థ. గత ఎనిమిది ఏండ్లుగా 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని కూడా సంస్థ చేస్తున్నది. గత ఇరవై ఏండ్లుగా సంస్థ లాభాల్లో నడుస్తున్నది. బీజేపీ ప్రభుత్వం 2015 లో తెచ్చిన చట్టం కారణంగా గతంలో మాదిరి సంస్థకు నూతన బొగ్గు బ్లాక్ల కేటాయింపు కోసం సంస్థ, అటు కోల్ ఇండియా కూడ వేలంలో పాల్గొనాల్సిందే! ఈ కారణంగా గత బిఆరెస్ ప్రభుత్వం వేలంలో సింగరేణి పాల్గొనకుండా అడ్డుకున్నది.**

నామినేషన్ మీదనే బొగ్గు బ్లాక్లను కేటాయించాలని ప్రభుత్వం డిమాండ్ చేసింది. సింగరేణి కార్మికులు ఇదే డిమాండ్ మీద మూడు రోజులు సమ్మె కూడ చేసారు. ఢిల్లీ దాకా ఆందోళనలు చేసినప్పటికి, అటు అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపినా ఫలితం దక్కలేదు. ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి మాదిరి పీఎం నరేంద్ర మోడీకి అప్పటి సీఎం కేసీఆర్ లేఖకూడా రాసారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లు పీఎం మోడీని ఢిల్లీకి వెళ్లి నేరుగా కలిసి వినతి పత్రం అంద జేసినా ఫలితం లేదు!మరో వైపు పార్లమెంట్ లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కూడ ఈ విషయం లేవనేత్తాడు! ఇక్కడ అసెంబ్లీ లోనూ ఎమ్మెల్యే లు తీర్మానం చేయాలని కోరుతున్నారు. దాదాపు అన్ని కార్మిక సంఘాలు ఆందోళన లు చేస్తున్నాయి. హెచ్ఎమ్మెఎస్ నేత రియాజ్ అహ్మద్ నేతృత్వం లోని ఐక్య కార్మిక సంఘాల నేతలు బొగ్గు బ్లాక్ల కోసం పోరాటం ను రెండు నెలలుగా వివిధ పద్ధతుల్లో కొనసాగిస్తున్నారు. ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సీఐటీయూలు కూడ పోరాడుతున్నాయి. ఏఐటీయూసీ దీక్షలు కూడ చేయడం జరిగింది.ఇదే విషయం లో ఏఐటీయూసీ,ఐఎన్టీయుసి, బిఎమ్మెస్ యూనియన్ లు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది.అయినా ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. ఇప్పుడు సిపిఎం, సీఐటీయూ లు ఈ నెల 29 నుంచి సింగరేణి లో ఇదే డిమాండ్ మీద యాత్ర చేపట్టడం జరుగుతుంది. ఇన్ని పోరాటాలు, ఆరాటలు బొగ్గు బ్లాక్ ల సాధన కోసం జరుగుతున్నప్పటికి, ఎక్కడ కూడ గట్టి పంచ్ లేదు. ఎందుకో గాని పోరాటం కేంద్రం దిగి వచ్చే విధంగా లేవు!

Coal blocks put out for allocation

| State | Block | Coalfield | Reserve (in million tonnes) |
|---|---|---|---|
| POWER SECTOR | | | |
| Chhattisgarh | Jilga-Barpali | Mand-Raigarh | 545.79 |
| | Baisi | Mand-Raigarh | 150 |
| | Banai | Mand-Raigarh | 628.716 |
| | Bhalumuda | Mand-Raigarh | 550 |
| | Kente Extension | Hasdeo-Arand | 200 |
| Jharkhand | Kalyanpur-Badalpara | Brahmani | 102.35 |
| | Pachwara South | Rajmahal | 279 |
| Madhya Pradesh | Gand Bahera-Ujheni | Singrauli | 532.04 |
| Odisha | Kudanali-Laburi | Talcher | 396.1 |
| | Sarapal-Nuapara | Talcher | 701.16 |
| | Tentuloi | Talcher | 1,234.32 |
| | Chandrabila | Talcher | 550 |
| Maharashtra | Mahajanwadi | Kamtee | 340 |
| West Bengal | Deocha-Pachami | Birbhum | 2,064.313 |
| Total | | | 8,273.79 |
| MINING | | | |
| Odisha | Brahmani | Talcher | 58.909 |
| Jharkhand | Gowa | Auranga | 51.48 |
| Chhattisgarh | Kerwa | Korba | 112.94 |
| Total | | | 223.33 |

**అందరిలో ఐక్యత ప్రధానం**

సంఘాల్లో ఐక్యత, రాజకీయ పార్టీ లలో, ప్రజా ప్రతినిధుల్లో ఉండాల్సినంత కమిట్మెంట్ లేదు అనక తప్పదు. గడ్డి వంగడి కాడి కుక్క లాగా, అటు వేలం లో పాల్గొననీయకుండా, ఇటు నామినేషన్ మీద అలాట్ మెంట్ లేక సింగరేణి పరిస్థితిని అగమ్య గోచరంగా మార్చకండి! నిర్ణయాలు, పోరాటాలు కొంత వేగిరంగా ఉంటే మంచిది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షం ను పిలిచి ఏదో ఒకటి చేయాలి. సాధించాలి. లేదా ఆటానమస్ గా ఉండే సింగరేణి బోర్డు కు బొగ్గు బ్లాక్ ల మీద నిర్ణయాన్ని వదిలేయాలి. ఆలస్యం అన్నింటికి నష్టం కలిగించేదే అవుతుంది. సింగరేణి భవిష్యత్తు విషయం ఇది. అని అందరూ గుర్తిస్తే మంచిది!ఇక్కడ ఎవరు ఎటు? ఎవరు సాధిస్తారు, ఎవరు ముందు మొదలు పెట్టారు? ఇలా ప్రశ్నించుకోవరం, ఒకరి మీద ఒకరు బురద చల్లుకునే విధంగా మాటలను, విమర్శలను చేసుకోవడం మానాలి! ఇక్కడ అందరూ నడిచే దారిలో బురదనే ఉన్నప్పుడు, ఎప్పుడో ఒకప్పుడు బురద మరుకలు పడుతూనే ఉంటాయి, కాబట్టి అందరూ కలిసి కట్టుగా పోరాడాలి! ఇక్కడ రాజకీయాలు వద్దే వద్దు.

**10 వేల మిలయన్ టన్నుల నిక్షేపాలున్నాయి**

మన తెలంగాణ గోదావరి తీరంలో పుష్కలంగా 10 వేల మిలయన్ టన్నుల బొగ్గు నిక్షేపాలున్నాయి. ఇందులో 60 దాకా బొగ్గు బ్లాక్‌లను సింగరేణి గుర్తించింది. మా బ్లాక్ లను మాకు ఇవ్వాలని సంస్థ కోరుతున్నది. ఇందులో పూర్తిగా న్యాయం ఉంది. సంస్థ కు ఒక మంచి సీఎండీ,ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం ఉన్నాడు, ఆయన డైరెక్టర్స్ అఫ్ టీమ్ చాలా బాగున్నది. వారికి స్వంత నిర్ణయం పై విషయాన్ని వదిలేసినా, పర్వాలేదు, కాని ఇందులో రాజకీయాలు ససమిరా అనే విధంగా ఉండాలి. సంస్థ వృద్ధి ఇక్కడ ఈ ప్రాంతం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, అవసరాలు ప్రదానం, ముఖ్యం! ఆ దిశన ముందుకు పొతే మంచిది! బొగ్గు బ్లాక్‌ల కేటాయింపుతోనే ఏదైనా సాధ్యం.

# కళ్ళ ముందు కదలబోయే సత్యాలు

58 సంవత్సరాలు వయస్సు తర్వాత :
పని స్థలం మీ నుండి దూరం అవుతారు

మీ కెరీర్‌లో మీరు ఎంత విజయవంతమయినా లేదా శక్తివంతుడైనా, మీరు సాధారణ వ్యక్తి అని పిలుస్తారు కాబట్టి, మీ మునుపటి ఉద్యోగం లేదా వ్యాపారం యొక్క మైండ్‌సెట్, ఆధిక్యత కాంప్లెక్స్‌కు కట్టుబడి ఉండకండి.

ఈ వయసులో సమాజం మెల్లమెల్లగా మీ నుండి దూరం అవుతుంది. మీ తరచుగా ఉండే స్నేహితులు మరియు సహోద్యోగులు తగ్గిపోతారు. మీ మునుపటి కార్యాలయంలో / ఫీల్డ్‌లో మిమ్మల్ని ఎవరూ గుర్తించలేరు. "నేను ఉన్నాను..." లేదా "నేను ఒకప్పుడు.." అని చెప్పకండి ఎందుకంటే యువ తరం మిమ్మల్ని గుర్తించదు. మీరు దాని గురించి బాధపడకూడదు.



వయస్సు 77+ తర్వాత..

భూమి నిన్ను నాశనం చేయాలనుకుంటోంది. ఈ సమయంలో, విచారంగా లేదా దుఃఖించకండి, ఎందుకంటే ఇది జీవితంలో చివరి దశ, ప్రతి ఒక్కరూ చివరికి ఈ మార్గాన్ని అనుసరిస్తారు!

కాబట్టి, మన శరీరం ఇంకా సామర్థ్యం కలిగి ఉండగా, జీవితాన్ని సంపూర్ణంగా జీవించండి. తినండి, త్రాగండి, ఆడుకోండి మరియు మీకు నచ్చినది చేయండి. సంతోషంగా ఉండు, సంతోషంగా జీవించు.

అందుకే 58+ తర్వాత, స్నేహితుల సమూహాన్ని ఏర్పరుచుకోండి మరియు నిర్ణీత ప్రదేశంలో, నిర్ణీత సమయంలో కలుసుకుంటూ ఉండండి. టెలిఫోనిక్ కాంటాక్ట్‌లో ఉండండి. ఒకరికొకరు పాత జీవిత అనుభవాలను గుర్తుచేసుకుని పంచుకోండి

**ఒక రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి సూచన**

# సమాజానికి మార్గదర్శకాలు విశ్వవిద్యాలయాలు

***విశ్వవిద్యాలయాలు చాలా కాలంగా సమాజానికి మూలస్తంభాలుగా పరిగణించబడుతున్నాయి, తరువాతి తరం నాయకులకు విద్యను అందించడానికి, శాస్త్ర, సాంకేతిక పురోగమనాలను నడిపించడానికి బాధ్యత వహిస్తాయి. ఏదేమైనా ఇటీవలి సంవత్సరాలలో, విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ యొక్క ప్రాముఖ్యత ఒక సంస్థ యొక్క కీర్తి, ప్రతిష్టను నిర్ణయించడంలో కీలకమైన అంశంగా తెరపైకి వచ్చింది. ర్యాంకింగ్‌లు విద్యార్థులకు సంస్థలను సరిపోల్చడానికి, ఎక్కడ హాజరు కావాలో తెలియజేసే నిర్ణయాలను అందిస్తాయి. ర్యాంకింగ్‌లు విశ్వవిద్యాలయాలు తమ సహచరులకు వ్యతిరేకంగా తమను తాము బెంచ్‌మార్క్ చేయడానికి, బలం, బలహీనతలను గుర్తించడంలో సహాయపడతాయి.***

ర్యాంకింగ్‌లు ప్రభుత్వాలు, ఇతర వాటాదారులు తమ ఉన్నత విద్యా వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి అనుమతిస్తాయి. ర్యాంకింగ్‌లు అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించగలవు , విదేశాలలో ఒక దేశం యొక్క ఉన్నత విద్యా విధానాన్ని ప్రోత్సహించగలవు. విశ్వవిద్యాలయాలలో శ్రేష్ఠత సంస్కృతిని ప్రోత్సహించడానికి ర్యాంకింగ్‌లు సహాయ పడతాయి. అగ్రశ్రేణి అధ్యాపకులు , విద్యార్థులను ఆకర్షించే విశ్వవిద్యాలయాల సామర్థ్యాన్ని ర్యాంకింగ్‌లు ప్రభావితం చేస్తాయి.ర్యాంకింగ్‌లు విశ్వవిద్యాలయాలు పొందే నిధుల స్థాయిని ప్రభావితం చేస్తాయి.వనరులను ఎక్కడ పెట్టుబడి పెట్టాలనే విషయాన్ని పరిశీలిస్తున్నప్పుడు దాతలు , పూర్వ విద్యార్థుల నిర్ణయాలను ర్యాంకింగ్‌లు ప్రభావితం చేస్తాయి.యూనివర్సిటీ డిగ్రీ విలువను నిర్ణయించడంలో ర్యాంకింగ్‌లు పాత్ర పోషిస్తాయి. ర్యాంకింగ్‌లు ఇతర సంస్థలతో భాగస్వామ్యాలు , సహకారాన్ని ఏర్పరచుకునే విశ్వ విద్యాలయాల సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ర్యాంకింగ్‌లు అధ్యాపకులు, సిబ్బంది నియామకం, నిలుపుదలపై ప్రభావం చూపుతాయి. పరిశోధన గ్రాంట్లు మరియు నిధులను ఆకర్షించే విశ్వవిద్యాలయ సామర్థ్యాన్ని ర్యాంకింగ్‌లు ప్రభావితం చేస్తాయి. ర్యాంకింగ్‌లు సమాజంలో, సంభావ్య దాతలలో విశ్వవిద్యాలయం అవగాహనను ప్రభావితం చేయగలవు. కార్పొరేట్, పరిశ్రమ భాగస్వామ్యాలను ఆకర్షించే విశ్వవిద్యాలయాల సామర్థ్యాన్ని ర్యాంకింగ్‌లు ప్రభావితం చేస్తాయి. ర్యాంకింగ్‌లు నమోదు స్థాయిని , విద్యార్థి సంఘం వైవిధ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి విశ్వవిద్యాలయ సామర్థ్యాన్ని ర్యాంకింగ్‌లు ప్రభావితం చేస్తాయి. ర్యాంకింగ్‌లు గుర్తింపు పొందిన సంస్థలు, ప్రభుత్వ సంస్థల నిర్ణయాలను ప్రభావితం చేయగలవు. ర్యాంకింగ్‌లు విశ్వవిద్యాలయం ఖ్యాతిని, విద్యా సంఘంలో స్థితిని ప్రభావితం చేస్తాయి. ట్యూషన్, ఫీజుల స్థాయిని నిర్ణయించడంలో ర్యాంకింగ్‌లు పాత్ర పోషిస్తాయి. ర్యాంకింగ్‌లు విశ్వవిద్యాలయం మొత్తం అవగాహనను , ఆ సంస్థ నుండి డిగ్రీ విలువను ప్రభావితం చేయగలవు. ఒక సంస్థ కీర్తి, ప్రతిష్టను నిర్ణయించడంలో విశ్వవిద్యాలయ ర్యాంకింగ్‌లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఉత్తమ విద్యార్థులు, అధ్యాపకులు, వనరులను ఆకర్షించడానికి విశ్వవిద్యాలయాలు ర్యాంకింగ్ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి, వారి పనితీరును మెరుగుపరచడానికి చురుకుగా పని చేయాలి. ఇది మెరుగుదల , శ్రేష్ఠత యొక్క సద్గుణ చక్రానికి దారి తీస్తుంది, ఇక్కడ అత్యధిక ర్యాంక్‌లో ఉన్న విశ్వవిద్యాలయాలు మెరుగుపరచడం , మరిన్ని వనరులను ఆకర్షించడం కొనసాగించే అవకాశం ఉంది. విశ్వవిద్యాలయాలు ర్యాంకింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి ఆలోచించడం , వాటి పనితీరును మెరుగుపరచడానికి క్రియాశీలక చర్యలు తీసుకోవడం చాలా కీలకం.

2.అధ్యయనం, పరిశీలన , అన్వేషణ, సామాజిక సమస్యల పరిష్కారానికి వేదికలుగా మార్చాలి. పటిష్ట పరిచే చర్యలకు రాష్ట్ర సర్కారు యుద్ధప్రాతిపదికన శ్రీకారం చుట్టాలి. ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యమాలతో పాటు విద్యా పరిశోధన సమగ్ర అధ్యయనానికి బాటలు వేసిన తెలంగాణ విశ్వవిద్యాలయాలు గత పదేళ్లలో పాలకుల వికృత చేష్టల వల్ల అంధకారంలోకి నెట్టి వేయబడినవి . ప్రజా సంక్షేమం




అభివృద్ధి నాణ్యమైన విద్య జాతీయస్థాయి అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి పరిశోధనా గారాలుగా నిలవాల్సిన టువంటి విశ్వవిద్యాలయాలు గత పదేళ్ల తెలంగాణ ప్రభుత్వంలో నిధుల మంజూరు లేక ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ముఖ్యంగా పేద వర్గాలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారింది. అంతే కాదు టిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు ప్రైవేటురంగంలో విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇవ్వడంతో పాటు మరో ఐదు విశ్వవిద్యాలయాలకు గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్లో గతంలో ఉన్న విషయం మనందరికీ తెలుసు. అంటే టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యను ప్రైవేటుకు వదిలి తన సామాజిక బాధ్యత నుండి తప్పుకున్న దుర్మార్గ చర్యలకు ప్రతిఫలాన్ని ఇప్పుడు రాష్ట్రం అనుభవిస్తున్నది . వాటిని సరి చేయవలసిన బాధ్యత కొత్త ప్రభుత్వం పైన ఎంతైనా ఉన్నది.

ముఖ్యంగా తొలి మలిదశ తెలంగాణ ఉద్యమాలకు, ఇతర సామాజిక అంతరాలు అసమానతలు ప్రజా ఉద్యమాలకు ప్రధానంగా వేదికైనటువంటి ఉస్మానియా విశ్వవిద్యాలయం నేడు కనీస వనరులు లేక బోధన సిబ్బంది కరువై పట్టించుకునే వారు లేక వేలవేల పోతున్నది. అంతేకాదు అన్ని విశ్వవిద్యాలయాల పరిస్థితి కూడా అంతే స్థాయిలో ఉండడం విచారకరం విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులను నియమించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరి ఒక కారణమైతే అర్హత లేని వారు ప్రభుత్వం యొక్క మెప్పు కోసం ప్రయత్నించిన వారిని మాత్రమే నియమించినట్లు ఆరోపణలు ఉన్నాయి . గత పది ఏళ్లలో కేవలం రెండుసార్లు మాత్రమే నియమించినట్టు తెలుస్తుంటే అనేక సంవత్సరాల పాటు ఉపకులపతులు లేకుండా ఇన్చార్జిలతోనే గడిపిన సందర్భం విద్యారంగానికి తీరని నష్టం కలిగించింది. ఇటీవల మార్చ్ లో గడువు ముగియడంతో వివిధ హోదాలలో పనిచేస్తున్న అధికారులను ఇన్చార్జీలుగా నియమించడం జరిగినప్పటికీ విద్యా రంగంలో నిపుణులైన వాళ్లు ఉన్నప్పుడు మాత్రమే విశ్వవిద్యాలయం యొక్క బాగోగు లను పరిష్కరించడానికి, సమగ్రమైన విద్యను అందించడానికి, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి కృషి చేయడానికి మార్గం సుగమవుతుంది. ఆ వైపుగా ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయి ఉపకులపతులను నియమించడానికి దృష్టి సారించాలి. ఒక అంచనా ప్రకారంగా రాష్ట్రంలో యూనివర్సిటీలలో దాదాపుగా 2828 పోస్టులు ఉండగా వాటిలో 1869 అధ్యాపకుల పోస్టు ఇప్పటికీ ఖాళీగా ఉన్నట్లు అందులో ఓయూలో సింహభాగం 845 ఖాళీగా ఉన్నట్లు తెలుస్తుంటే 80 శాతం ఖాళీలు ఉండగా కేవలం 20 శాతంతో విశ్వవిద్యాలయాలు నడుస్తున్నాయి అంటే అందులో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులకు ఏపాటి నాణ్యమైన విద్య అందుతుందో అర్థం చేసుకోవచ్చు. అంటే ప్రభుత్వాలు ఏవైనా పేద వర్గాలను కాకుండా ఉన్నత వర్గాల సంక్షేమం కోసం ప్రయత్నిస్తున్న సందర్భంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించడం ,ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు నిధులను తగ్గించి నిర్వీర్యం చేయడం అనేది కుట్ర ప్రణాళికా ప్రకారంగా జరుగుతున్నదని అంచనా వేయవచ్చు. కానీ దానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిబ్బంది నియామకంతో పాటు మౌలిక సౌకర్యాల కోసం సిబ్బంది వేతనాలు ఇతరత్రా అవసరాలకు భారీగా నిధులను కేటాయించడం ద్వారా ప్రైవేటు విశ్వవిద్యాలయాలను నిర్దాక్షిణ్యంగా మూసి వేయించి ప్రభుత్వ రంగంలోనే ఉన్నత విద్యను అందించడానికి ప్రభుత్వం సాహసోపేతమైన కృషి చేయవలసిన అవసరం ఎంతగానో ఉన్నది. అంతేకాకుండా గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉన్న మరో ఐదు ప్రైవేటు విశ్వవిద్యాలయాల బిల్లును నిరాకరించి గత ప్రభుత్వం యొక్క దుష్ట ప్రయత్నాన్ని లోకానికి చాటి చెప్పవలసిన అవసరం ఎంతగానో ఉన్నది.

పరిశోధనలకు, మౌలిక వసతులు కల్పించాలన్న, నూతన పరికల్పనలకు జీవం పోయాలన్నా, సామాజిక ఆర్థిక రాజకీయ శాస్త్రీయ అంశాలలో నూతన ఆవిష్కరణలు సాధ్యం కావాలన్నా విశ్వవిద్యాలయ విద్య బలోపేతం కావలసిన అవసరం ఎంతగానో ఉన్నది .అప్పుడు మాత్రమే పాలకులు ఆ ఫలితాల ఆధారంగా సమాజానికి మేలు చేయగలుగుతారు. 2023 నవంబర్లో జరిగిన ఎన్నికల్లో గత టిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా విద్యార్థులు, సంబందిత వర్గాలు, నిరుద్యోగులు, ప్రజలు ప్రజాస్వామికవాదులు పోరాటాలు స లిపి నిరుద్యోగ సమస్య పరిష్కరించుకోవడం కోసం ప్రభుత్వా మార్పు కోరిన క్రమంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో ఉన్నటువంటి 15 విశ్వవిద్యాలయాలను అభివృద్ధి పరచడానికి సమగ్ర అధ్యయనము సర్వే చేయించి అవసరాలను గుర్తించి బలోపేతం చేయడానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి . భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందించాలన్న విద్యా లక్ష్యం నెరవేరాలన్నా గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని ప్రజలకు విప్పి చెబుతూనే ఆ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం ద్వారా విద్యారంగ అభివృద్ధికి కృషి చేసినట్లయితే నిరుద్యోగులు, ఉద్యోగులు యువత మేధావులు ప్రజాస్వామ్యవాదుల ఆకాంక్షలు నెరవేర్చిన ప్రభుత్వం కాగలదు.

**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

# రోగ నివారణకు వ్యాయామమే పరిష్కారం

### కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హెపటైటిస్ డే

**ఎల్బీ నగర్ జూలై 28 (జనంసాక్షి):**
సకల రోగ నివారిణి వ్యాయామమే పరిష్కారం అనినిపుణులు పేరుకొంటున్నారు. ఫిట్‌నెస్ మరియు హెల్త్ ఎడ్యుకేషన్ ఈ రోజుల్లో ఎంతోగానో అవసరం. కాబట్టి వరల్డ్ హెపటైటిస్ డే సందర్భంగా కేర్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో హెపటైటిస్‌పై అవగాహన పెంచే లక్ష్యంతో దివ్యశ్రీ ఎన్ఎస్ఎల్ ఓరియన్‌లో జుంబా హెల్త్ అవేర్‌నెస్ సెషన్‌తో సహా ఉత్తేజకరమైన ఎక్సర్‌సైజులు ప్రదర్శింది. హెపటైటిస్ పట్ల అవగాహన ఆరోగ్యకరమయిన జీవితం ఉండేలా ప్రోత్సహించే లక్ష్యంతో కేర్ ఆసుపత్రి డాక్టర్లు కన్సల్టెంట్‌లు, డెలాయిట్, యాక్సెంచర్, జెన్‌పాక్ట్ వెల్స్ ఫార్గో వంటి కార్పొరేట్ కంపెనీలకు చెందిన యువకులు, మై హోమ్ భూజా, లాంకో హిల్స్ మరియు జైన్స్ కార్ల్‌టన్ వంటి అనాథ శరణాలయాలు కమ్యూనిటీలకు చెందిన పిల్లలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఫిట్‌నెస్ రంగంలో 13 సంవత్సరాల అనుభవం ఉన్న "క్వీన్ ఆఫ్ డ్యాన్స్ ఫిట్‌నెస్", మానసిక మరియు శారీరక శ్రేయస్సును ప్రోత్సహిస్తున్న శ్రీమతి విజయ తూపురాణి చేత ఎనర్జీ ప్యాక్డ్ జుంబా సెషన్‌తో ఈవెంట్ ప్రారంభమైంది. అధిక శక్తితో కూడిన జుంబా సెషన్ పాల్గొనేవారికి ఉత్సాహాన్ని మరియు ఆనందాన్ని అందించింది, ఫిట్‌నెస్ ఆనందదాయకంగా ఉండాలని పేరుకొన్నారు. శ్రీమతి ఐశ్వర్య



పాతపాటి, , (రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్, ఐర్లాండ్), ఏం ఎస్ జనరల్ సర్జరీ రెసిడెంట్, మిస్ గ్లోబ్ ఇండియా 2023, వరల్డ్ ఎక్స్‌పో 2030 అంబాసిడర్, బుసాన్, దక్షిణ కొరియా మరియు యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ రోజులో కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేస్తే చాలని నడక: ఇది సమతులంగా శరీరానికి మేలు కలిగిస్తుందని . అన్ని భాగాలకు ఫిట్నెస్ సమకూరుతుందని జీవనశైలిలో ఇటువంటి చిన్న మార్పులు చేయడం ద్వారా, మీరు గొప్ప ప్రభావాన్ని సృష్టించవచ్చు ఆమె పేర్కొంది. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఏం ఆర్ సునీత్ అగర్వాల్ మాట్లాడుతూ హెపటైటిస్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా వేలాది మంది ప్రాణాలను బలిగొంటుంది, రెండవ ప్రధాన అంటు వ్యాధిగా ఉంది. ఈ భయంకరమైన గణాంకాలు ఉన్నప్పటికీ, హెపటైటిస్ గురించిన అవగాహన చాలా తక్కువగా ఉంది. ఈ నివారించదగిన మరియు చికిత్స చేయగల వ్యాధి సోకిన చాలా మంది వ్యక్తులు వారి పరిస్థితి గురించి తెలియదు, ఇది అనవసరమైన బాధలు మరియు సమస్యలకు దారి తీస్తుంది. హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, కేర్ హాస్పిటల్స్ లో మీ కాలేయ ఆరోగ్యాన్ని తెలుసుకోవడానికి ప్రత్యేకమైన స్క్రీనింగ్ ప్యాకేజీని కూడా ప్రారంభించింది..కేర్ హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ డాక్టర్ ఆశా సుబ్బలక్ష్మి మునునూరి మాట్లాడుతూ హెపటైటిస్ అనేది ఓ కాలేయ వ్యాధి అని ఇది 5 రకాల వైరస్‌ల ద్వారా సంక్రమిస్తుందదాన్ని . వీటిల్లో హెపటైటిస్ ఏ, ఈ , అనేవి కలుషిత నీరు, ఆహారం ద్వారా సోకుతాయినీ హెపటైటిస్ బీ ని వాక్సిన్ ద్వారా నిరోధించవచ్చుని హెపటైటిస్ సీ మందుల ద్వారా మాత్రమే నయమవుతుందిని ఆందోళనకరమైన విషయం ఏంటంటే- హెపటైటిస్ బారినపడ్డవారిలో నూటికి 70 శాతం మందికి ఆ విషయమే తెలియకపోవటం. జబ్బు బాగా ముదిరిన తర్వాతే బయట పడటం. ఈ నేపథ్యంలో హెపటైటిస్పై అవగాహన కలిగుండటం మంచిదిని డాక్టర్ పేరుకొన్నారు.

# కురువ కుల సోదరులకు న్యాయం జరిగేలా చూడండి

### ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి సంఘం నాయకుల వినతి



**తాండూరు జులై 28 (జనంసాక్షి)**
కురువ సంఘంకు చెందిన ప్రజలకు కుర్మకు బదులుగా కురువ సర్టిఫికెట్లు అందించేలా చూడాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని స్థానిక కురువ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కురువ సంఘం డివిజన్ అధ్యక్షులు నాగారం జగదీష్, కార్యదర్శి ఇందూరు మల్లేశంల ఆధ్వర్యంలో నాయకులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. 1956నుంచి కురువలకు చెందిన వారికి ఎస్సీ కుల ప్రాతిపదికన మాదాసి కురవ లేదా మదారి కురువగా సర్టిఫికెట్లు అందించే వారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కురువ కులస్తులను కుర్మలుగా పిలుస్తూ బీసీ కుల ప్రాతిపదికన సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని, దీంతో కురువలు అన్యాయానికి గురవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తెలంగాణ అసెంబ్లీలో మాట్లాడి కురువలకు ఎస్సీ కుల ప్రాతిపదికన సర్టిఫికెట్లు మంజూరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సానూకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పూజారి పాండు, జినుగుర్తి నర్సింలు, పల్లె వెంకటయ్య, హనుమయ్య, ఇందూరు కుర్వ బాలు, కందనెల్లి రఘు కురువ, మంబాపూర్ రాజు కురువ, సాయిపూర్ తుల్జప్ప, కొత్తూరు బాలప్ప కురువ పాల్గొన్నారు.

# శస్త్రచికిత్సతో చరిత్ర సృష్టించిన ప్రిస్టీన్ కేర్

**ఖైరతాబాద్, జూలై 28 (జనం సాక్షి) :**
ప్రఖ్యాత ఏసీఎల్ నిపుణుడు డాక్టర్ మనుబోరా నేతృత్వం లోని విప్లవాత్మక ఆపిల్ విజన్ ప్రోను ఉపయోగించి ప్రపంచంలోనే మొట్ట మొదటి ఏసీఎల్ శస్త్రచికి త్స చేసి ప్రిస్టిన్ కేర్ మరోసారి చరిత్ర సృష్టించింది. ఎసిఎల్, పిసిఎల్ పునర్నిర్మాణం, 33 సంవత్సరాల పురుష రోగిపై మెనిస్కస్ మరమ్మత్తుతో కూడిన ఈ అద్భుతమైన విధానం, ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణకు ప్రిస్టిన్ కేర్ కొనసాగుతున్న నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఈ చారిత్రాత్మక విజయం మేలో వారి మునుపటి మైలురాయిని అనుసరి స్తుంది. ప్రిస్టిన్ కేర్ మొట్ట మొదటి ఆపిల్ విజన్ ప్రో-అసిస్టెడ్ బేరియాట్రిక్ శస్త్రచికిత్సను నిర్వహించింది. అత్యాధునిక ఆగ్మెంటెడ్ రియాలిటీ(ఏఆర్) పరికరం ఆపిల్ విజన్ ప్రో వాడకం శస్త్రచికిత్స ఖచ్చితత్వం, రోగి సంరక్షణను మెరుగుపరచడంలో ప్రిస్టిన్ కేర్ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది. ఆపిల్ విజన్ ప్రోను ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలో అనుసంధా నించడం ఆరోగ్య సంరక్షణలో నూతన ఆవిష్కర ణలు చేయాలనే మా మిషన్లో గణనీయమైన ముం దడుగును సూచిస్తుందని ప్రిస్టిన్ కేర్ సహ వ్యవస్థా పకుడు హర్సిమర్బీర్ సింగ్ అన్నారు. ఇలాంటి కీల కమైన పురోగతికి నాయకత్వం వహించడం, కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడం, రోగులకు అత్యున్నత సంరక్షణను అందించడం మాకు గర్వంగా ఉంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకోవడం సృజనాత్మకతను పెంపొందించడంపై మా అచంచల దృష్టి మేము సేవలందించే వారికి సాధ్యమైనంత ఉత్తమ ఫలితాలను అనుభవాలను అందిస్తామని నిర్ధారిస్తుందన్నారు.

# హెపటైటిస్ ఏకు వన్-షాట్ సొల్యూషన్‌గా వ్యాక్సిన్

### సీనియర్ పీడియాట్రిషియన్, వ్యాక్సిన్ నిపుణుడు డాక్టర్ సంజయ్

**ఖైరతాబాద్, 27 జూలై (జనంసాక్షి) :**
భారతదేశం అంతటా హెపటైటిస్ ఏ వైరస్ (హెచ్ఏవి) ఇన్‌ఫెక్షన్‌లు దాదాపు 300శాతం పెరిగినట్లు ఇటీవల మోర్బిడిటీ అండ్ మోర్టాలిటీ వీక్లీ రిపోర్ట్‌లో నివేదించబడింది. ఈ భయంకరమైన అంటు వ్యాధిని ఎదుర్కోవడానికి మెరుగైన అవగాహన, నివారణ చర్యల తక్షణ అవసరాన్ని ఇది నొక్కి చెప్పింది. హెపటైటిస్ ఏ వైరస్ (హెచ్ఏవి) ప్రధానంగా కలుషితమైన ఆహారం లేదా మలంతో కలుషితమైన నీటిని తీసుకోవడం ద్వారా లేదా ఈ వైరస్ సోకిన వ్యక్తులతో సన్నిహితంగా ఉండటం ద్వారా సంక్రమిస్తుంది. హెపటైటిస్ బి,సిలా కాకుండా, హెచ్ఏవి దీర్ఘకాలిక కాలేయ వ్యాధికి దారితీయదు, అరుదుగా ప్రాణాంతకంగా మారుతుంది. చాలా మంది వ్యక్తులు పూర్తిగా కోలుకుంటారు, జీవితకాల రోగనిరోధక శక్తిని పొందుతారు. అయినప్పటికీ, అరుదైన సందర్భాల్లో, ముఖ్యంగా పెద్దలలో, ఫుల్మినెంట్ హెపటైటిస్ వంటి తీవ్రమైన సమస్యలు సంభవించవచ్చు. "హెచ్ఏవి సాధారణముగా 14 నుండి 28 రోజుల వరకు ఉంటుంది, కామెర్లు అత్యంత సాధారణ లక్షణం" అని హైదరాబాద్‌లోని



సీనియర్ పీడియాట్రిషియన్, వ్యాక్సిన్ నిపుణుడు డాక్టర్ సంజయ్ శ్రీరాంపూర్ వివరించారు. 'ఇతర లక్షణాలలో జ్వరం, ఆకలి లేకపోవటం, విరేచనాలు, వికారం, వాంతులు, పొత్తికడుపులో అసౌకర్యం వంటివి ఉన్నాయి. హాస్టళ్ళు, తరచుగా బయట భోజనాలు చేసేవారు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉంది' అని అన్నారు. హెచ్ఏవి నివారణకు టీకా అత్యంత కీలకంగా నిలుస్తుంది. టీకా సురక్షితమైనది. ప్రభావవంతమైనది. వైరస్‌కు వ్యతిరేకంగా దీర్ఘకాలిక రోగనిరోధక శక్తిని అందిస్తుంది. హెపటైటిస్ ఏ వ్యాక్సిన్, ఒకే షాట్‌లో ఇవ్వబడుతుంది. 'ఈ టీకా సాధారణంగా పిల్లలందరికీ 12 నెలలో ఇవ్వబడుతుంది. ఒకవేళ ఆ సమయంలో తగిన మోతాదు ఇవ్వని యెడల క్యాచ్-అప్ టీకా గురించి తల్లిదండ్రులు తమ శిశు వైద్యుని సంప్రదించాలి' అని డాక్టర్ సంజయ్ శ్రీరాంపూర్ వెల్లడించారు. పిల్లలలో పెరుగుతున్న హెపటైటిస్ ఏ కేసులతో భారతదేశం పోరాడుతున్నందున, టీకాలకు ప్రాధాన్యత ఇవ్వడం, పరిశుభ్రమైన పద్ధతులను అవలంబించడం ద్వారా, మనం మన పిల్లలు, కమ్యూనిటీల ఆరోగ్యం కాపాడుకోవచ్చు.



# జింకను అధికారులకు అప్పగించిన రైతులు

**ఇబ్రహీంపట్నం, జులై 28(జనం సాక్షి)**
యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో జింకను గుర్తించిన రైతులు ఫారెస్ట్ అధికారులకు ఆదివారం అప్పగించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు పంబాల యాదయ్య వ్యవసాయ పొలంలో గడ్డి మడిలో జింక ను కుక్కలు వెంబడిస్తుండగా ఆయన గుర్తించి జింకను రక్షించారు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు.వెంటనే స్పందించిన అధికారులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని జింకను వైద్య పరీక్షల నిమిత్తం యాచారంలోని వెటర్నరీ హాస్పిటల్ కు తరలించారు. వెటర్నరీ అధికారి రేఖ ఆదివారం అందుబాటులో లేకపోవడంతో వెటర్నరీ సహాయక సిబ్బందికి సూచనలు చేశారు. జింకకు వైద్యం అందించి జూకు తరలిస్తున్నట్లు తాడిపర్తి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ షరీఫ్ పేర్కొన్నారు.



# నష్ట పోయిన గొర్రెల కాపరి కుటుంబాన్ని ఆదుకోవాలి

**శామీర్ పేట్ జూలై 28 (జనంసాక్షి)**
కుక్కల దాడిలో నష్టపోయిన గొర్రెల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య డిమాండ్ చేశారు.లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో బిరుకూరి నర్సింహులు అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రెల పై వీధి కుక్కలు దడిచేశాయి. ఈ దాడిలో 41 గొర్రెలు మరణించి, 10 గొర్రెలకు గాయాలవడంతో సుమారు 5 లక్షల నష్టం వాటిల్లింది. ఈ సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం కొమురయ్య మాట్లాడుతూ.. కుక్కల బెడద ఎక్కువ య్యిందని, వాటి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని గొర్రెలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బావని వెంకటేష్, సొసైటి అధ్యక్షులు బిక్కునూరి శ్రీనివాస్, నాయకులు మహేష్, నర్సింగారావ్, రాగొల్ల నర్సిహ్మ తదితరులు పాల్గొన్నారు.



**కేంద్ర మాజీ మంత్రి, దివంగత కాంగ్రెస్ నేత ఎస్. జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్‌లోని స్ఫూర్తి స్థల్‌లో జైపాల్ రెడ్డి ఘాట్‌ను ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు సందర్శించి పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

# టీజీవో నగర శాఖ అధ్యక్షుడిగా గండూరి వెంకటేశ్వరరావు



**హైదరాబాద్ సిటీ, జూలై 28 (జనంసాక్షి):**
తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ సిటీ అసోసియేషన్ ఎన్నికలు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సమక్షంలో ఆదివారం టీజీవో భవన్ నాంపల్లిలో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల అధికారిగా సహదేవ్, సహాయ అధికారి సహాయ ఎన్నికల అధికారిగా రామారావు ఎన్నికలు నిర్వహించారు. 3200 సభ్యులు గల తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ నగర శాఖకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరపడం జరిగింది. ఎన్నికల్లో అధ్యక్షుడిగా వెంకట్ గండూరి, కార్యదర్శిగా నిరంజన్ రెడ్డి, స్వర్ణలత ట్రెజరర్ , శిరీష అసోసియేట్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లు గా బాబుటెరి, లావణ్య, వినోద్ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీగా శ్రీనివాస్, ఆర్గనైజేషన్ సెక్రటరీ గా శివకుమార్, కల్చరల్ సెక్రటరీ యశోద, పబ్లిసిటీ సెక్రటరీ యాదగిరి, కార్యాలయ కార్యదర్శిగా ప్రభాకర్ శ్రీవాత్సవ, గంగిరెడ్డి, సహాయ కార్యదర్శిలుగా ఎస్ వెంకటేశ్వర్లు, సమజ్వాల బి వెంకటేశ్వర్లు, సైదులు, స్వరూప రాణి, ఈసీ మెంబర్స్ గా నరసింహాచారి, వసుంధర, లలితా రాణి, ఉమారాణి, ఎస్ శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ, టిజిఓ రాష్ట్ర మహిళా ప్రతినిధి దీపారెడ్డి సంయుక్త కార్యదర్శి యాదగిరి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్, మేడ్చల్ టిసిఓ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మూర్తి, నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు, బాల కుమార్ పాల్గొని ఎన్నికైన నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల జాతర



### ఎమ్మెల్యే అరికపూడి

**శేరిలింగంపల్లి, జూలై 28 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు రాష్ట్ర పండుగ బోనాల జాతర నిలువెత్తు నిదర్శనమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు ఆషాడ మాసం బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నియోజకవర్గం పరిధిలోని వివిధ డివిజన్లు, ప్రాంతాలలో నిర్వహించిన అమ్మవారి బోనాల మహోత్సవ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్, కార్పోరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్ యాదవ్, మంజుల రఘునాథరెడ్డి, పూజిత జగదీశ్వర్ గౌడ్, హమీద్ పటేల్, గంగాధర్ రెడ్డి తదితరులు తమ తమ డివిజన్ల పరిధిలో, నియోజకవర్గ పరిధిలో అమ్మవారి ఆలయాల వద్దకు చేరుకొని ఘనంగా



పూజలు నిర్వహించడంతోపాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు తీసుకుని కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, వాలిదాసు, కార్పొరేటర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, తెలంగాణ ప్రజల ఆదరాభిమానాలు ప్రపంచంలో మరి ఎక్కడ లభించవని, అందుకే బోనాల పండుగ మహోత్సవం తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపును సాధించిందని అన్నారు. కులమాతాలకతీతంగా, ప్రాంతాలకతీతంగా నగరంలో నివసిస్తున్న ప్రజలంతా అత్యంత భక్తి శ్రద్ధలతో ఆయాచోట్ల వెలిసిన అమ్మవారి ఆలయాలకు బోనాలను నైవేద్యంగా సమర్పిస్తూ ఒక గొప్ప సుహృద్భావ వాతావరణం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, బస్తీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలతో రాష్ట్రం సభిక్షంగా ఉండాలి

- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కేఎల్ఆర్
- ఖిల్లా మైసమ్మ దేవాలయ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క

**మహేశ్వరం జూలై 28 (జనం సాక్షి)**
అమ్మవారి దయతో ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి రాష్ట్రము పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని పంచాయతీ రాజ్, , గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క అన్నారు. బోనాల పండుగ పురస్కరించుకొని ఆదివారం నాడు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరికీ బొనాలు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఖిల్లా మైసమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఈ సాంప్రదాయ పండుగను ఆనందంగా, సంతోషంగా జరుపుకోవడం ద్వారా మన సంస్కృతిని, సంప్రదాయాలను పరిగణనలోకి తీసుకురావడం, మన సమాజాన్ని ఏకతా వైభోగంగా తీర్చిదిద్దడం ముఖ్యమైన లక్ష్యంగా బొనాలు పండుగను ప్రతీ ఏడాది ఆషాడం మాసంలో



ఘనంగా నిర్వహించుకుంటామని. ఈ పండుగను మనం సంతోషంగా, చైతన్యంగా జరుపుకోవడం ద్వారా దేవతల కృపతో మనకు అన్ని రకాల సుఖసంతోషాలు లభిస్తాయని మన విశ్వాసం అని తెలిపారు .ఈ సారి, ప్రభుత్వ తీరులో నిర్వహణ మరింత బాగుగా ఉండేందుకు అన్ని ఏర్పాట్లను మేము తీసుకున్నాము. పండుగకు సంబంధించి, ప్రజలు సౌకర్యంగా పాల్గొనడానికి అన్ని అవసరమైన ఏర్పాట్లు, నూతన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం అన్నారు. బొనాలుపండుగను జరుపుకునే ప్రతి ఒక్కరికీ



ప్రభుత్వ యంత్రాంగం తరపున ప్రత్యేక శుభాకాంక్షలు. మన సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడుతూ, ఏకతా, సమగ్రతను పెంపొందించుకుందాం అని తెలియజేస్తూ ఈసారి కీలమైసమ్మ దేవాలయానికి నన్ను ఆహ్వానించినందుకు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచన్న గారి లక్ష్మారెడ్డికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులందరికీ దన్యావాదాలు తెలిపారు.

## బంగారు బోనం సమర్పించిన మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ఆషాడ మాసం బోనాల సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి మహబూబ్ నగర్ ఎంపీ డకే అరుణ బంగారు బోనం సమర్పించారు . ముందుగా పాతబస్తీలోని అక్కన్న మాదన్న దేవాలయాలతో పాటు పాతబస్తీ బోనాల వేడుకల్లో పాల్గొని, లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బంగారు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, పాతబస్తీ బిజెపి శ్రేణులు ఎంపీ డీకే అరుణకు స్వాగతం పలికి అమ్మవారి ప్రత్యేక దర్శనం తోపాటు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ఆదిపరాశక్తి ఆ సింహవాహిని అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో రాష్ట్ర రైతులు సుభిక్షంగా ఉండాలని, దేశ ప్రజల అభివృద్దే లక్ష్యంగా సూపరిపాలన అందించేలా ప్రధాని మోదీకి శక్తి నివ్వాలని అమ్మవారిని కోరుకున్నానున్నారు.



# మాజీ సైనిక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మాజీ సైనిక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం ఉంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పసుల కిష్టారెడ్డి ఫంక్షన్ హాల్‌లో మాజీ సైనిక ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ కార్గిల్ దివాస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్గిల్ యుద్ధంలో వివిధ సందర్భాలలో దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర జవాన్‌లను కన్న తల్లిదండ్రులను, వారి భార్యలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం కోసం అమరవీరులు చేసిన సేవలు మరువలేనివని, ఎందరో వీరులు ప్రాణాలను సైతం లెక్కచేయక దేశం కోసం ప్రాణాలు అర్పించారని అలాంటి వీరులను కన్నతల్లి తండ్రులకు వారి కుటుంబ సభ్యులకు ఈ దేశం రుణపడి ఉంటుందని ఆయన అన్నారు. కార్గిల్ యుద్ధం మన కళ్ళ ముందు జరిగిందని, ఎంతో క్లిష్టమైన పరిస్థితుల్లో, మన జవాన్‌లు దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయక ఎందరో వీరులు ప్రాణాలను కోల్పోయారని, వేల సంఖ్యలో జవాన్లు క్షతగాత్రులుగా మారిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సైన్యంలో పనిచేసిన మీరన్నా, మీ కుటుంబ సభ్యులు అన్న కూడా సమాజంలో ప్రత్యేక అభిమానం ఉంటుందని ఆయన చెప్పారు. భవిష్యత్తులో పదవీ విరమణ పొందిన ఆర్మీ ఉద్యోగుల కోసం వారి కుటుంబ సభ్యులకు కోసం ప్రభుత్వం తరపున మీ న్యాయమైన సమస్యలకు పరిష్కారం చేయిస్తానని గత ఎన్నికల సందర్భంగా మీ సమస్యలు కొన్ని నా దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడా మీకు అండగా ఉంటూ మీకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, వేణుగోపాల్ రెడ్డి, ఎంఆర్‌కె రెడ్డి, రాములు, గోపాల్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, మల్లు నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అమరవీరుల కుటుంబాల సభ్యులు, ఉమ్మడి జిల్లా మాజీ సైనిక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 30న రైతు రుణమాఫీ రెండవ విడత విడుదల

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రతినిధి జులై 28 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అసెంబ్లీ ప్రాంగణంలో రెండో విడత రుణమాఫీ విడుదల చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 30న ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల, రైతుల, అధికారుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది సహకార శాఖ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో



రుణమాఫీ లబ్ధిదారులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## మహిళలను మోసం చేసిన కాంగ్రెస్

**మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మి**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

ఎన్నో హామీలు ఇచ్చి ఆశలు చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మహిళలను మోసం చేసిందనీ నారాయణపేట జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల వేళ 18 ఏండ్లు నిండిన అమ్మాయిలకు ఉచితంగా స్కూటిలు ఇస్తామని, 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చేతులెత్తేసిందనీ విమర్శించారు. ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అని,.మరి వాటి ప్రతిపాదనల్లు లేవని, మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 సాయం చేస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్ లో నిధులెందుకు కేటాయించలేదనీ ప్రశ్నించారు. పింఛనుదారులకు నెలకు రూ.4,000 పింఛను అని ఎన్నికల ముందు చెప్పిన్రు.. బడ్జెట్‌లో ఆ ఊసేలేదనీ విమర్శించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా సాధిస్తాం..?

**డిసిసి మాజీ చైర్మన్ భాజపా నేత జైపాల్ రెడ్డి**



**న్యాల్ కల్, జులై 28, (జనంసాక్షి)**

త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి భాజపా బలాన్ని నిరూపిస్తామని అందుకు తగ్గట్టు పార్టీ శ్రేణులతో కార్యాచరణను సిద్ధం చేసినట్లు మాజీ డిసిసి చైర్మన్, భాజపా నేత జైపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని మామిడిగి గ్రామ శివారులోని ఎస్ ఎస్ వి రెస్టారెంట్ లో మండల పార్టీ అధ్యక్షుడు ఓంకార్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులతో జైపాల్ రెడ్డి మార్గదర్శనం చేస్తూ.. న్యాల్ కల్ మండలంలోని ప్రతి గ్రామంలో భాజపాకు బలమైన ఓటు బ్యాంకు ఉందని, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మండలంలోని పలు గ్రామాల్లో ఆశించిన దానికంటే అధికంగా ఓట్లు నమోదు అయ్యాయని, ఇట్టి గ్రామాలను గుర్తించి రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటీసీ, సహకార సంఘాల స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీచేసి బలాన్ని నిరూపించాలని కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. మండల కేంద్రమైన న్యాల్ కల్‌తో పాటు రత్నాపూర్, రేజింతల్, వడ్డీ, మామిడిగి, ఖలీల్ పూర్, హుస్సేన్ నగర్, హద్దునూర్, గుంజేటి, మరియాంపూర్, తదితర గ్రామాల్లో అధికార, విపక్ష పార్టీలకు దీటుగా ఎదుర్కొనే విధంగా బలమైన ఓటు బ్యాంకు ఉందన్నారు. ఆయా గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరింతగా శ్రమించి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు మరింతగా తీసుకుపోవాలన్నారు. కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి శివాజీ రావు పాటిల్, పార్టీ శ్రేణులు పాండు రంగారెడ్డి, మల్లేష్ గంగువార్, పాండు రంగారావు పాటిల్, సతీష్ కుమార్ కులకర్ణి, ఏక్ నాథ్ పాటిల్, బసవరాజ్ పాటేల్, పురుషోత్తం రెడ్డి, వీరన్న, నవీన్ కుమార్, మల్లప్ప పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, గోపాల్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితాన్ని కోరేదే సాహిత్యం

- **దేశ సంస్కృతిని ప్రతిబింబించడంలో ప్రధాన పాత్ర**
- **మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**




**వనపర్తి, జూలై27 (జనంసాక్షి):**

సాహిత్యం సమాజ హితాన్ని, సామాజిక ప్రయోజనాన్ని కోరుతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని యాదవ సంఘ భవనంలో ప్రముఖ కవి, రచయిత నాగవరం బాల్ రాం రచించిన రిఫ్లెక్షన్స్ పుస్తకావిష్కరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యం ఒక దేశ సంస్కృతిని ప్రతిబింబింపజేయడమే గాక మానసిక వికాసం, పరిణితిని కలిగిస్తుందని వివరించారు. ప్రభుత్వ పోకడలను నిశితంగా విమర్శించే శక్తి, యుక్తులు సాహిత్యానికి ఉందని అన్నారు. వనపర్తి జిల్లాలో సాహితీ వేత్తలే కాకుండా వాటిని ఆదరించే వారు ఆస్వాదించే వారు అధికంగా ఉన్నారని అన్నారు. నాగవరం బాల్ రాం గత యాభై ఏళ్లు తమ సాహిత్య జీవితంలో మనిషికి, సమాజానికి సంబంధించిన అనేక అంశాలను వివిధ కోణాలలో విశ్లేషించి కవితలు రాశారని అన్నారు. సమాజంలో వివాదాలు, విపక్షలు లేకుండా ప్రశాంతంగా ఉండేలా మనిషి ఎదగాలనేది ఆయన ఆకాంక్షని నిరంజన్ రెడ్డి తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత జీవితంలోనూ సాహితీ రంగంలోను నాగవరం బాల్ రాం అజాత శత్రువుగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు. రిఫ్లెక్షన్స్ కవితలను నేటి తరం చదవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అందుకు ఆ పుస్తకాలు జిల్లాలోని ప్రతి పాఠశాలకు అందజేసేలా తాను ఆర్థిక సాయం అందజేస్తానని అన్నారు. నిర్వాహకులు కవి, రచయిత బాల్ రాంను శాలువా పూలమాల జ్ఞాపికలతో సన్మానించారు. అతిథులుగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ప్రముఖ వైద్యులు డా భూపెష్ కుమార్, సుజాతమ్మ, కిరణ్ కుమార్, సత్తార్, చిన్న రాములు, కౌన్సిలర్స్ వాకిటి శ్రీధర్, నాగన్న, గులాం ఖాదర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సాహితీ వేత్తలు కోట్ల వెంకటేశ్వర రెడ్డి ,వనపట్ల సుబ్బయ్య, డా.వీరయ్య బైరోజు చంద్ర శేఖర్, నారాయణ రెడ్డి, బండారు శ్రీనివాసులు, వహీద్ ఖాన్, మద్దిలేటి, మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలలో సౌకర్యాలు నిల్ ఫీజులు ఫుల్

- **విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి**
- **బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు**

**చేర్యాల జూలై 28 (జనంసాక్షి):**

చేర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య, వికాస్, కృష్ణవేణి ప్రైవేట్ పాఠశాలలు కనీస సౌకర్యాలు కల్పించకుండా అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నాయని బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాలలు అధిక ఫిజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లితండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకుండా బండెడు బుక్కులు మోపిస్తూ ఆ బుక్కుల ఫీజులు అధికంగా వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని వండిపడ్డారు. అర్హత కలిగిన టీచర్లు లేకుండా విద్యార్థులకు అరకొర చదువులు చెబుతున్నారని ఆరోపించారు. కనీసం విద్యార్థులకు ఆట స్థలాలు, మరుగు దొడ్లు, త్రాగు నీటి సౌకర్యం సరిగ్గా లేకుండ చీకట్లో చదువులు చెప్పే సంఘటనలు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. వెంటనే అట్టి పాఠశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

## ఆసుపత్రి స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే



**మఖ్తల్ జూలై 28 (జనంసాక్షి)**

మఖ్తల్ పట్టణంలోని పంప్ హౌస్ వద్ద ఇరిగేషన్ స్థలంను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరిశీలించారు. సర్వే నెంబర్ 917, పరిసర సర్వే నెంబర్ లలో ప్రభుత్వ స్దలాలపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంకు కేటాయించిన 150 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులపై ఏఈ సాయి తో చర్చించారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ గుప్తా, కోళ్ళ వెంకటేష్, గణేశ కుమార్, బోయ రవికుమార్, కావలి రాజేందర్, నాగరాజ్, చందాపూర్ వెంకట్రాములు, ఓబ్లేశ్, నర్సింహ, సిబ్బంది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ వేతనాలు ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి**

**వనపర్తి, జూలై 27 (జనంసాక్షి):**



కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రతినిధుల గౌరవ వేతనాలు కూడా చెల్లించలేని దౌర్భాగ్య స్థితిలో ఉందని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు తాను శనివారం శాసనమండలిలో పలు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చినట్లు ఆదివారం విలేకరులకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గౌరవ వేతనాల చెల్లింపులు బంద్ అయ్యాయని ఆరోపించారు. ప్రజాప్రతినిధులకు చెల్లించాల్సిన గౌరవ వేతనాలు రూ.100 కోట్లకు పైనే ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సర్పంచ్‌లు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), మండల ప్రాదేశిక సభ్యులు (ఎంపీటీసీ), జిల్లా ప్రాదేశిక సభ్యులు (జడ్పీటీసీ సభ్యులు),మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా స్థానిక సంస్థల కోఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనాలు చెల్లించడంలేదని, తమ పదవీ కాలం కూడా పూర్తయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలకు నెలకు రూ.13 వేల చొప్పున చెల్లిస్తున్నారని రాష్ట్రంలో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు 539 మంది చొప్పున ఉన్నారు. ఎంపీటీసీలు 5,817 మంది, సర్పంచ్‌లు 12,769 మంది ఉన్నారు. వీరికి నెలకు రూ.6,500 చొప్పున బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చే వారన్నారు. ఈ మొత్తాన్ని నేరుగా వారి అకౌంట్లో జమ చేశారని, కాని కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చాక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల వేతనాలకు నిధులు విడుదల చేయలేదని, ఇటీవల పదవీకాలం ముగిసిన సందర్భంగా చేస్తున్న సన్మానాల కార్యక్రమంలో గౌరవ వేతనాలు ఇప్పించాలని కార్యక్రమానికి హాజరవుతున్న తమకు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను వేడుకుంటున్నారని అన్నారు. వేతనాలు ఇవ్వాలని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందంటూ నవీన్ రెడ్డి ప్రభుత్వానికి చురకలు అంటించారు.



# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. 75 వ వనమహోత్సం సందర్భంగా ఆదివారం ఆయన మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి జిల్లా కేంద్రంలోని స్టేట్ హోం లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75 వ వన మహోత్సవాన్ని పురస్కరించుకొని మన జిల్లాకు 55 లక్షల మొక్కలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని ఇప్పటివరకు 35 లక్షల మొక్కలను నాటుకున్నామని, గతంలో నగరంలో నాటిన మోనో కార్పస్ జాతికి సంబంధించిన మొక్కల వల్ల ఆరోగ్యం సమస్యలు వస్తున్నాయని చాలా మంది తన దృష్టికి తీసుకొచ్చారని, ఈ వన మహోత్సవం సందర్భంగా వాటిని తొలగించి వాటి స్థానంలో ఆరోగ్యకరమైనటువంటి మొక్కలను నాటేందుకు అన్ని శాఖల వారికి ఆదేశాలు జారీచేశామని ఆయన చెప్పారు. ప్రతి ఇంటికి ఐదు మొక్కలు అందిస్తున్నామని, వారు వాటిని విధిగా నాటి పరిరక్షించుకోవాలని సూచించారు. అనంతరం ఆయన స్టేట్ హోంను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, డిఎఫ్ఓ సత్యనారాయణ, కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, వార్డు ఆఫీసర్ టి.సంధ్య, మున్సిపల్ సిబ్బంది, స్టేట్ హోం సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల గందరగోళం..!

- **సీఎం ప్రకటనతో మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల సందడి**
- **అధికార పార్టీలో పెరుగుతున్న ఆశావహులు**

**వనపర్తి, జూలై 27 (జనంసాక్షి):**

గ్రామ పంచాయతీ ఎన్నికలు వీలైనంత తొందరలో నిర్వహించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తున్నది. గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది.గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది.సీఎం రేవంత్‌రెడ్డి గత గురువారం పంచాయతీరాజ్ శాఖపై నిర్వహించిన సమీక్షలో ఎన్నికల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం, ఆగస్టు మొదటి వారంలో కొత్త ఓటరు జాబితాను పూర్తి చేసి నిర్దిష్ట గడువులోగా నివేదిక ఇవ్వాలని బీసీ కమిషన్‌కు సూచించిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలోనే జరుగతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న 255 గ్రామ పంచాయతీలుండగా అందులో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన 79 గిరిజన తండాలు గ్రామ కొత్త పంచాయతీలు ఉన్నాయి. 2789 వార్డులకు ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభించే యోచనలో అధికారులు ఉన్నారు. బీసీ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆగస్టులో ఎన్నికల జరుగుతాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఓటరు జాబితాకు సీఎం ఆదేశించడంతో గ్రామాల్లో మొదలైన సందడి నెలకొంది.

## ఫిబ్రవరి 2 నుంచి స్పెషల్ ఆఫీసర్లు

గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం 2024 ఫిబ్రవరి




1వ తేదీతో ముగిసింది. పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించాల్సి ఉన్నా లోక్‌సభ ఎన్నికలు రావడంతో వాయిదా పడ్డాయి. దీంతో ప్రభుత్వం ఫిబ్రవరి 2 నుంచి స్పెషల్ ఆఫీసర్లను నియమించి పాలన కొనసాగిస్తోంది. జూన్ 4 న ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తుందని అనుకున్నారు. కాని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు సకాలంలో అమలు చేయక పోవడం వల్ల ఓటర్లలో వ్యతిరేకత ఏర్పడితే స్థానిక సంస్థల్లో నష్టం జరుగుతుందన్న భయంతోనే ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## రిజర్వేషన్ల గందరగోళం

గ్రామ పంచాయితీలు, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లే ఉంటాయా,లేక మారుస్తారా అనే గందరగోళం నెలకొంది. బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన నూతన గ్రామ పంచాయతీ చట్టం ప్రకారం గత ఎన్నికల్లో రిజర్వు అయిన స్థానాలే ఈ సారి కూడా అవే క్యాటగిరీలకు వర్తించాలి. వచ్చే ఐదేళ్లు కూడా ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు కొనసాగుతాయి. అయితే కొన్ని వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు మారుస్తుందా లేక వాటినే కొనసాగిస్తుందా అనే సందేహాలు కలుగుతున్నాయి.

## కాంగ్రెస్‌లో పెరుగుతున్న ఆశావహుల సంఖ్య

ప్రభుత్వం మారడంతో అధికారంలో ఉన్నందున గెలుపు సులభం అవుతుందన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. గ్రామాల్లో తాజా మాజీ సర్పంచ్‌లతో పాటు గత ఎన్నికల్లో ఓడిపోయిన వారు సర్పంచ్ పదవిని దక్కించుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, బాగా డబ్బులున్న వాళ్ళు సర్పంచ్ కావాలన్న పట్టుదలతో ఉన్నారు. తమకు సర్పంచ్‌గా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యేలను కోరుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కులాల ప్రభావం అధికంగా ఉండే అవకాశాలు మెండుగా ఉంటాయి. అందుకే సర్పంచులుగా పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహులు ఇప్పటి నుంచే తమ వారిని తీసుకెళ్ళి ఎమ్మెల్యేలతో పాటు మండల, జిల్లా స్థాయి నాయకులను ప్రభావితం చేస్తున్నారు. సర్పంచ్ పదవి దక్కించుకోవడానికి ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదని తేల్చి చెబుతున్నారు. అధినాయకులకు నమ్మకం కలిగించే యత్నాలు ముమ్మరంగా సాగుతుండడం గమనార్హం.




# అమ్మానాన్న కోసం...

పూజ్యులైన అమ్మానాన్నలకు ప్రదీప్ నమస్కరించి వ్రాయునది. ఉభయకుశలోపరి. నాకు హైదరాబాద్‌లో ఉద్యోగం దొరికింది. నేనూ మీ కోడలూ ఇక్కడి ఉద్యోగాలకు రాజీనామా చేశాం. ఈ నెలాఖరులోగా ఇండియాకు తిరిగి వచ్చేస్తున్నాం. మిగిలిన వివరాలు వచ్చాక మాట్లాడుకుందాం.

ఇట్లు ....మీ కుమారుడు ..ప్రదీప్

క్లుప్తంగా ఉన్న ఆ ఉత్తరం చదివిన సీతారామయ్య, వైదేహీల ఆశ్చర్యానికి అంతేలేకుండా పోయింది. అయోమయంగా ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. ఆరు అంకెల జీతంలో ఉన్న కొడుకూ అయిదంకెల జీతంలో ఉన్న కోడలూ ఉద్యోగాలకు రిజైన్ చేసి ఇండియాకి తిరిగి వచ్చేయడమేమిటీ..? ఇక్కడ... ఈ హైదరాబాద్‌లో అంత జీతం ఎక్కడుందీ? ఎవరిస్తారూ? అయినా చుట్టపుచూపుగా ఇండియాకి రావడమేగానీ, తాము అమెరికాలో శాశ్వతంగా స్థిరపడిపోతామని ప్రదీప్ కచ్చితంగా తన నిర్ణయాన్ని ఏనాడో చెప్పేశాడుగా! మరి ఈ ఉత్తరం ఏమిటీ? వాడు పనిచేసేచోట ఏమన్నా గొడవలు జరిగాయా? భార్యాభర్తల మధ్య పొరపొచ్చాలు వచ్చాయా? సందేహాల సునామీలో ఉక్కిరిబిక్కిరై పోతున్నారా వృద్ధ దంపతులు.

"ఏమిటండీ ఇది?" భర్తని అడిగింది వైదేహి.

"ఉత్తరం" సింపుల్‌గా అన్నాడు సీతారామయ్య. భర్త జవాబుతో తెల్లబోయిన వైదేహి మొహంచూసి చిన్నగా నవ్వి "నాకొకటి తెలిస్తేగా నీకు చెప్పడానికి" అన్నాడు.

ఉత్తరం వచ్చినప్పటి నుంచి అన్య మనస్కంగానే గడిపారా ఇద్దరు. సాయంకాలం వాలుకుర్చీలో నడుంవాల్చి అదే ఆలోచనల్లో ఉన్న సీతారామయ్యకి చటుక్కున సందేహం కలిగింది. ఒకవేళ ప్రదీప్ తానిచ్చినదాన్ని చూశాడా? దానిని ఎప్పుడు చూడాలో తాను స్పష్టంగా చెప్పాడుగా? ఒకవేళ చూసినా, వీడు ఇండియాకి తిరిగి వచ్చేయడానికీ దానికీ ఏమన్నా సంబంధం ఉందా? ఎటూ తేల్చుకోలేకపోతున్నాడాయన. దానిని ప్రదీప్‌కి అందజేసిన రోజు జ్ఞాపకం వచ్చిందాయనకు. ఆరోజు...

రెండేళ్ళక్రితం తల్లిదండ్రులను చూడటానికి కాలిఫోర్నియా నుండి భార్యా పిల్లలతో వచ్చాడు ప్రదీప్. నెలరోజులు సరదాగా గడిచిపోయాయి. మరుసటిరోజే తిరుగుప్రయాణం. వైదేహి కోడలినీ పిల్లలనూ తీసుకుని తెలిసినవారింటికి వెళ్ళింది. ఇంట్లో తండ్రీకొడుకులు మాత్రమే ఉన్నారు.

"బాబూ... దీపూ!" గదిలో బ్యాగ్ సర్దుకుంటున్న ప్రదీప్ తలెత్తిచూశాడు. ఎదురుగా తండ్రి.

"ఏమిటి నాన్నగారూ" అన్నాడు ప్రదీప్.

తన చేతిలోని ఒక ప్యాకెట్ కొడుకుకి అందిస్తూ "ఇది నీ దగ్గర భద్రంగా ఉంచు" అన్నాడు సీతారామయ్య.

"ఏమిటిది?" ఆశ్చర్యంగా అడిగాడు ప్రదీప్.

"అది ఇప్పుడు చెప్పను. దీన్ని నేనూ మీ అమ్మా మరణించిన తర్వాతే తెరిచి చూడాలి. మరణించిన వెంటనే చూడాలని రూలేం లేదు. 'మేము లేము' అని తెలిసిన తర్వాత మాత్రమే ఎప్పుడన్నా చూడాలని అనిపిస్తే చూడు. అప్పటివరకూ దీన్ని ఓపెన్ చేయకు" అన్నాడు సీతారామయ్య. కొడుకు మరోమాట మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా గదిలోనుండి ఇవతలకి వచ్చేశాడు.

కొడుకు 'ఆ ప్యాకెట్‌నుగాని తెరిచి చూశాడా?' అన్న సందేహమే ఇప్పుడు సీతారామయ్యకి వచ్చింది. ఆయనకి వచ్చిన సందేహం యధార్థమే... జరిగింది అదే.

ప్రదీప్‌ని గత కొద్దికాలంనుండి ఏదో తెలియని అసంతృప్తి వెంటాడుతోంది. స్వంత ఇల్లు, కారు, బ్యాంక్ బ్యాలన్స్... జీవితంలో కోరుకున్నవి అన్నీ సాధించినా, వాటి తాలూకు ఆనందం మనసుని తాకడంలేదు. ఇవేవీకావు, ఇంకా... ఇంకా... ఏదో కావాలని ఆరాటం... ఏమిటది? ఏసీ గదిలో భార్యాపిల్లలు ఒళ్ళెరగకుండా నిద్రపోతున్నా, తనకిమాత్రం కంటిమీద కునుకురాక నిద్రలేమితో బాధపడేవాడు. దాని ప్రభావం ఉద్యోగంమీద పడుతోంది. అసలు తన అసంతృప్తికి కారణం ఏమిటో తెలిస్తే కదా, పరిష్కారం గురించి ఆలోచించడానికి.

చిన్నప్పటినుండి ప్రదీప్ చదువులో ఫస్ట్. ఇంటర్‌లో ర్యాంక్ వచ్చాక తనకిష్టమైన కంప్యూటర్ ఇంజినీరింగ్ చేయాలని ఎంతో ఉబలాటపడ్డాడు. స్కూల్ టీచరైన తండ్రి తనకంత శక్తిలేదంటే అతి కష్టంమీద ఒప్పించి, తరతరాలనుండి వస్తున్న ఇంటిని తనఖా పెట్టించి ఇంజినీరింగ్ కోర్సులో చేరాడు. అన్ని సరదాలు చంపుకుని పుస్తకాలకే అంకితమైపోయాడు. ఇంజినీరింగ్‌లో కూడా ర్యాంక్ రావడం... అతడి మరో చిరకాలవాంఛ- అమెరికాలో ఉద్యోగం... అన్నీ చకచకా జరిగిపోయాయి. తనఖా పెట్టించిన ఇంటిని విడిపించి, తన చదువుకోసం చేసిన అప్పులన్నీ తీర్చాడు. అంచెలంచెలుగా ఎదిగి మంచి పొజిషన్‌లోకి వచ్చాడు. ఆరంకెల జీతాన్ని తొలిసారిగా అందుకున్నప్పుడు ఎవరెస్ట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించినంత ఫీలింగ్... తనని ప్రాణాధికంగా ప్రేమించే భార్య మంజుల... ముత్యాల్లాంటి ఇద్దరు పిల్లలు- రమ్య, సిద్ధార్థ... భార్యాభర్తలిద్దరి ఆర్జన... 'జీవితంలో అనుకున్నవన్నీ సాధించాను. నాకింక లోటేమీలేదు' అని భావించిన ప్రదీప్‌లో అసంతృప్తి అదృశ్యరూపంలో వెన్నాడటం మొదలయింది...పూజ్యులైన అమ్మానాన్నలకు ప్రదీప్ నమస్కరించి వ్రాయునది. ఉభయకుశలోపరి. నాకు హైదరాబాద్‌లో ఉద్యోగం దొరికింది. నేనూ మీ కోడలూ ఇక్కడి ఉద్యోగాలకు రాజీనామా చేశాం. ఈ నెలాఖరులోగా ఇండియాకు తిరిగి వచ్చేస్తున్నాం. మిగిలిన వివరాలు వచ్చాక మాట్లాడుకుందాం.

**ఇట్లు .... మీ కుమారుడు ..ప్రదీప్**

# వివక్షకు, అణచివేతపై ఆమె ధిక్కారం

తీర్చిదిద్దిన ఘనత ఆమెది.

పదిహేడేళ్ళ బాలికగా లేమా బోవీ మోన్రోవియాలో అడుగుపెట్టారు. అప్పటికే అక్కడ మొదటి లైబీరియా అంతఃకలహం పతాకస్థాయిలో ఉంది. చిన్నప్పటినుంచి యుద్ధం మధ్య పెరిగిన ఆమెకు ఆ యుద్ధానికి విరుగుడు తల్లుల పోరాటమేనని మోన్రోవియాలో అడుగుపెట్టిన తొలి క్షణంలోనే అర్థమైంది. టేలర్ సైన్యంలో పనిచేసిన బాలసైనికులకు మానసిక చికిత్స అందించే కౌన్సిలర్‌గా ఆమె తన సేవలను అందించింది. విమెన్ ఇన్ పీస్ బిల్డింగ్ నెట్‌వర్క్‌లో చేరి, లైబీరియాలోని క్రైస్తవ, ముస్లిం మహిళల్ని సంఘటితపరిచింది. ఘనాలో శాంతి చర్చలు జరిగిన సందర్భంగా అధ్యక్షుడు టేలర్ మీద ఒత్తిడి తెచ్చేందుకు ఆమె లైబీరియా మహిళల్ని ఘనాకి తీసుకువెళ్ళింది. లేమాని ఎన్నో ప్రజాసంస్థలు పలు అవార్డులతో సత్కరించాయి. 'జాన్ ఎఫ్ కెన్నడీ ప్రొఫైల్ ఇన్ కరేజ్' అవార్డు, 'గ్రబర్ ఉమెన్స్ రైట్స్ ప్రైజ్' అలాంటి వాటిలో కొన్ని మాత్రమే. 'విమెన్, పీస్ అండ్ సెక్యూరిటీ నెట్‌వర్క్ ఆఫ్రికా'కు ఆమె ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. లైబీరియాలో ద్వితీయ అంతఃకలహాలకు 2003లో తెరదించి, ఎలెన్ జాన్సన్ సర్లీఫ్‌ను అధ్యక్షురాలిగా చేయడానికి దోహదం చేసిన పరిణామాలకు లేమా బోవీ (30) కారకురాలు. 'సమాజంలో ఏ మార్పు రావాలన్నా అది తల్లుల ద్వారానే సాధ్యమన్నది' ఆమె ప్రగాఢ విశ్వాసం.

శృంఖలాలకు చెల్లుచీటీ

'ఒక ముస్లిం మహిళగా మీ పోరాటంలో మీరు ఎంతటి కఠిన పరీక్షల్ని ఎదుర్కొన్నారో, ఎన్ని కష్టనష్టాల్ని అనుభవించారో నేను అర్థం చేసుకోగలను, అనితరసాధ్యమైన మీ పోరాట పటిమను నేను అభినందిస్తున్నాను. వివక్షకు, అణచివేతకు గురవుతున్న కోట్లాది ముస్లిం మహిళలకు మీ విజయం ఒక ఆశావహమైన హామీనిస్తోంది.' అంటూ యెమెన్ మానవ హక్కు లు, మహిళా హక్కుల నేత తవక్కుల్ కర్మన్‌ను షిరన్ ఎబదీ (2003 నాటి నోబెల్ శాంతి బహుమతి గ్రహీత) అభినందించారు. దేశంలోని ప్రజాస్వామిక శక్తులపై యెమెన్ అధ్యక్షుడు అలీ అబ్దుల్లా సలేహ్ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండను ఎదిరించి పోరాడుతున్న కర్మన్ (32) నోబెల్ బహుమతి గ్రహీతల్లో అతిపిన్న వయస్కురాలు.



యెమెన్ రాజధాని నగరం 'సనా'లోని 'ఫ్రీడమ్ స్క్వేర్' దగ్గర ప్రతి మంగళవారం మానవహక్కుల ఉద్యమకారులతో కర్మన్ ధర్నాల్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. ప్రజాపోరాటాలు, ప్రజల భాగస్వామ్యం లేని శాంతియుత ఉద్యమాలన్నీ డొల్లకబుర్లేనంటారు ఆమె. ప్రజల భాగస్వామ్యంతో కూడిన శాంతియుత నిరసన ప్రదర్శనలే కర్మన్ ఆయుధం. యెమెన్‌లో మానవహక్కులకు ప్రతీఘాతుకంగా మారిన నిరంకుశ సలేహ్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే కర్మన్ లక్ష్యం. ఈ మంగళవారపు ధర్నాలు 2007 నుంచి క్రమం తప్పకుండా నడుస్తున్నాయి. యెమెన్ సమాజంలో మహిళలు బహిరంగంగా ప్రజాసమస్యలపై పోరాడడం చాలా అరుదైన విషయం. 'యెమెన్‌లో ప్రజలు సంపూర్ణ స్వేచ్ఛను పొందేదాకా మా పోరాటం ఆగదు' అని అంటారామె. వాక్స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యాల విలువ తెలిసిన కర్మన్ 2005లో 'విమెన్ జర్నలిస్ట్స్ వితవుట్ చైన్స్' అనే స్వచ్ఛంద సంస్థని స్థాపించారు. 'మహిళా సమస్యల్ని విశదీకరిస్తూ విద్యని, సంస్కృతిని, సమాజాభివృద్ధిని ప్రజల ముందుకు తీసుకువెళ్ళే క్రమంలో మేము అన్ని రకాలైన ప్రసార మాధ్యమాల్ని వినియోగిస్తున్నాం. ఫోన్‌కాల్స్, ఉత్తరాలు, ఇంకా అనేకానేక మార్గాల్లో నాకు నిత్యం బెదిరింపులు వస్తుంటాయి. అరెస్టు చేస్తామని, చంపుతామని బెదిరిస్తుంటారు. భావప్రకటనా స్వేచ్ఛని హరించడమన్నది ఏ ఇతర హింసకన్నా తక్కువేమీ కాదు. అందుకే నేను రాజీ పడను' అంటారు కర్మన్. జర్నలిస్టులు, మీడియా హక్కుల కోసం పోరాడే నిమిత్తం విమెన్ జర్నలిస్ట్స్ వితవుట్ చైన్స్ ప్రారంభమైనప్పటికీ, అది క్రమేణా ప్రజాహక్కులు, మానవహక్కుల పోరాటానికి కూడా విస్తరించింది. ప్రభుత్వంతో ముఖ్యంగా, సమాచార మంత్రిత్వశాఖతో కర్మన్ గట్టిపోరాటమే చేస్తున్నారు. ఇటీవలే ఆ ప్రభుత్వం మీడియా హక్కుల్ని కాలరాస్తూ ఒక కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. పాత్రికేయుల్ని నేరస్తుల్ని చేసి, విచారించడానికే ప్రత్యేకంగా యెమెన్ ప్రభుత్వం ఒక కోర్టును నెలకొల్పిందంటే అక్కడి పరిస్థితిని సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఒక పత్రికను స్థాపించాలన్నా, ఛానెల్‌ను ప్రారంభించాలన్నా కొత్త చట్టాల ప్రకారం లక్ష డాలర్లకు పైగానే రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. ఇతరులెవ్వరూ నోరెత్తకుండా చేయడానికే ప్రభుత్వం ఇటువంటి పన్నాగాలకు పాల్పడుతోందని కర్మన్ ఆరోపిస్తున్నారు.

ఎన్నో సందర్భాల్లో కర్మన్ మరణాన్ని తృటిలో తప్పించుకున్నారు. ఇస్లా ప్రతిపక్ష పార్టీకి చెందిన సురా కౌన్సిల్‌లో కేవలం 13 మంది మహిళలు మాత్రమే సభ్యులుగా ఉన్నారు. వారిలో కర్మన్ కూడా ఒకరు. తనపై జరిగిన హత్యాయత్నాల్ని పార్టీ సహచరుల సహాయంతో తిప్పికొట్టారు కర్మన్. యెమెన్‌లో మహిళలు ఆపాదమస్తకం బురఖా కప్పుకుని కనిపిస్తారు. ప్రజాఉద్యమాల్లో పాల్గొనే ఒక మహిళకు అది చాలా ప్రతిబంధకంగా ఉంటుందని భావించిన కర్మన్ కేవలం తల మీద స్కార్ఫ్‌ని మాత్రమే కప్పుకోవడం మొదలుపెట్టారు. యెమెన్ సంప్రదాయవాదులకు ఇది కంటగింపుగా మారింది. ముగ్గురు పిల్లల తల్లి అయిన కర్మన్ ఒక జర్నలిస్టు మాత్రమే కాదు యెమెన్‌లో విప్లవ వృక్షానికి తల్లివేరు వంటి వ్యక్తి. 'నువ్వొక నిరసన ప్రదర్శనలో పాల్గొంటున్నావంటే నువ్వు ఇదివరకు చూడని మహాద్భుతాన్ని చూడబోతున్నావన్న మాట. పాటలతో, నినాదాలతో వందలాది మహిళలు గుడారాల్లో కంటిమీద రెప్ప వాల్చకుండా కొత్త జీవితం కోసం పోరాడుతున్నారు. ఇది రాజకీయ ఉద్యమం కాదు, ఇదొక సామాజిక ఉద్యమం' అంటారు కర్మన్. సలేహ్ ప్రభుత్వాన్ని గద్దె దించి, అరబ్ జాతుల భావిచరిత్రలో ఇక నిరంకుశత్వానికి చరమగీతం పాడాలన్న కర్మన్ ఆశయం నెరవేరాలని ఆశిద్దాం.

'శాంతి స్థాపన కోసం నువ్వెంత చెమటను చిందిస్తావో, యుద్ధంలో నువ్వంత తక్కువ రక్తపాతాన్ని చూస్తావు' అన్న చైనీస్ సామెతను కార్యాచరణలోకి అనువదిస్తున్న ఈ ముగ్గురు శాంతియోధుల అవిశ్రాంత పోరాటం గమ్యం వైపుగా విజయపథంలో పయనించాలని కోరుకుంటూ..

**- పసుపులేటి గీత**

# ప్రమాదం జరిగిన గని అధికారులపై చర్యలు తీసుకోవాలి!

**మంచిర్యాల / జనం సాక్షి :**

జీడీకే 2గనిలో శనివారం రెండవ షిఫ్ట్ లో పై కప్పు కూలి 3సిమ్ 30వ లేవల్‌లో సంపత్ శంకర్ నోయల్ మరో ముగ్గురు కార్మికులకు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం పొంచి ఉందని కార్మికులు చెప్పినప్పటికీ నేను ఉన్నా ఏమి కాదు అని కార్మికులపై పని ఒత్తిడి చేసి ప్రమాదానికి కారణమైన షిఫ్ట్ ఇంచార్జి మరియు మైన్ మేనేజర్ పని ఒత్తిడి అధికారుల నిర్లక్ష్యంగా జరిగిన ప్రమాదంగా. గుర్తించి షిఫ్ట్ ఇంచార్జి అండర్ మేనేజర్ గని మేనేజర్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి డిమాండ్ చేశారు సింగరేణిలో నిత్యం కార్మికుల ప్రాణాలతో చలగాటమాడుతూ రక్షణ చర్యలు పాటించకుండా రక్షణ సూత్రాలు గోడలకు పరిమితం చేస్తూ సింగరేణి యాజమాన్యం కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతుంది ఈ విధానం సింగరేణి యాజమాన్యానికి మంచిది కాదని భావిస్తున్నాం ఉత్పత్తిలో మామేకమైన కార్మిక వర్గాన్ని కార్మిక వర్గానికి సంబంధించిన సేఫ్టీ ప్రికాషన్స్ చూడాల్సిన అధికార



యంత్రాంగం తుతుమంత్రంగా విధులు నిర్వహిస్తూ మేనేజర్ తిరుపతి తన విధులను దుర్వినియోగం చేస్తున్నాడని ఈ ప్రమాదం వలన తెలుస్తుంది కాబట్టి వెంటనే గని అధికారిపైచర్యలు తీసుకుని కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆర్జి రీజియన్ అధ్యక్షులు వెంగళ కనకయ్య ఉపాధ్యక్షులు మీర్జా ఫయాజ్ బేగ్,పోగుల శేఖర్ హాస్పటల్లో సందర్శించడం జరిగింది

# వానలు కురవాలి.. పంటలు పండాలి




- కట్ట మైసమ్మ ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి
- ఆదర్శనగర్ పాతకుంటరోడ్డు సమస్యను పరిష్కరించేందుకు కృషి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జులై 28 (జనంసాక్షి) :** శ్రీ కట్ట మైసమ్మ ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.ఆదివారం తాండూరు పట్టణం ఆదర్శనగర్ పాతకుంటలో కొలువు దీరిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వర్త్య విటల్ నాయక్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా బోనాల కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తి శ్రద్ధలతో మహిళలు బోనమెత్తి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో కోలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యనిమనోహర్ రెడ్డిమాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

**ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు**

ఆదర్శనగర్ పాత కుంటలో కొలువుదీరిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా ఆర్ బి ఓ ఎల్ సి ఈ ఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న మరియు కౌన్సిలర్లతో అమ్మవారి దర్శనం మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ నిరజబాల్ రెడ్డి,విజయదేవి ,సాహుశ్రీలత ,కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, మనపూరం రాము, నాయకలతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులను దృష్టిలో ఉంచుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, సాయి పూర్ నర్సింలు, రాజనీ, ఆలయ కమిటీ సభ్యులు ఆలంపల్లి ప్రకాష్, వేణుగోపాల్, అంజిలయ్య, సుధాకర్, ఎస్.సుధాకర్, టి.రాములు, నరేష్, వి.నరేష్, కృష్ణ, నర్సింలు, రమేష్, రాజేష్, నాగప్ప, గుండు, గోపాల్, పాఠయ్య, వెంకటప్ప, నవీన్, కమిటీ సభ్యులు గోట్లపల్లి, మల్లప్ప పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నియంత్రణకు నాలా పూడికతీత

**హైదరాబాద్, జూలై 28 :** నగరంలో నాలాలో ఫ్లోటింగ్ మెటీరియల్ వల్ల నిలిచిన నీరు లోతట్టు ప్రాంతాల కు వెళ్లకుండా నియంత్రణకు పూడికతీత జీహెచ్ఎంసి ప్రతి ఏటా నిర్వహిస్తున్నది.పూడికతీత (డి-సిల్టింగ్) నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నది.ముఖ్యంగా వర్ష కాలంలో ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ప్రీ మాన్సూన్, మాన్సూన్ సందర్భంగా, పోస్ట్ మాన్సూన్‌లో చేపట్టిన చర్యల్లో భాగంగా డి-సిల్టింగ్ ప్రక్రియతో పాటు వర్షం వలన దెబ్బతిన్న పనులు పునరుద్ధరణ చర్యలు జిహెచ్ఎంసి చేపడుతుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 56.38 కోట్ల అంచనా వ్యయంతో 201 పనులు 919 కిలోమీటర్ల వరద కాలువను 952.69 కిలోమీటర్ల పూడికతీత చేపట్టాలని లక్ష్యంగా నిర్ణయించింది. వేసిన మట్టి ఆధారంగా ఏజెన్సీకి బిల్లులు చెల్లిస్తారు. రోజు వారి పూడికతీత ను జిహెచ్ఎంసి యాప్ లో నమోదు చేస్తారు. ఈ నేపథ్యంలో సంబంధిత కార్పొరేటర్ తో పాటుగా కనీసం నాలాకు దగ్గరలో ఉన్న ఇంటి యజమానులు 5 గురు ధృవీకరించాలి. స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు సమక్షంలో పూడికతీత జిహెచ్ఎంసిలో కొనసాగుతున్నదని చెప్పవచ్చు..







# పోచంపల్లికి పోయేదెట్లా?

- నిత్యం పర్యటకుల సందడి..
- మరి పోచంపల్లికి సిటీ సబర్బన్ బస్సుల రాకటెప్పుడు.?

**భూదాన్ పోచంపల్లి, (జనం సాక్షి):**

ప్రపంచ ఉత్తమ పర్యటక గ్రామంగా గుర్తింపు వచ్చిన భూదాన్ పోచంపల్లికి ప్రపంచ నలుమూలల నుండి పర్యటకులు వస్తున్నందున, హైదరాబాద్ సిటీలోని అన్ని రూట్ల నుండి సిటీ సబర్బన్ బస్సుల సౌకర్యం పోచంపల్లి వరకు కల్పించాలని స్థానికులు కొరుతున్నారు. ప్రస్తుతం ఉన్న మఫిషిల్, డిస్ట్రిక్ట్ బస్సుల సర్వీసులను సిటీ సబర్బన్ చెయ్యాలని గతంలోను అనేక సార్లు స్థానికులు ఆర్టీసీ దృష్టికి తీసుకెళ్లిన సబర్బన్ బస్సులు వెయ్యలేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ప్రతి రోజు వేలాది మంది విద్యార్థులు, చిన్న చిన్న వ్యాపారస్తులు, ఉద్యోగులు హైదరాబాద్ సిటీపైనే ఆధారపడి బ్రతుకుతున్నారు.

**ప్రస్తుతం కొత్తగూడెం వరకే పరిమితమైన సిటీ సబర్బన్ బస్సులు..**

నిత్యం రాకపోకలతో బిజీగా ఉండే భూదాన్ పోచంపల్లికి, కొత్తగూడెం వరకే పరిమితమైన సిటీ సబర్బన్ బస్సులను, కేవలం కొత్తగూడెం నుండి 11 కిలోమీటర్ల దూరంలో ఉన్న భూదాన్ పోచంపల్లి వరకు నడపాలని, హైదరాబాద్ నుండి వచ్చే పర్యాటకులు సులభంగా భూదాన్ పోచంపల్లికి చేరుకోవచ్చని స్థానికులు కోరుతున్నారు.

**ప్రభుత్వం వెంటనే భూదాన్ పోచంపల్లికి సిటీ సబర్బన్ బస్సుల సౌకర్యం కల్పించాలి..**

తద్వారా హైదరాబాద్ పర్యాటకుల సందడి పెరగడంతో చేనేత వస్త్రాలు కొనుగోలు మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రభుత్వం వెంటనే సిటీ సబర్బన్ బస్సుల సౌకర్యం కల్పించాలని, పెరుగుతున్న రద్దీ దృశ్య బస్సులు కుడా పెంచాలని విద్యార్థులు, చిన్న చిన్న వ్యాపారస్తులు మరియు ఉద్యోగులు సిటీకి వెళ్లడం ఇబ్బందిగా మారుతుందని, ఈ రూట్లో సిటీ సబర్బన్ బస్సులు నడపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**నేను గత ఐదు సంవత్సరాల నుండి జీవనోపాధి కోసం భూదాన్ పోచంపల్లి నుండి హైటెక్ సిటీకి వెళ్లి జాబ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. భూదాన్ పోచంపల్లి నుండి హైదరాబాద్‌కి సరైన బస్సు సౌకర్యాలు లేక చాలా ఇబ్బందికి గురవుతున్నాం. వెంటనే ప్రభుత్వము స్పందించి భూదాన్ పోచంపల్లికి బస్సులు పెంచి, సిటీ సబర్బన్ బస్సులు ఏర్పాటు చేసినట్లయితే నాలాంటి జీవనోపాధి కోసం వెళ్లే కార్మికులకే గాని, విద్యార్థులకు గాని మరియు మహిళలకు గాని చాలా సౌకర్యంగా ఉంటుంది. కావున నాయకులు, ప్రభుత్వం స్పందించి పోచంపల్లికి సిటీ సబర్బన్ రప్పించాల్సిందిగా కోరుతున్నాను.**



**- నాగ శ్రీనివాసులు**
**భూదాన్ పోచంపల్లి వాస్తవ్యులు**



హైదరాబాద్‌కి అతి చేరువలో ఉన్న.. ప్రపంచంలోనే పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందినటువంటి భూదాన్ పోచంపల్లికి సబర్బన్ బస్సులు ఏర్పాటు చెయ్యాలి. ఈ ప్రాంతం చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి. నిత్యం పర్యాటకులతో రద్దీగా ఉండే పోచం పల్లికి పదకొండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తగూడెం వరకు సిటీ సబర్బన్ బస్సులు వస్తూ ఉంటాయి. అక్కడి నుండి పదకొండు కిలోమీటర్లు దూరంలో ఉన్న భూదాన్ పోచంపల్లికి సబర్బన్ బస్సులు వస్తే బాగుంటుంది.



**- చింతకింది కిరణ్**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు,**
**తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం**

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**భాగ్యలక్ష్మి అమ్మ వారి బోనాలకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబం**

**నలగొండ బ్యూరో, జులై 27, (జనంసాక్షి)** చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మ బోనాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రోడ్డు భవనాలు సినిమా ట్రోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి అధికారికంగా పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం విలేకరులతో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు. కరోనా వంటి మహమ్మరులు రాకుండా అమ్మవారు ప్రజలందరిని కాపాడలని కోరుకోవడం జరిగిందని చెప్పారు.గత సంవత్సరం వర్షాలు లేక రైతులంతా ఇబ్బంది పడ్డారు, ఈసారి అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు పడి,పాడి పంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేమంతా హైదరాబాద్ అభివృద్ధి పై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతున్నాం. అఖిలపక్ష నిర్ణయానికి అనుగుణంగా పాత డెజైన్ తో కొత్త ఉస్మానియా దవాఖాన నిర్మిస్తాంమన్నారు. కొత్తగా హైకోర్టు భవనాన్ని నిర్మిస్తామన్నారు.



హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాల ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న మూసి నదిని ప్రక్షాళన చేస్తున్నామన్నారు.అక్కడ టూరిస్ట్ స్పాట్స్ అభివృద్ధి చేసి హైదరాబాద్ అభివృద్ధిని కొత్తపుంతలు తొక్కించాలని ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు.పాత బస్తీ స్థితిగతులను మార్చేందుకు మెట్రోను విస్తరింప చేస్తాం.హైదరాబాద్ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో10 వేల కోట్ల నిధులు కేటాయించామన్నారు.దేవాలయం దగ్గరరాజకీయాలు మాట్లాడటం భావ్యం కాదని మంత్రి అన్నారు.మేడిగడ్డ కుంగినప్పుడు అధికారంలో ఉన్నది కేటీఆరేనని,అయినా కుట్రలు చేస్తే డ్యామ్ లోపలికి ఎలా కుంగుతుందని ప్రశ్నించారు.పోటీ చేసిన సగం సీట్లలో డిపాజిట్లు రానీ ఆ పార్టీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని చెప్పారు.



# 600 పడకల ఆసుపత్రికి గ్రీన్ సిగ్నల్

**జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

- ఆసుపత్రి ఆవరణ మొత్తం కలియతిరిగి పరిశీలించిన మంత్రి
- వైద్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**ఖమ్మం ,జూలై 28(జనంసాక్షి)** జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి 6 వందల పడకల ఆస్పత్రిగా ఏర్పాట్లు చేయనున్నట్లు, ప్రస్తుతం 450 పడకలే ఉన్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. ఆసుపత్రి లోపల, ఆవరణ అంతయు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండి, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులతో మర్యాదగా మెలగాలన్నారు. ఆసుపత్రి లో వైద్యులు, సిబ్బందిని నియమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టారని, ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చూస్తామని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో అవుట్ పేషంట్, ఇన్ పేషంట్, అందిస్తున్న సౌకర్యాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు కేంద్రం ఎదురుగా డ్రైనేజి వ్యవస్థను సరిదిద్దాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. వారంలో పారిశుద్ధ్యం పూర్తిగా మెరుగు పర్చాలని, ఆసుపత్రి లోపల, ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. వైద్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్టు, కోట్లాది నిధులతో ఆసుపత్రుల్లో అన్నిరకాల సౌకర్యాలు కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు, ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాధ్యతగా పని చేస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం

**జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూలై (28) జనం సాక్షి :** అధికారులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని, ప్రభుత్వ సేవలపట్ల ప్రజల్లో విశ్వాసం కలుగుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్బులో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పిచైర్ పర్సన్ కె చంద్రశేఖర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు సమిష్టిగా కృషిచేయాల్సిన భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఉద్బోధించారు. వైద్య ,ఆరోగ్య వ్యవసాయ , మున్సిపల్, గ్రామ పంచాయతి శాఖల పారిశుద్ధ్య విభాగాలు, అటవీశాఖలు కీలకమైనవని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చడం ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీటి అవసరాలు తీరతాయనే భావనతో పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసికెళ్ళానని, ఈ విషయంలో వెనక్కుతగ్గేదిలేదని స్పష్టం చేశారు.సీజనల్ వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమతంగా ఉండాలని, పోడు భూముల విషయంలో అటవీశాఖ సంయమనం పాటించాల్సి అవసరం ఉందని వివరించారు. మున్సిపల్, జిపి శాఖలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం పాలక మండలి సభ్యులు కూనంనేని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఇల్లందు , వైరా మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య రాములు నాయక్, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

- పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి..

**ఖమ్మం కూసుమంచి జూలై 28 (జనంసాక్షి)** కూసుమంచి మండలంలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపనలు చేశారు. పాలేరులో రూ. 15.00 లక్షల అంచనా వ్యయంతో 3 సైడ్ కాల్వల నిర్మాణం, రూ. 180.00 లక్షల అంచనా వ్యయంతో తుర్కగూడెం గ్రామంలో తుర్కగూడెం నుండి చింతలతాండ వరకు బిటి రోడ్ నిర్మాణం, రూ. 108.00 లక్షల అంచనా వ్యయంతో కిష్టాపురం గ్రామంలో తుర్కగూడెం నుండి కిష్టాపురం వరకు బిటి రోడ్ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పనులను చేపట్టి, అగ్రిమెంట్ ప్రకారం సమయంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతాప్రమాణా లతో పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు రోజువారి పనుల పర్యవేక్షణ చేయా లన్నారు. రహదారి పనుల్లో గృహాలు ఉన్న చోట డ్రైన్ల పనులు పూర్తి చేయాలన్నారు. తుర్కగూడెం కూసుమంచి మార్గ మధ్యలో రైతులు, వ్యవసాయ కూలీలతో మంత్రి ముచ్చటించారు. వారి యోగక్షేమాలు తెలుసుకొని, వ్యవసాయ పనుల గురించి అడిగి తెలు సుకున్నారు. విత్తనాల, ఎరువుల లభ్యత, వ్యవసాయ అధికారులు సలహాలు ఇస్తున్నది, క్షేత్ర పర్యటనలు చేస్తున్నది అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతుండటంతో రైతులు ఆనందంగా వున్నారు. అనంతరం మంత్రి, కూసుమంచి మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 37 మంది లబ్ధిదారులకు రూ. 8 లక్షల 16 వేల 500 విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ్ చందర్, కూసుమంచి తహసీల్దార్ సురేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించాలి

**ఎస్ఎల్‌బిసి సొరంగం పూర్తికి, మూసీ ఆధునీకరణకు తగిన నిధులు కేటాయించాలి**

**సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించిన సిపిఎం ప్రతినిధిబృందం**



**నల్లగొండ బ్యూరో,జులై 27,(జనం సాక్షి):** పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగంగా డిండి ఎత్తిపోతల పథకంను నిర్మాణం చేసి క్షామ, ఫ్లోరిన్ పీడిత ప్రాంతాల్కెన మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల పరిధిలోని సుమారు 3.61వేల ఎకరాలకు సాగునీరందించేందుకు జి.వో.107, జూన్ 6,2015న విడుదల చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి,యస్. వీరయ్య,జి.నాగయ్య,సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి లతో కూడిన ప్రతినిధుల బృందంముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని ఆదివారం శాసనసభ ప్రాంగణంలో అందచేశారు.నల్లగొండ జిల్లాలోని దేవరకొండ, మునుగోడ్ నియోజకవర్గాల పరిధిలోని సుమారు 3.41వేల ఎకరాల ఆయకట్టును స్థిరికరించారని, దాని కింద కొన్ని నిధులు మంజూరు చేసి సింగరాజుపల్లి,గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టిరాంపల్లి, శివన్నగూడెం రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నాయని, కానీ గత ప్రభుత్వం డిపిఆర్‌ను ఆమోదించలేదని సిపిఎం బృందం ముఖ్యమంత్రి కి తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసం లేఖ రాయలేదని, దీంతో ఈప్రాజెక్టు విషయంలో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదని ముఖ్యమంత్రిని సిపిఎం ప్రతినిధిబృందం కోరింది.మీ ప్రభుత్వ హయాంలో వెంటనే డి పి ఆర్ ను ఆమోదించాలని తెలిపారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎదుల్లా రిజర్వాయర్ నుండి రోజుకు 0.5 టిఎంసి చొప్పున 60 రోజుల పాటు 30 టిఎంసిలు నీటిని తీసుకునే విధంగా డిపిఆర్‌ను అమోదించాలని, పర్యావరణ అనుమతుల గురించి ప్రభుత్వం వెంటనే లేఖ రాసి త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయుటకు తగిన నిధులు కేటాయించాలని కోరారు. పెండ్లిపాకల ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించ వలసిందిగా కోరుచున్నాము.1963లో 4.6 టిఎంసిల నీటి సామర్థ్యంతో మూసీ ప్రాజెక్టును నల్లగొండలో నిర్మించారని, కానీ దాంట్లో ఇసుక చేరడంతో క్రమంగా నీటి సామర్థ్యం తగ్గుతుందని చెప్పారు.మూసీ ఆయకట్టు పరిధిలోని కుడి,ఎడమ కాలువలు శిధిలము కావడం, షట్టర్లు లేకపోవడంతో ల్కెనింగ్ చేయకపోవడంతో చివరి ఆయకట్టుకు నీరు చేరటం లేదని చెప్పారు.మూసీలోకి వచ్చే నీరు కాలుష్యంతో ఉండటం వలన అవి తాగిన ప్రజలు,పశువులు మరియు చివరికి పండిరచిన పంటలలో కూడా కాలుష్యం చేరడం వలన అనారోగ్యానికి గురౌతున్నామని ప్రజల్లో ఆందోళన వున్నదని. కాలుష్య నివారణ చర్యలు చేపట్టడం,మూసీని ఆధునీకరించి సుందరీకరణ చేస్తే ఆది పర్యాటక కేంద్రంగా గుర్తించి అభివృద్ధి నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని సిపిఎం ప్రతినిధి బంద సభ్యులు తెలియజేశారు.

# ఆదివాసీ పండుగలను గుర్తించి సెలవులు ప్రకటించాలి

- టీఎస్ ఏటిఎఫ్ నాయకుల డిమాండ్
- మంత్రి సీతక్కకు వినతి పత్రం



**టేకులపల్లి, జూలై 28 (జనం సాక్షి):** ఆదివాసి గిరిజనుల పండుగలను ప్రభుత్వం గుర్తించాలని, సమ్మక్క సారలమ్మ జాతర, ప్రపంచ ఆదివాసి దినోత్సవం, కొమరం భీం వర్ధంతి పండుగలకు ప్రభుత్వం అధికారికంగా సెలవులు ప్రకటించాలని తెలంగాణ ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బాకుల రవి, ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాదులోని ప్రజాభావన్ లో ఆదివాసీ సంఘాలతో ఆదివాసీ సమస్యల పైన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డా.సీతక్క (అనసూయ) సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు అంశాలపై మంత్రితో చర్చించారు. 15వ షెడ్యూల్డు భూభాగంలోని మన్యం ప్రాంతాలలో అన్ని శాఖలలోని ఉద్యోగ ఉపాధ్యాయ నియామకాలను, పదోన్నతులు స్థానిక ఆదివాసులతో భర్తీ చేసేలా జీ ఓ నెంబర్ 3కి చట్టబద్ధత కల్పించాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖలో సూపర్ న్యుమరి పోస్టులలో పని చేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ పోస్టులలో సర్దుబాటు చేయాలి. సూపర్ న్యుమారి పోస్టులలో పని చేస్తున్న ఉపాధ్యాయు లకు కూడా పదోన్నతి కల్పించాలి. గిరిజన సంక్షేమ శాఖలో గ్రెడ్ 2 తెలుగు పండిట్, గ్రేడ్ 2హింది పండిడ్ మరియు పి ఈ టి పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్ గ్రేడ్ చేయాలని,పదోన్నతి కల్పించాలన్నారు. కన్వర్టట్ ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ పోస్టులను మంజూరి చేయాలని, మన్ననూర్ ఐ టి డి ఏ పరిధిలో చెంచుల కోసం మంజూరు చేయబడిన పోస్టులలో పనిచేస్తున్న చెంచు సి ఆర్ టి లను రెగ్యులర్ చేయాలని,2005 కి ముందు నుండి ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములను సాగు చేయకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని,పోడు భూములకు సంబంధించిన అనేక సమస్యలకు పరిష్కారం చూపాలని మంత్రిని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర కోశాధి కారి ఉండం నాగేందర్ రావు, రాష్ట్ర కార్యదర్శి కుంజ కృష్ణ, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్ రావు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో వీధి కుక్కల స్వైరవిహారం..

- భయాందోళనలో స్థానికులు
- విద్యార్థులను పాఠశాలకు పంపాలంటేనే జంకుతున్నా తల్లిదండ్రులు
- రాత్రి వేళ ఒంటరిగా బయటకు వెళ్ళాలంటే భయాం
- అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన..



**భూదాన్ పోచంపల్లి, జూలై 28(జనం సాక్షి):** భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. పలు వార్డుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలను చూసి స్థానికులు భయాం దోళన చెందుతున్నారు. ఈ మధ్యన చిన్నారులపై కుక్కల దాడులు పెరుగుతుందటంతో విద్యార్థులను పాఠశాలకు పంపాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారు. రాత్రి వేళ ఒంటరిగా బయటకు వెళ్ళాలంటే ప్రాణాలరచేతిలో పెట్టుకుని వెళ్ళాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. రాత్రి సమయంలో తమ పిల్లలు ట్యూషన్‌కు వెళ్ళి ఇంటికి వచ్చే వరకూ ఆందోళనగా ఉంటోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. కొన్ని నెలలుగా సమస్య తీవ్రంగా ఉందని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా కనీసం పట్టించుకోవడం లేదని అధికారులు కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# 30న రెండో విడత రుణమాఫీ..

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** రెండో విడత రుణమాఫీ సూర్యాపేట జిల్లాలోని సుమారు 70వేల మంది రైతులకు లక్ష నుంచి లక్షన్నర రూపాయల వరకు ఉన్న పంట రుణ మాఫీ చేయబడుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ కార్యాలయంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం అధికారికంగా ప్రారంభించి, అదే రోజున అర్హులైన రైతుల అకౌంట్ లలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం సూర్యాపేట జిల్లాలో కలెక్టరేట్ లో ఉదయం 11 గంటలకు లబ్ధి పొందిన రైతులతో పండగ వాతావరణంలో నిర్వహించబడుతుందని, ప్రజాప్రతినిధులు, లబ్ధి పొందిన రైతులు, అధికారులు, మీడియా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.







# రిలయన్స్‌కు భారీ నష్టం

- పుంజుకున్న ఇన్ఫీ ఎల్‌ఐసీల మార్కెట్

**ముంబయి, జూలై 28 (జనంసాక్షి) :** గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,85,186.51 కోట్లు పెరిగింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), ఇన్ఫోసిస్ భారీగా లబ్ధి పొందాయి. గతవారం బీఎస్ఈ బెంచ్ మార్క్ సెన్సెక్స్ 728.07 (0.90 శాతం) లబ్ధితో ముగిసింది. ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.44,907.49 కోట్లు వృద్ధి చెంది రూ.7,46,602.73 కోట్లకు చేరుకున్నది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.36,665.92 కోట్లు పుంజుకుని రూ.7,80,062.35 కోట్ల వద్ద స్థిర పడింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.35,363.32 కోట్ల లబ్ధితో రూ.6,28,042.62 కోట్ల వద్ద ముగిసింది.

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.30,826.1 కోట్ల లబ్ధితో రూ.15,87,598.71 కోట్లకు చేరుకున్నది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.30,282.99 కోట్లు వృద్ధితో రూ.8,62,211.38 కోట్ల వద్ద నిలిచింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.8,140.69 కోట్ల లబ్ధితో రూ.12,30,842.03 కోట్ల వద్ద స్థిర పడింది.

మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,008.68 కోట్ల పతనంతో రూ.20,41,821.06 కోట్ల వద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.28,511.07 కోట్ల నష్టంతో రూ.8,50,020.53 కోట్లతో సరిపెట్టుకున్నది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.23,427.1 కోట్ల నష్టంతో రూ.7,70149.39 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.3,500.89 కోట్ల పతనంతో రూ.6,37,150.41 కోట్ల వద్ద నిలిచింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ టాప్ టెన్ సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నిలిచాయి.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 462 | ₹ 55 |
| వరంగల్ | ₹ 462 | ₹55 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్
₹69,000 (24 క్యారెట్లు) ₹ 63,250 (22 క్యారెట్లు)

చెన్నై
₹64,650 (22 క్యారెట్లు) ₹ 70,530 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹89,000

## రైతుల ఖాతాల్లో రూ.13,500 జమ!



న్యూఢిల్లీ, జూలై 28 (జనంసాక్షి) : రైతుల కోసం మోదీ సర్కార్ ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. ఆర్థికంగా రైతులు ఎదిగేందుకు పలు రకాల స్కీములను రూపొందిస్తూ వారికి ఆసరగా నిలుస్తోంది. ఇప్పటికే రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు కిసాన్ సమ్మాన్ నిధి యోజనను అమలు చేస్తోంది. కేంద్రంలోని మోదీ సర్కార్ రైతుల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతూ..అమలు చేస్తోంది. ఆర్థికంగా రైతులు ఎదిగేందుకు పలు రకాల పథకాలను రూపొందిస్తూ రైతన్నలకు ఆసరాగా నిలుస్తోంది. ఇప్పటికే రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజనను అమలు చేస్తూ వారికి ఆర్థిక సహాయం చేస్తోంది. ఈ ప్రతిష్టాత్మక పథకం కింది..భారత ప్రభుత్వం దేశంలోని పేద రైతులకు ప్రతి ఏటా రూ. 6,000 ఆర్థిక సహాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఆర్థిక సహాయం రూ. 6000వేలు ప్రతిఏటా 3 విడతల్లో రైతుల అకౌంట్లో జమ చేస్తోంది. ఒక్కోవిడత కింద డిబిటి ద్వారా డైరెక్టుగా రైతుల అకౌంట్లోనే రూ. 2వేలు జమచేస్తారు. ప్రతి వాయిదా నాలుగు నెలల వ్యవధిలో ఉంటుంది. ఇప్పటి వరకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన మొత్తం 17 వాయిదాలు రిలీజ్ అయ్యాయి. గత నెల జూన్ 18న వారణాసిలో జరిగిన కిసాన్ సమ్మాన్ సమ్మేళన్ లో ప్రధాని మోదీ ఈ పథకం 17వ విడత నిధులను రిలీజ్ చేశారు. 17వ విడత విడుదలై ఇప్పటికే నెల దాటింది. ఈ తరుణంలో ఇప్పుడు దేశవ్యాప్తంగా చాలా మంది రైతులు 18వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పలు నివేదికల ప్రకారం కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో పీఎం కిసాన్ 18వ విడత నిధులను రిలీజ్ చేయనున్నట్లు వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. అయితే దీనికి సంబంధించి ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటన వెలువడలేదు. ఇక ఒక కుటుంబంలోని రైతు భార్యభర్తలిద్దరికీ పీఎం కిసాన్ నిధి ప్రయోజానాలను పొందుతారా లేదా అనే ప్రశ్న చాలా మంది రైతుల్లో తలెత్తుతుంది. దీనిపై ప్రభుత్వం ఎలా ప్రకటన విడుదల చేస్తుందోనని ఎదురుచూస్తున్నారు. ఇటు తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ రైతు భరోసా కింది రూ. 15వేలు రైతుల అకౌంట్లో జమ చేయనుంది. ఈ వర్షాకాలం సీజన్ నుంచి దీనిని అమలు చేయనుంది ప్రభుత్వం. ఒక ఎకరానికి రూ. 7,500 చొప్పున రైతుల అకౌంట్లో జమ అవుతాయి.

## ఆగస్టు 2 నుంచి ఓలా ఎలక్ట్రిక్ ఐపీవో ప్రారంభం



**హైదరాబాద్, జూలై 28 (జనంసాక్షి) :** దేశీయ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ ఐపీవో ఆగస్టు 2, 2024న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరుచుకోనుంది. ఓలా ఎలక్ట్రిక్ తాజా ఇష్యూ ఆఫర్ ఫర్ సేల్ ప్రక్రియ ద్వారా సుమారు 5500 కోట్ల రూపాయలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ ఐపీవో ఆగస్టు 2, 2024న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరుచుకోనుంది. ఓలా ఎలక్ట్రిక్ తాజా ఇష్యూ ఆఫర్ ఫర్ సేల్ ప్రక్రియ ద్వారా సుమారు 5500 కోట్ల రూపాయలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా ఓలా ఎలక్ట్రిక్ తన ఐపీఓ కోసం యాంకర్ రౌండ్‌ను ఆగస్టు 1న ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు ఓలా ఎలక్ట్రిక్ ఐపీవో ఆగస్టు 2-6 తేదీల మధ్య రిటైల్ ఇన్వెస్టర్లు తమ బిడ్లను వేసేందుకు కోసం ఐపీవో తెరుచుకోనుంది. ఈవీ కంపెనీ ఐపీవో ఆగస్టు 9న స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్ అయ్యే చాన్స్ ఉంది.దీంతో ఐపీఓ ప్రారంభించిన తొలి భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన కంపెనీగా అవతరిస్తుంది.

ఓలా ఎలక్ట్రిక్ తాజా ఇష్యూ, ఓఎఫ్ఎస్ ద్వారా సుమారు 5500 కోట్ల రూపాయలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సాఫ్ట్‌బ్యాంక్-మద్దతుగల ఈవీ కంపెనీ ఐపీవో నుండి సుమారు 4.5 బిలియన్ డాలర్ల విలువను పొందే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.ఇది దాని మునుపటి ఫండింగ్ రౌండ్‌లో సుమారు 5.5 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్ కంటే 18 శాతం తక్కువ. ఎలక్ట్రిక్ ఈవీ సెగ్మెంట్‌లో, ఓలా ఈవీ తయారీ కంపెనీలైన ఏథర్ ఎనర్జీ, బజాజ్, టీవీఎస్ మోటార్ కంపెనీలతో పోటీ పడుతుంది.

ఓలా ఎలక్ట్రిక్ తన డీఆర్‌హెచ్‌పీని డిసెంబర్ 22, 2023న సెబీకి సమర్పించింది. జూన్ 20న, ఓలా ఎలక్ట్రిక్ ఐపీవో కోసం మార్కెట్ రెగ్యులేటర్ నుండి అనుమతి పొందింది.ఈ ఆమోదంతో,ఓలా ఎలక్ట్రిక్ లిస్టయిన మొదటి భారతీయ ఎలక్ట్రిక్ వాహన కంపెనీగా అవతరించడానికి మార్గం సులభమైంది.ఈ ఐపీవో లో 4.74 కోట్ల షేర్లను (3.48 శాతం వాటా) విక్రయించాలని అగర్వాల్ యోచిస్తున్నారు.ఇండస్ ట్రస్ట్, ఆల్పైన్ ఆపర్చునిటీస్ ఫండ్, డిఐజి ఇన్వెస్ట్‌మెంట్స్, ఇంటర్నెట్ ఫండ్-3 (టైగర్ గ్లోబల్),మాక్‌రిట్చీ ఇన్వెస్ట్‌మెంట్స్,మ్యాట్రిక్స్ పార్ట్‌నర్స్, సాఫ్ట్‌బ్యాంక్ విజన్ ఫండ్, ఆల్ఫా వేవ్ వెంచర్స్ ,టెక్నే ప్రైవేట్ వెంచర్స్ వాటాలను విక్రయించే ఇతర వాటాదారులుగా ఉన్నారు.

**ఓలా ఎలక్ట్రిక్ ఏం చేస్తుంది?**

ఓలా ఎలక్ట్రిక్ తమిళనాడులోని ఫ్యూచర్‌ఫ్యాక్టరీలో ఈవీలు ,బ్యాటరీ ప్యాక్‌లు,మోటార్లు ,వాహన ఫ్రేమ్‌ల వంటి కీలక భాగాలను తయారు చేస్తుంది. 10 మిలియన్ యూనిట్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహనాల ప్లాంట్‌గా ఫ్యాక్టరీని విస్తరిస్తున్నారు. కంపెనీ తమిళనాడులో లిథియం-అయాన్ బ్యాటరీల తయారీకి గిగాఫ్యాక్టరీని ఏర్పాటు చేసింది, దీని ప్రారంభ సామర్థ్యం గంటకు 5 జీడబ్ల్యు, తర్వాత దశలవారీగా ఈ సామర్థ్యాన్ని గంటకు 100 గిగావాట్లకు పెంచే యోచనలో ఉంది.




## హిప్పోపొటామస్ దాడి.. జూ కేర్‌టేకర్ మృతి



**రాంచీ, జూలై 28 (జనంసాక్షి) :** నీటి ఏనుగు లేదా నీటి గుర్రంగా పిలిచే హిప్పోపొటామస్ దాడి చేసింది. దీంతో తీవ్రంగా గాయపడిన సంరక్షకుడు మరణించాడు. ఈ నేపథ్యంలో ఆ జూలోని మిగతా కేర్‌టేకర్లు నిరసన వ్యక్తం చేశారు. జార?ండ్ రాజధానిలో ఈ సంఘటన జరిగింది. రాంచీలోని భగవాన్ బిర్సా బయోలాజికల్ పార్క్‌లో ఒక హిప్పోపొటామస్ ఇటీవల ఒక పిల్లకు జన్మనిచ్చింది. శుక్రవారం 54 ఏళ్ల జంతు సంరక్షకుడు సంతోష్ కుమార్ మహతో ఆ ఎన్‌క్లోజర్‌లోకి వెళ్లాడు. పుట్టిన పిల్లను అక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలో తల్లి హిప్పోపొటామస్ అతడిపై దాడి చేసింది.

కాగా, తీవ్రంగా గాయపడిన జూ కేర్‌టేకర్ సంతోష్ కుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. జూ డైరెక్టర్ జబ్బర్ సింగ్ ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. విధుల్లో ఉండగా మరణించిన సంతోష్ కుటుంబానికి రూ. 20 లక్షల ఆర్థిక సహాయం అందించే ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపుతామని అన్నారు.

మరోవైపు నిబంధనల ప్రకారం అడవి జంతువుల దాడిలో మరణించిన వ్యక్తికి రూ. 4 లక్షల పరిహారం కూడా లభిస్తుందని జూ డైరెక్టర్ జబ్బర్ సింగ్ తెలిపారు. సంతోష్ ఆసుపత్రి ఖర్చులను జూ అథారిటీ భరిస్తుందని చెప్పారు. అలాగే అతడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు కూడా ప్రయత్నిస్తామని అన్నారు. కాగా, హిప్పోపొటామస్ దాడిలో జూ కేర్‌టేకర్ సంతోష్ కుమార్ మరణించడంపై మిగతా జూ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. జూ అథారిటీకి వ్యతిరేకంగా ప్రధాన గేటును మూసివేశారు. పర్మినెంట్, క్యాజువల్ సహా సుమారు 112 మంది సిబ్బంది ఆ జూలో పనిచేస్తున్నారు.

## కేంద్రమంత్రి కుమారస్వామి అస్వస్థత



**బెంగళూరు, జూలై 28 (జనంసాక్షి) :** కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఆదివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, పార్టీ నేతలు ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. బెంగళూరులోని గోల్డ్ ఫించ్ హోటల్‌లో బీజేపీ-జేడీఎస్ పాదయాత్రకు సంబంధించిన అంశంపై బెంగళూరులోని ఓ హోటల్ వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న సమయంలో కుమారస్వామి ముక్కు నుంచి రక్తం కారడం కనిపించింది. చొక్కాపై సైతం రక్తపు మరకలు కనిపించాయి. ఈ దృశ్యాలు మీడియాలో ప్రసారం కావడంతో జేఈఎస్ శ్రేణులు ఆందోళనకు గురయ్యాయి.

అయితే, కుమారస్వామి ముక్కు నుంచి రక్తం కారడానికి గల కారణాలు తెలియరాలేదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. బీజేపీ, జేడీఎస్ కూటమి సమన్వయ కమిటీ ఆదివారం సమావేశమైంది. ఈ సమావేశంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బెంగళూరు నుంచి మైసూర్ వరకు పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించారు. పాదయాత్రలో ఇటీవల వెలుగు చూసిన అవినీతి, కుంభకోణాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు పాదయాత్ర చేపట్టాలని భావించారు. పాదయాత్ర వచ్చే శనివారం ప్రారంభం కానున్నది. ఆగస్టు 3న మొదలై.. 10న ముగియనున్నది.

## కాలిఫోర్నియాలో ఆగని కార్చిచ్చు



**కాలిఫోర్నియా, జూలై 28 (జనంసాక్షి) :** ఉత్తర కాలిఫోర్నియాలో గత బుధవారం ఒక వ్యక్తి చేసిన పనితో మొదలైన కార్చిచ్చు 'ది పార్క్ ఫైర్' అత్యంత వేగంగా వ్యాపిస్తోంది. గంటకు 20 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం చొప్పున అడవిని కాల్చి బూడిద చేస్తోంది. ఒక వ్యక్తి కావాలని అడవికి నిప్పు పెట్టడంతో నాలుగు రోజుల క్రితం ఈ కార్చిచ్చు మొదలైనట్లు అనుమానాలున్నాయి. ఓ వ్యక్తి కాలిపోతున్న కారును రోడ్డుపక్కకు దొర్లించడంతో మంటలు మొదలైనట్లు సమాచారం. దాంతో 42 ఏళ్ల అనుమానితుడిని అరెస్టు చేసినట్లు తెలిసింది. ఇప్పటివరకు ఇది ఈశాన్య చికోలో 3,48,000 ఎకరాలను దహనం చేసింది. కాలిఫోర్నియాలోని బుట్టె, టెహమ్మా కౌంటీల్లో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ ప్రకటిస్తున్నట్లు గవర్నర్ గవిన్ న్యూసమ్ ప్రకటించారు. కాగా 2018లో ఈ ప్రాంతాల్లో వ్యాపించిన మంటలతో 80 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పుటి కార్చిచ్చును ఆర్పేందుకు దాదాపు 2,500 మంది అగ్నిమాపక సిబ్బంది శ్రమిస్తున్నా పెద్దగా పురోగతి లేదు. 16 హెలికాప్టర్లను మోహరించారు. ముఖ్యంగా ఎత్తైన కొండలు, గాలుల కారణంగా దీనిని అడ్డుకోవడం కష్టంగా మారింది. కొన్ని చోట్ల మంటల సుడులు (ఫైర్నిడోలు) ఏర్పడుతున్నాయి. ఈ ఏడాది కాలిఫోర్నియా రాష్ట్రం ఎదుర్కొన్న అతిపెద్ద కార్చిచ్చు ఇదే. కాల్‌ఫైర్ సంస్థ కమాండర్ బిల్లీ సీ మాట్లాడుతూ ఈ మంటలు గంటకు 5,000 ఎకరాలకు వ్యాపిస్తున్నాయని చెప్పారు. శనివారం అగ్నిమాపక సిబ్బంది సంఖ్యను మూడు రెట్లు పెంచినట్లు వెల్లడించారు. అయినా సిబ్బంది సరిపోవడంలేదనే చెప్పారు. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో భారీగా గడ్డి పెరగడంతో దళాలు ముందుకు వెళ్లలేకపోతున్నాయి. శనివారం ఒక్క రోజే 1.5 లక్షల ఎకరాలు కాలిపోయినట్లు వెల్లడించారు. కాగా, ప్రస్తుతం వందల సంఖ్యలో కార్చిచ్చులు అమెరికా, కెనడాల్లో వ్యాపించాయి. ది నేషనల్ ఇంటర్ ఏజెన్సీ ఫైర్ సెంటర్ ప్రస్తుతం అమెరికాలోని పశ్చిమ తీరంలో వ్యాపించిన 102 కార్చిచ్చులపై దృష్టిపెట్టింది.



## వందేండ్లకు గిన్నీస్ రికార్డ్

- ఒకే కంపెనీలో 84 ఏండ్లు ఉద్యోగం

న్యూఢిల్లీ : ఈ రోజుల్లో డబ్బు, కెరీర్ అవకాశాల పేరుతో ఉద్యోగులు అనేక కంపెనీలకు మారుతున్నారు. కానీ బ్రెజిల్‌కు చెందిన వాల్టర్ ఆర్థ్‌మ్యాన్ (100) ఒకే కంపెనీలో 84 ఏండ్లు పని చేసి గిన్నిస్ రికార్డును సొంతం చేసుకున్నారు. ఆయన ఇండస్ట్రియాస్ రెనోక్స్ కంపెనీలో 1938 జనవరి 17న ఉద్యోగంలో చేరారు. ఆయన అదే కంపెనీలో సేల్స్‌మ్యాన్‌గా, సేల్స్ మేనేజర్‌గా ఎదిగారు.

ఆయన ఇటీవలే 101వ జన్మదినోత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. తాను ఎన్నడూ భవిష్యత్తు గురించి ఆలోచించలేదని, గతం గురించి ఆలోచించి సమయాన్ని వృథా చేసుకోలేదని చెప్పారు.

## తిరుమలలో అదనపు ఈవో విస్తృత తనిఖీలు

**తిరుమల, జూలై 28 (జనంసాక్షి) :** టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ఆదివారం సాయంత్రం తిరుమలలోని పలు ప్రాంతాలను, దర్శన క్యూ లైన్లను పరిశీలించారు. ఇందులో భాగంగా ఆల్వార్ ట్యాంక్ అతిథి గృహాల వద్ద ఉన్న ఎస్ఎస్‌డీక్యూలైన్లు, టోకెన్ తనిఖీ కేంద్రాలను పరిశీలించారు.వైకుంఠం క్యూ కాంప్లెక్స్- 1, 2లోని కంపార్ట్‌మెంట్లు, సుపథం వద్ద చిన్నపిల్లల తల్లిదండ్రులు, దాతలతోపాటు వివిధ దర్శనాలను సంబంధిత అధికారులు ఆయనకు వివరించారు. అనంతరం ఎస్ఈడీ క్యూ లైన్లను, ఫోటో క్యాప్చర్ తదితరాంశాలను పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఈ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఈవోలు లోకనాథం, ఆశాజ్యోతి, ఐటీ అండ్ ట్రాన్స్‌పోర్ట్ జీఎం శ్రీ శేషారెడ్డి, వీజీవో నందకిషోర్, ఇతర అధికారులు ఉన్నారు.



## పోలీసుల అదుపులో మాజీ మంత్రి పీఏ

- కీలక దస్త్రాలు స్వాధీనం



**అమరావతి, జూలై 28 (జనంసాక్షి) :** ఏపీలోని అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల దహనం కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి వ్యక్తిగత సహాయకుడు శశిధర్ ను ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని నాలుగు పెట్టెల దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 21న రాత్రి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగి దస్త్రాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖలకు చెందిన ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపి నివేదికను అందించాలని ఆదేశాలు జారీ చేయడంతో మూడు శాఖలకు చెందిన అధికారులు వారం రోజులుగా కేసును ఛేదించేందుకు తీవ్రస్థాయిలో కసరత్తులు చేస్తున్నారు. దీంట్లో భాగంగా ఆదివారం నాడు హైదరాబాద్ లోని మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో మాజీ ఎమ్మెల్యే ఇంట్లో నివాసముంటున్న వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి వ్యక్తిగత సహాయకుడైన శశిధర్‌ను ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 8 గంటల పాటు సోదాలు చేసి, విచారించి అతడి ఇంట్లో ఉన్న నాలుగు పెట్టెల దస్త్రాలను వెంట తీసుకొని వెళ్లారు.

## దేశం ఏ రంగంలో అభివృద్ధి చెందిందో చంద్రబాబు చెప్పాలి

**సీపీఐ కార్యదర్శి రామకృష్ణ**

**అమరావతి :** నీతి ఆయోగ్ సమావేశంలో దేశం అభివృద్ధి చెందిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తప్పుబట్టారు. అసలు దేశం ఏ రంగంలో అభివృద్ధి చెందిందో చంద్రబాబు ప్రజకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కేంద్ర విధానాల వల్ల దేశంలో 1.2 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే అభివృద్ధి అని ఎలా చెపుతారని నిలదీశారు. 40 శాతం మంది గ్రాడ్యుయేట్లు ఉద్యోగాలు లేకుండా తిరుగుతున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.



## పేద విద్యార్థులకు ఆపన్న హస్తం

**చదువుల కోసం రూ 1 లక్ష ఆర్థికసహాయం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** పేద విద్యార్థుల చదువుల కోసం,గీత కార్మికుల సంక్షేమం కోసం వేములవాడకు చెందిన న్యాయవాది గోప (గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు నేరెళ్ళ తిరుమల గౌడ్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గోప సంక్షేమ సంఘానికి రూ 1 లక్ష విరాళాన్ని ఆదివారం తన నివాసంలోని అందచేశారు. ఈ సందర్భంగా తిరుమల గౌడ్ మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులు గతంలో ఆర్థిక సహాయం అందించగా ప్రస్తుతం గోప ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. గోపకు రూ. లక్ష విరాళం అందించిన తిరుమల గౌడ్ ను కార్యవర్గ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుదు కంచర్ల అమరేందర్ గౌడ్, కార్యదర్శులు వికృతి లక్ష్మీనారాయణ, బాలగౌడ్, తీగల మల్లికార్జున్, పులి రాజా గౌడ్, వేములవాడ గోప పట్టణ అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్, కైరి లింగయ్య గౌడ్ పులి రాంగోపాల్ గౌడ్ వికృతి అంజయ్య పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ మహాలక్ష్మి ఆలయంలో ఆదివారము పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దిష్టికుంభం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు. వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆర్యవైశ్య సంఘం నాయకులు వారిని శాలువాలతో సన్మానించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ లోక కళ్యాణర్థం వారు చేస్తున్న కార్యక్రమం అభినందనీయమన్నారు.ఆషాడ మాసంలో పల్లె నుంచి మొదలకొని పట్నం వరకు బోనాలు సమర్పించడం మన సంప్రదాయమన్నారు.ఆధ్యాత్మిక చింతనలో,సామాజిక సేవలో వారు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు.అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి రైతు వర్గంతో పాటు అందరూ బాగుండాలన్నారు.కౌన్సిలర్లు, సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం, కాంగ్రెస్, భాజపా, బిఆర్ఎస్ నాయకులు ,భక్తులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవఎన్నిక



**తంగళ్ళపల్లి (జనంసాక్షి):** తంగళ్ళపల్లి మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఎగుర్ల ప్రశాంత్ రెండోసారి ఏకగ్రీవమయ్యారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.గడప,గడపకు పార్టీ సంక్షేమ ఫలాలను వివరిస్తానని తెలిపారు.ఏకగ్రీవానికి సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జి కెకె మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు టోనీ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీకి నిరంతరం సేవ చేస్తానని అన్నారు.

## ఖాదీ ధరించండి.. చేనేతను ఆదరించండి

కచ్చితంగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పలు అంశాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.యూకేలో జరిగిన అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ 2024లో పాల్గొని పతకాలు సాధించిన జట్టును ప్రధాని అభినందించారు. ఇటీవల గణిత ఒలింపిక్స్ కూడా జరిగాయని.. దాదాపు 100 దేశాలు పాల్గొన్న ఈ పోటీల్లో మనవాళ్ల అద్భుత విజయం సాధించారన్నారు. ఈ పోటీల్లో నాలుగు బంగారు పతకాలు దక్కించుకొన్న విషయం తెలిసిందే.అస్సాంలోని చారాడ్‌దేవ్ మోదమ్‌కు యూనెస్కో వారసత్వ క్షేత్రంగా గుర్తింపు రావడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఈ గౌరవం దక్కించుకున్న 43వ ప్రదేశమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రదేశాన్ని సందర్శించాలన్నారు.ఏ దేశమైన తమ వారసత్వ సంపదను ముందుకు తీసుకెళితేనే అభివృద్ధి సాధిస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ దిశగా చేసిన ప్రయత్నమే ప్రాజెక్టు పరి అని పేర్కొన్నారు.

# నకిలీల బెడద.. అన్నదాత అరిగోస

**నకిలీ గడ్డిమందుతో దెబ్బతిన్న మొక్కజొన్నపంట • తమకు ఆత్మహత్యే శరణ్యమంటున్న అన్నదాతలు**

**గాంధారి (జనంసాక్షి):** మోసపోవడం తప్ప మోసం మోసం చేసే స్వభావం లేనటువంటి రైతన్నకు అడుగడుగునా నకిలీ మందుల రూపంలో పలు సమస్యలు ఎదురవుతూనే దీంతో ఎవరికి చెప్పుకోలేక చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య శరణ్యం అనుకుంటూ బోరున విలపిస్తున్న వైనం.... రైతన్నలందరూ ఎట్టకేలకు వర్షం పడ్డాయని ఈ యేడు పంటల దిగుబడి మంచిగా తీసుకోవచ్చని అప్పు చేసి మరి పంటలను వేయడం జరిగింది.ఆరుగాలం కష్టపడి అప్పోసప్పోచేసి పెట్టుబడి లక్షల రూపాయల్లో పెట్టి చేతికొచ్చిన పంటలో గడ్డి ఎక్కువగా పెరిగిందని ఫర్టిలైజర్ షాప్ కి వెళ్తే గడ్డి మందు కొడితే మొక్కజొన్న పంట చచ్చిపోయి రైతన్నలు బోరుణ విలపిస్తున్న సంఘటన కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్ తండాలో చోటు చేసుకోవడం జరిగింది. వివరాలలోకి వెళితే చద్మల్తాండ గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ తనకున్న 10 ఎకరాల మొక్కజొన్న వేయడం జరిగింది. అందులో ఎనిమిది ఎకరాలకు గాంధారి లోని ఓ పార్టీలైసర్ షాప్ నుండి గడ్డి మందు నివారణకై మందు అడగగా షాపు యజమాని వెస్నిట్ కంప్లీట్ అనే మూడు లీటర్ల క్యాన్ ను పిచికారి చేయమని చెప్పడం జరిగింది షాపు యజమాని ఎలా చెప్పాడో రైతు కూడా ఆ విధంగానే చేశానని అలా చేయడం వల్ల పంట మొత్తం చచ్చిపోయిందని ఇంకా రెండు ఎకరాలకు ఆ మందు కొట్టకుండా ఉంచినందువల్ల రెండు ఎకరాల పంట బాగానే ఉందని ఎనిమిది ఎకరాల్లో గడ్డి మందు పిచికారి చేసిన మొక్కజొన్న పంటలో మాత్రం మొక్కజొన్న పూర్తిగా చచ్చి కిందకు వంగిపోయి ఉందని రైతన్న తన గోడు వ్యక్తం చేశాడు.



**ఆత్మహత్యే మాకు శరణ్యం**

**- బాధిత రైతులు శ్రావణ్ కుమార్,బస్సి బాల్ సింగ్**





శ్రావణ్ కుమార్ అనే రైతు తన పది ఎకరాల పంటకు దాదాపు 70 నుంచి 80 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి అది కూడా అప్పు చేసి మరి పంట వేశానని అంతేకాకుండా బస్సి బాల్ సింగ్ రైతు కూడా 5 ఎకరాల పంట అప్పుచేసి దాదాపు 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టానని ఇప్పుడు చేతికి వచ్చిన పంట ఏపుగా పెరిగిందని మురిసిపోయే సమయంలో ఇలా గడ్డి మందు కొట్టి తమ పంట చచ్చు పడిపోయిందని బోరుణ వినిపిస్తున్నారు. మాకు అప్పు తీర్చే మార్గం లేదని చేతికి వస్తుందనుకున్న పంట చేతికి రాకుండా పోయిందని ఇప్పుడు మాకు ఆత్మహత్య శరణ్యమని విలపిస్తున్నారు. డోసు ఎక్కువగా కొట్టారు అందుకే అలా జరిగిందని అంటున్న షాపు యజమాని. రైతులకు సూచించిన విధంగా కాకుండా అధిక డోసులో గడ్డి మందు కొట్టడం వల్ల ఇలా జరిగిందని ఫెర్టిలైజర్ షాపు యజమాని తెలపడం జరిగింది. అయితే రైతులకు జరిగిన నష్టాన్ని గురించి అడిగితే కంపెనీవారు చూసుకుంటారని తెలిపారు.

## ఘనంగా బోనాల మహోత్సవం



**ఉత్సవాలల్లో పాల్గొన్న సుడా చైర్మన్**

**కరీంనగర్ బ్యూరో, జూలై 28 (జనంసాక్షి)** కరీంనగర్ లోని రాంనగర్, మార్కండేయ కాలనీల్లో మున్నూరుకాపు కులస్థులు నిర్వహించిన పోచమ్మ బోనాల వేడుకల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని బోనం ఎత్తుకొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. అనంతరం చింతకుంటలోని ఎల్లమ్మ గుడి వద్ద ఎల్లమ్మ బోనాలలో పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రభాకర్, మెరుగు స్వప్నశ్రీ, రవీందర్, శ్రవణ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, నెల్లి నరేష్ , పెద్దిగారి తిరుపతి, అజయ్, భరత్, కీర్తి కుమార్, సతీష్ పాల్గొన్నారు.

**డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణి ముఖ్య అతిథిగా ..**

ఎం.ఆర్. మున్నూరు కాపు సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలను నిర్వహించారు. ఈ వేడుకలకు డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణి, మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ ఎం.ఆర్ మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు రాజేందర్, అధ్యక్షులు నాంచారి రాజయ్య, ప్రధానకార్యదర్శి వేదంతం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు చల్ల హరికృష్ణ, శ్రీరామ్ నరేందర్, కమిటీ సభ్యులు, కుల పెద్దలు, మున్నూరు కాపు మహిళలు పెద్ద ఎత్తున పోచమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించారు.



## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి .**

వీణవంక జూలై 28 (జనం సాక్షి) వీణవంక ఎన్నికల ముందు కాంగ్రెస్ ఆరుగ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని నేడు ఆ స్కీముల అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కనీసం బడ్జెట్ లోనైనా ఆ పథకాలకు భరోసా దక్కలేదని.ఆశించిన స్థాయిలో నిధులు ఇవ్వలేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలో ప్రధాని మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన వీక్షించారు.కార్యక్రమం అనంతరం వారు మాటాడారు.మన్ కి బాత్ ప్రోగ్రాం ద్వారా ప్రధాని మోదీ మన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసే "హర్ ఘర్ తిరంగా "కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి దేశ ఐక్యతను చాటి చెప్పాలన్నారు.దేశ ఐక్యతకు సంబంధించిన ఇట్టి అద్భుత కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు.ప్రస్తుతం కేవలం ముఖ్యంగా మహాలక్ష్మి లో మహిళలకు సహాయం లేదని.రైతు భరోసా కు భరోసా లేదని. ఇందిరమ్మ పథకం యువ వికాసం.చేయూత స్కీమ్ ల భవిష్యత్తు ఏంటో అర్థం కావడం లేదన్నారు.ఆరింటికి నో గ్యారెంటీ అనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి.అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి.శక్తి కేంద్రం ఇంచార్జ్ తిప్పని సమ్మయ్య.నాయకులు సతీష్.కుమార్.హరీష్. శ్రీనివాస్.మహేందర్. డ్డు.మహేష్.వెంకటేష్. అరవింద్.రాజేశం మల్లయ్య.తోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ పాలకవర్గానికి సన్మానం

చొప్పదండి(జనంసాక్షి):చొప్పదండివ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ , పాలక వర్గ సభ్యలను పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం , మంత్రి పొన్నం ప్రభాకర్ లా ఆశీస్సులతో వచ్చిన అవకాశాన్ని మార్కెట్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని, మార్కెట్ కి వచ్చే రైతాంగానికి అన్ని వసతులు కల్పించడంతో పాటు వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీతో అందివచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతీ రైతు యొక్క సమస్యలు వింటూ వాటి పరిష్కార దిశగా ప్రయత్నం చేయడంతో పాటు, ఎటువంటి భేషజాలు లేకుండా అందరి సలహాలు ,సూచనలు తీసుకుని మార్కెట్టును అభివృద్ధి విషయంలో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి శంకర్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, ఎల్లాల ఆదిరెడ్డి, గోస్కుల కొమురెల్లి, పత్తిపాక నరేష్, నాయకులు నిజానపురం చందు, గాజంగి రాములు, మావురపు రాములు, పెద్ది రాజేందర్, సత్తు శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, ఉదారం వేణు, కాసు వేణుగోపాల్ రాజు, రమేష్, మణిశంకర్ రెడ్డి, రాజేష్, అఖిల్, సంతోష్, గంగారాం, జనార్దన్, కళ్యాణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## సింగరేణి సీఎండీని కలిసిన తుమ్మేటి సమిరెడ్డి

**జమ్మికుంట, జులై 28 (జనం సాక్షి);** జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ టి.పి.సి.సి. మిడియా కన్వీనర్ తుమ్మేటి సమ్మిరెడ్డి శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని సింగరేణి భవన్లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ను సిడియం.డి. బాధ్యతలు చేపట్టిన తర్వాత అతనిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని ఇచ్చి సన్మానించడం జరిగింది. సమ్మిరెడ్డి మాట్లాడుతూ సిఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సింగరేణి సంస్థ అభివృద్ధికి, కార్మికుల శ్రేయస్సు కొరకు నిరంతరాయంగా శ్రమిస్తున్న బలరామ్ నాయక్ని కలిసి అభినందించటం జరిగిందన్నారు. గోదవరిఖనిలో సూపర్ స్పెషాలిటి ధవాఖాన ఏర్పాటు చేయాలని కోరగా మూడు, నాలుగు నెలలో అమలు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారన్నారు. టి.పి.సి.సి. అధికార ప్రతినిధి సుధాకరౌడ్ , టి.సి.సి.సి. వార్ రూమ్ కన్వీనర్ విజయ్ భాస్కర్, బీకాన్ సంస్థ అధినేత మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చోరీకి గురైన సెల్‌ఫోన్ల రికవరీలో..**

## తెలంగాణకు దేశంలోనే రెండో స్థానం

ప్రారంభించారు. రాష్ట్రంలోని 780 పోలీస్ స్టేషన్లలో ఈ పోర్టల్ ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు చోరీకి గురైన 21,193 మొబైళ్లను రికవరీ చేయడంలో పోలీసులు విజయం సాధించారు. గత 8 రోజుల్లోనే 1000 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ప్రతిరోజు దాదాపు 82 మొబైళ్లను రికవరీ చేస్తున్నామని ఉన్నాతాధికారులు వెల్లడించారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు వెబ్‌సైట్‌ల ద్వారా పిర్యాదు చేయాలని కోరారు.

## పేదల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులను నాణ్యతతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 37మందికి రూ.8.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగడ్ల నర్సింహారావు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం జుజ్జుల్‌రావుపేటలోని ఆయన నివాసానికి వెళ్లి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, బోడా మంగీలాల్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





## అధికారుల నిర్లక్ష్యం వల్లే గని ప్రమాదం

- ఆర్‌జీ-1 బ్రాంచి అధ్యక్ష,కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్..
- ప్రమాదానికి కారుకుడైన అండర్ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి..
- ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ డిమాండ్..

గోదావరిఖని, జనంసాక్షి : రక్షణ చర్యల నిర్లక్ష్యంతోనే సింగరేణి ఆర్‌జీ-1 పరిధి జీడీకే.2వ గని సెకండ్ షిఫ్ట్‌లో మూడవ సీమ్, 30వ లెవెల్‌లో బండకూలి, సంపత్, నోయల్, శంకర్ కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయని సీఐటీయూ ఆర్‌జీ-1 బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్ అన్నారు. విషయం తెలిసిన వెంటనే సింగరేణి ఏరియా ఆసుపత్రికి సిఐటియు బృందం వెళ్లి పరామర్శించారన్నారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రమాదం జరగడానికి రక్షణ అధికారుల నిర్లక్ష్యమే స్పష్టంగా కనబడుతునదని పేర్కొన్నారు.రామగుండం రీజియన్‌లో వరుస ప్రమాదాలతో కార్మికులు భయపడుతున్న పరిస్థితి ఉందన్నారు. కార్మికులకు రక్షణ కల్పించడంలో యాజమాన్యం విఫలం చెందినదన్నారు.ప్రమాదాలు జరిగిన ప్రతిసారి కిందిస్థాయి సిబ్బందిని, సూపర్వైజర్లను ఇబ్బందులకు గురిచేస్తూ వారినే బాధ్యులను చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఉపాధ్యక్షులు అసరి మహేష్, పి.సమ్మయ్య, దాసరి సురేష్, తాళ్ల శ్రీనివాస్, రాకేష్, సందీప్, నంది నారాయణ, తదితరులు ఉన్నారు.

**ప్రమాదానికి కారుకుడైన అండర్ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి..**

**క్షతగాత్రులను** ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పరామర్శించి మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లను కోరారు.అదేవిధంగా గని ప్రమాదానికి కారకులైన అండర్ మేనేజర్‌పై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రమాదం జరిగే అవకాశం ఉందని మైనింగ్ సర్దార్ చెప్పినా వినకుండా అండర్ మేనేజర్ భరత్ ముగ్గురు కార్మికులతో బలవంతంగా పనులు చేపట్టడం ఇట్టి ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి స్వామి, బ్రాంచి కార్యదర్శి పోషం, భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి రమేష్, బ్రాంచి ఉపాధ్యక్షులు మహేష్, బ్రాంచి సహాయ కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, పిట్ సెక్రటరీ రామస్వామి, నాయకులు శంకర్, పి.నాగేంద్ర కుమార్, ప్రభుదాస్, అనిల్ కుమార్, అశోక్, మల్లేశ్, సదయ్య, శంకర్, రాజేశ్వరరావు, భాస్కర్, రమేష్ గౌడ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అ'పూర్వ' సమ్మేళనం



**వీణవంక (జనంసాక్షి):** వీణవంక మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్ లో ఆదివారం పూర్వ విద్యార్థిని విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు.వీ ణవంక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ ఒక్కచోట చేరి వారు విద్యాబుద్ధులు నేర్చుకున్న వీణవంక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు ఆదివారం సమావేశమయ్యారు. పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరై సభ ముఖంగా పూర్వ విద్యార్థులు పరిచయం చేసుకున్నారు.వారి కష్ట సుఖాలను ఒకరికి ఒకరు పాలుపంచుకున్నారు.అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొన్నారు.పూర్వ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి చదువు చెప్పిన గురువులకు పూల మాళలు వేసి శాలువాల కప్పి ఘనంగా సన్మానించి వారికి మెమొంటోలు అందజేశారుఆటలు పాటలు పాడుతూ సంతోషంగా గడిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల చదువు చెప్పిన గురువులకు ఆహ్వానం మేరకు వచ్చిన గురువులకు పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తోటి పూర్వ విద్యార్థులు అందరూ కలసి తోటి విద్యార్థుల ఆర్థిక పరిస్థితులు బాగాలేని తోటి విద్యార్థులు తోటి విద్యార్థిని కడార్ల రజితకు,రేపాల సునీతలకు చెరో రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఉపాధ్యాయులు. సత్తయ్య.గంగాడి రాజిరెడ్డి.కేదరీశ్వర్. సుధాకర్.సాంబయ్య. లక్ష్మీనారాయణ.రవీందర్ రెడ్డి.తోపాటు పూర్వ విద్యార్థిని అమృత ప్రభాకర్.ముద్ర శ్రీనివాస్. ఎండి మజమిల్. హసేన్.పూర్ణచందర్.ఎండి ఆరిఫ్.పేట రాము.అంకుస్.బబ్బురి శ్రీనివాస్. మమత.శారద. సరిత. రజిత.సుస్మిత.స్వాతి.తోపాటు పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణిని రక్షించుకుకుందాం

**సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య..**



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి సంస్థను రక్షించుకుందామని..కేంద్రంలోని బీజేపీ ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొడుతామని సీపీఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య అన్నారు.ఈ మేరకు ఆదివారం గోదావరిఖని గాంధీచౌక్‌లోని శ్రామిక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్బంగా వై.యాకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 29 నుండి ఆగస్టు 5 వరకు సింగరేణి పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ యాత్రను జూలై 29న బెల్లంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభిస్తారని పేర్కొన్నారు.పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య,రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, ఆశయ్య బృందానికి నాయకత్వంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ఈనెల 31న ఈ యాత్ర గోదావరిఖని వస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఆర్‌జీ-1లో పలు మైన్లలో గేట్ మీటింగులు, బైక్ ర్యాలీలు నిర్వహించాలని,సాయంత్రం మేయిన్ చౌరస్తాలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, అభిమానులు,శేయో భిలాషులు,మేదావులు, తదితరులు పాల్గొని వియయవంతం చేయాలని యాకయ్య పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు, వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు జి.జ్యోతి, ఎస్.రవీందర్, బి.గణేష్, నాయకులు నర్సయ్య, ఓదెలు, బిక్షపతి, నాగమణి, రాజు, రాజమౌళి, వెంకన్న, గోపాల్, శివ, అనూష, క్రాంతి, కొమురయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాపువాడ సంఘంలో సన్మాన కార్యక్రమం



**కరీంనగర్ బ్యూరో, జులై 28 (జనంసాక్షి)** :కరీంనగర్ లో ఆదివారం రోజు కాపువాడ లో కాపువాడ సంఘం ముద్దు బిడ్డలకు సన్మాన కార్యక్రమం జరినది. రత్నాకర్ ను రాష్ట్ర మున్నూరు కాపు లీగల్ సెల్ కన్వీనర్ గా,కాపు వాడకు చెందిన సాధవేని మధుసూదన్ కామదేను డైరెక్టర్గా, ఆది మల్లేశం పటేల్ ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా , కరీంనగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ కన్వీనర్గా దుగ్గు మహేందర్ రాకేష్ ను, కరీంనగర్ నగర వాటర్ ప్లాంట్స్ యూనియన్ కరీంనగర్ అధ్యక్షుడిగా కచ్చకాయల రాజేందర్ ప్రసాద్ ను, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ కోశాధికారిగా ఎల్ఎన్.బట్టు వినోద్ ను , కరీంనగర్ ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ సెక్రటరీగా కొత్త శ్రీనివాస్ (బజ్జి)ను, బీసీ జిల్లా అధ్యక్షునిగా బొల్లం లింగమూర్తి లు ఎన్నికయ్యారు. వీరందరినీ పూల దండ, శాలువాలతో సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ప్రతిచర్యలు తప్పవు

పునఃప్రారంభిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో నిర్వహించిన నౌకాదళ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన.. ప్రతిస్పందన చర్యలు తప్పవని అమెరికాను హెచ్చరించారు."యూరప్‌లో అమెరికా క్షిపణులను మోహరించడం అనేది కోల్డ్‌వార్ నాటి పరిస్థితులను గుర్తు చేస్తోంది. అమెరికా అటువంటి ప్రయత్నాలు చేస్తున్న మాట నిజమే అయితే.. మధ్యస్థ, స్వల్ప శ్రేణి ఆయుధాల తయారీపై తాత్కాలికంగా విధించిన నిషేధం నుంచి బయటకు వచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. దీంతోపాటు తీర ప్రాంత బలగాలను మరింత పెంచడంపైనా దృష్టి సారిస్తాం" అని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వ్యవస్థల అభివృద్ధి తుది దశలో ఉన్నాయన్నారు.
మధ్యస్థ శ్రేణి ఆయుధాలను మోహరించడాన్ని నిషేధిస్తూ అమెరికా-సోవియట్ యూనియన్‌లు 1987లో ఒప్పందం చేసుకున్నాయి. దాన్ని ఉల్లంఘించినట్లు పరస్పర ఆరోపణలు చేసుకున్నాయి. రష్యా క్షిపణి పరీక్షలు నిర్వహిస్తోందని ఆరోపించిన అమెరికా.. ఆ ఒప్పందం నుంచి 2019లో వైదొలగింది. ఆ తర్వాత మాస్కో కూడా ఒప్పందం నుంచి బయటకొచ్చింది. విదేశాల్లో అటువంటి క్షిపణులను అమెరికా మోహరించనంతవరకు ఉత్పత్తి చేయమని రష్యా చెబుతోంది. కానీ, ఇటీవల అమెరికా, జర్మనీలు సంయుక్తంగా చేసిన ప్రకటనతో పుతిన్ తాజా హెచ్చరికలు చేయడం గమనార్హం.

## ప్రశాంత్ కిశోర్ రాజకీయ పార్టీ..

ఏడాది బిహార్ శాసనసభ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేస్తామని వెల్లడించారు. పట్నాలో నిర్వహించిన 'జన్‌సురాజ్' రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ప్రశాంత్ కిశోర్ మాట్లాడారు. పార్టీ నాయకత్వం వంటి వివరాలు అనంతరం వెల్లడిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకుర్ మనవరాలు జాగృతి ఠాకుర్ తదితరులు హాజరయ్యారు. బిహార్‌లో రెండేళ్ల క్రితం 'జన్ సురాజ్' యాత్రను ప్రశాంత్ కిశోర్ ప్రారంభించారు.

## ఎవరు ఈ మను భాకర్?

మను భాకర్ హర్యానాకు చెందిన 22 ఏళ్ల యువతి. ఆమె తండ్రి మెరైన్ ఇంజినీర్ కాగా.. ఆమె తల్లి ఓ ప్రిన్సిపల్. మనుకి చిన్నప్పటి నుంచే క్రీడలంటే ఎంతో ఇష్టం. మనులోని ఈ అభిరుచిని గుర్తించిన తల్లిదండ్రులు.. ఆమెకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. షూటింగ్‌లో తనకు ఎక్కువ మక్కువ ఉండటంతో.. దానిపైనే పూర్తి ఫోకస్ పెట్టింది. 2017లో కేరళలో జరిగిన నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో మను ఏకంగా 9 బంగారు పతకాలను సాధించింది. ఆ తర్వాత 2018లో జరిగిన కామన్‌వెల్త్ గేమ్స్‌లో 16 ఏళ్ల వయసులోనే గోల్డ్ మెడల్ గెలుపొందింది. ఇప్పుడు ఒలంపిక్స్‌లోనూ సత్తా చాటి, సరికొత్త చరిత్రకు పునాది వేసింది.



# పారిస్‌లో పారా 'హుషార్'

## చరిత్ర సృష్టించిన మను భాకర్

- షూటింగ్‌లో తొలి పతకం..
- ఒలింపిక్స్ పతకం చారిత్రాత్మకం..
- ఒలంపిక్స్‌లో భారత్ బోణీ..
- మను భకర్‌ను అభినందిస్తూ రాష్ట్రపతి, ప్రధాని ట్వీట్..!



**పారిస్ ఒలింపిక్స్‌లో భారత షూటర్ మను బాకర్ చరిత్ర సృష్టించింది. విశ్వ వేదికపై తొలి పతకం అందించి యావత్ భారతావనిని సంబురాల్లో ముంచెత్తింది. ఆదివారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టర్ ఫైనల్లో బాకర్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం కొల్లగొట్టింది. దాంతో, షూటింగ్ విభాగంలో తొలి మెడల్ గెలుపొందిన మొదటి మహిళా షూటర్‌గా బాకర్ రికార్డు నెలకొల్పింది. ఒలింపిక్స్ ప్రారంభమైన మూడో రోజు ఎట్టకేలకు భారత్ విశ్వ క్రీడల్లో పతకాల ఖాతా తెరిచింది. క్వాలిఫయింగ్ రౌండ్స్‌లో 580-27X స్కోరుతో అదరగొట్టిన భాకర్ మూడో స్థానంలో నిలిచి పతకంపై ఆశలు రేపింది. అనుకున్నట్టుగానే కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షను నిజం చేసింది. ఫైనల్లోనూ చెక్కు చెదరని గురితో 221.7 పాయింట్లు సాధించింది. దాంతో, ఒలింపిక్స్‌లో తొలి మెడల్ గెలిచిన మహిళా షూటర్‌గా రికార్డుల్లోకి ఎక్కింది.**

పారిస్ ఒలంపిక్స్ 2024లో భారత్ ఎట్టకేలకు ఖాతా తెరిచింది. ఈ విశ్వ క్రీడలు ప్రారంభమైన మూడో రోజున ఓ కాంస్య పతకం భారత్ తన ఖాతాలో వేసుకుంది. ఈ మెడల్‌ను భారత షూటర్ మను భాకర్ అందించడంతో.. యావత్ భారతావని సంబరాలు మునిగితేలుతోంది. ఆదివారం చటీరోక్స్ షూటింగ్ సెంటర్ వేదికగా జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో ఆమె మూడో స్థానంలో నిలిచి, కాంస్య పతకం సొంతం చేసుకుంది. దీంతో.. షూటింగ్ విభాగంలో తొలి మెడల్ సాధించిన మొదటి మహిళా షూటర్‌గా మను చరిత్ర సృష్టించింది. ఫైనల్‌లో మను బాకర్ 221.7 పాయింట్లతో మూడో స్థానంలో నిలవగా.. దక్షిణ కొరియా షూటర్లు ఓహ్ యే జిన్ (243.2 పాయింట్లు) స్వర్ణం, కిమ్ యేజే (241.3 పాయింట్లు) రజతం గెలిచారు. కాంస్య పతకం గెలిచిన తర్వాత మను భాకర్ మాట్లాడుతూ.. "ఈ పతకం భారత్‌కు ఎప్పుడో రావాల్సింది. చాలాకాలం నిరీక్షణ తర్వాత ఈ పతకం మన దేశానికి అందింది. ఈ క్రీడల్లో భారత్ మరిన్ని పతకాలు సాధించాలని నేను కోరకుంటున్నా. ఈసారి వీలైనన్ని ఎక్కువ పతకాలు గెలవడం కోసం మేము ఎదురుచూస్తున్నాం. కాంస్య పతకం గెలిచినందుకు నాకెంతో సంతోషంగా ఉంది. నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేకపోతున్నా. ఆఖరి షాట్ వరకు కూడా నేను పూర్తి స్థాయిలో పోరాడాను. ఇప్పుడు కాంస్యం గెలిచాను, భవిష్యత్తులో మరింత మెరుగ్గా రాణించాలని అనుకుంటున్నాను" అంటూ చెప్పుకొచ్చింది. తాను తరచూ భగవద్గీత చదువుతానని, అదే తన లక్ష్యంపై దృష్టి సారించేలా తోడ్పడిందని మను భాకర్ పేర్కొంది. ఇతర ఆటగాళ్లు కూడా ఈ క్రీడల్లో పతకాలు గెలవాలని కోరుతున్నానని వెల్లడించింది.

"పారిస్ వేదికగా జరుగుతున్న ఒలింపిక్స్‌లో పది మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్యం పతకం సాధించింది. ఒలింపిక్స్‌లో పతకం నెగ్గిన తొలి భారతీయ మహిళా షూటర్‌గా మను భకర్ చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు ఒలింపిక్ మహిళల షూటింగ్ విభాగంలో భారత్‌కు లభించిన తొలి పతకం ఇదేకావడం విశేషం. ఈ క్రమంలో మనుభాకర్‌కు అభినందనలు వ్యక్తమవుతున్నాయి. మను భకర్ పతకం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. మను భకర్ సాధించిన కాంస్యం చారిత్రాత్మకమైన పతకమని అభివర్ణించారు. పారిస్ ఒలింపిక్స్‌లో తొలి పతకం అందించావు.. వెల్ డన్ మను భకర్ అంటూ అభినందించారు. కాంస్యం గెలిచినందుకు కంగ్రాచ్యులేషన్స్.. ఈ పతకం ఎంతో ప్రత్యేకమన్నారు. ఒలింపిక్స్‌లో ఇప్పటివరకు భారత్‌కు షూటింగ్ కేటగిరిలో పతకం అందించిన తొలి మహిళగా మను భకర్ అవతరించిగా.. నిజంగా ఇది అద్భుతమైన ఘనత అంటూ ప్రధాని ట్వీట్ చేశారు.
అలాగే, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం అభినందనలు తెలిపారు. మను భాకర్‌ను చూసి భారతదేశం గర్విస్తోందని.. ఆమె ఫీట్ చాలా మంది క్రీడాకారులకు.. ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఆమె భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు రాష్ట్రపతి ట్వీట్ చేశారు."

## భారత షూటర్లు భళా..

### 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో అర్జున్

పారిస్ ఒలింపిక్స్‌లో మరో భారత షూటర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. మహిళా షూటర్ మను భాకర్ కాంస్య పతకంతో మెరిసిన కొన్ని గంటలకే అర్జున్ బబుతా మెడల్‌పై ఆశలు పెంచాడు. ఆదివారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో అర్జున్ గురి తప్పలేదు. 630.1 పాయింట్లో ఏడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. అయితే.. ఇదే ఈవెంట్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో మరో షూటర్ సందీప్ సింగ్ నిరాశ పరిచాడు. 629.3 పాయింట్లు సాధించిన సందీప్ 12వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. విశ్వ క్రీడల్లో భారత షూటర్లు అంచనాలకు మించి రాణిస్తున్నారు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో 20 ఏండ్ల రమితా జిందాల్ సైతం ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ పోటీల్లో 631.5 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచింది. గతంలో ఇండియా షూటర్ సుమా షిరుర్ ఒలింపిక్స్ ఫైనల్ చేరిన మహిళా షూటర్‌గా రికార్డు సృష్టించింది.



## ఫైనల్లోకి భారత షూటర్ రమిత



భారత షూటర్ రమితా జిందాల్ పారిస్ ఒలింపిక్స్ శుభారంభం చేసింది. శనివారం 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో నిరాశపర్చిన జిందాల్.. ఇవాళ మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ సింగిల్ ఈవెంట్‌లో సత్తా చాటింది. క్వాలిఫైయర్స్‌లో ఐదో స్థానంలో నిలిచి ఫైనల్లోకి దూసుకెళ్లింది. క్వాలిఫైయర్స్‌లో రమితా జిందాల్ 631.5 పాయింట్ల స్కోర్ చేసి ఐదో స్థానంలో నిలిచింది. అయితే మరో భారత్ షూటర్ ఎలావెనిల్ వేలారివన్ ఫైనల్‌కు చేరుకోలేకపోయారు. క్వాలిఫైయర్ రౌండ్ ఆసాంతం రమితా జిందాల్ కంటే ముందంజలో ఉన్న ఎలావెనిల్ ఆఖరి షాట్స్‌లో తడబడి ఫైనల్ అవకాశాలను చేజార్చుకుంది. శనివారం అర్జున్ బబుతా కలిసి 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో తలపడ్డ రమితా ఆరో స్థానంలో నిలిచి ఫైనల్ అవకాశాలను తృటిలో కోల్పోయింది.

## నిఖత్ జరీన్ శుభారంభం..

పారిస్ ఒలింపిక్స్‌లో భారత బాక్సర్ నిఖత్ జరీన్ పంచ్ పవర్ చూపించింది. 50 కిలోల విభాగంలో శుభారంభం చేసి 16వ రౌండ్‌లో అడుగుపెట్టింది. ఆదివారం జరిగిన బౌట్‌లో జర్మనీ బాక్సర్ మాక్సీ కరినా క్లోయెట్జర్‌ను నిఖత్ చిత్తుగా ఓడించింది. ప్రత్యర్థిపై పంచ్‌ల వర్షం కురిపించిన తెలంగాణ బిడ్డను జడ్జిలు ఏకగ్రీవంగా విజేతగా ప్రకటించారు. ఒలింపిక్స్‌లో కఠినమైన ప్రత్యర్థుల గ్రూప్‌లో ఉన్న నిఖత్ జరీన్ తొలి అడుగు ఘనంగా వేసింది. ఆరంభం నుంచే మాక్సీపై విరుచుకుపడింది. దాంతో, మ్యాక్సీ కనీసం పోటీ ఇవ్వలేకపోయింది. ఏకపక్ష పోరులో నిఖత్ 5-0తో గెలుపొందింది. ఆగస్టు 1న జరిగే తర్వాతి రౌండ్‌లో ఆమె చైనా బాక్సర్ వు యూతో తలపడనుంది.

## రోయింగ్ మెన్స్ సింగిల్ స్కల్స్‌లో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లిన భారత రోవర్

పారిస్ ఒలింపిక్స్ 2024లో రోయింగ్ విభాగంలో తలపడేందుకు వెళ్లిన ఏకైక భారత రోవర్ బాల్‌రాజ్ పన్వర్ సత్తా చాటుతున్నారు. పురుషుల సింగిల్ స్కల్స్ ఈవెంట్ హీట్స్‌లో నాలుగో స్థానంలో నిలిచి రెపిచేజ్ రౌండ్‌కు అర్హత సాధించిన బాల్‌రాజ్ పన్వర్.. ఇప్పుడు రెపిచేజ్ రౌండ్‌లో రెండో స్థానంలో నిలిచి క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. ఇందులో బాల్‌రాజ్ 7:12.41 టైమింగ్‌తో బాల్‌రాజ్ రేసును పూర్తిచేసి రెండో స్థానంలో నిలిచాడు. మొనాకోకు క్వింటన్ ఆంటోగ్నెల్లి 7:10.00 టైమింగ్‌తో అగ్ర స్థానం దక్కించుకున్నాడు. రేసులో కొంత సేపు ముందంజలో కొనసాగిన పన్వర్.. చివరికి రెండో స్థానంతో ముగించాడు. కాగా హీట్స్‌లో తొలి మూడు స్థానాల్లో రోవర్స్ నేరుగా క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధిస్తారు. నాలుగు స్థానంలో నిలిచిన రోవర్‌కు రెపిచేజ్ రౌండ్ ద్వారా క్వార్టర్ ఫైనల్‌కు వెళ్లేందుకు మరో అవకాశం కల్పిస్తారు.
భారత సైన్యంలో పనిచేస్తున్న బాల్‌రాజ్ పన్వర్ దక్షిణ కొరియాలో జరిగిన ఆసియన్, ఓసియానియన్ రోయింగ్ ఒలింపిక్ క్వాలిఫికేషన్ టోర్నీలో కాంస్య పతకం నెగ్గడం ద్వారా పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు.





## కేసు లేకుండా చేస్తానంటూ లక్షలు నొక్కారు..

# ఆపై కేసు చేసి లోపలేశారు!

## సరిహద్దు స్టేషన్‌లో 'ఖాకీ బాస్' కమాల్



- సూర్యాపేటలో హోటల్ సెవన్ సాక్షిగా తతంగం
- ఇచ్చిన లంచాన్ని తెలివిగా వీడియో తీసిన వ్యాపారులు
- ప్లేటు ఫిరాయించిన ఎస్సైపై ఎమ్మెల్యే, డీఎస్పీలకు వీడియోలు అందజేత?

కరస్పాండెంట్ /హైదరాబాద్, (జనం సాక్షి):
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అదో సరిహద్దు పోలీస్ స్టేషన్. అక్రమాలకు కేరాఫ్‌గా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉంది ఆ.. స్టేషన్‌కు. ఎంతలా అంటే అడిగి నంత ఇస్తే.. ఏకంగా "పోలీసు వాహనంలోనే" అక్రమమద్యాన్ని ఆంధ్రకు చేర్చేంత! ఇక పిడిఎస్ బియ్యం అక్రమ వ్యాపారుల వద్ద లక్షల్లో నెలవారీ మామూలు వసూలు చేయడంలో ఆ స్టేషన్ బాస్‌తో సహా సిబ్బంది 'సిద్ధహస్తులు' అన్నంత. గంజాయి, గోవుల అక్రమ రవాణాదారుల వద్ద దొరికినంత దోచుకునేంత..!! అంతటి పేరున్న ఆ స్టేషన్‌లో కొద్ది నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన ఎస్సై.. తన తడాఖా చూపిస్తున్నాడు.

440సీల్ బస్తాలతో ఆంధ్రా వెళ్తున్న పిడిఎస్ బియ్యం లారీ పట్టుబడగా.. ఆ కేసులో కొందరి వ్యాపారుల పేర్లు తప్పించేందుకు.. ఆంధ్ర బియ్యం వ్యాపారుల తో కొన్ని సంవత్సరాలుగా అదే స్టేషన్‌లో తిష్ట వేసి తమతో "హ్యాపీ"గా అంటకాగే స్టేషన్ హోంగార్డ్ మధ్యవర్తిగా డీల్ మాట్లాడేందుకు సిద్ధమయ్యారని, స్థానికంగా ఎవరి కంటైనా పడతామని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హోటల్ సెవెన్‌ను అడ్డగా ఎంచుకున్నారు. మొత్తానికి డీల్ 7.50 లక్షలకు ఒకే అయ్యిందని, ముందుస్తుగా సగం ముట్టచెప్పారని విశ్వసనీయ సమాచా రం. ఖాకీలపై అనుమానంతో సదరు వ్యాపారులు.. సీక్రెట్‌గా అక్రమ తతంగాన్ని అంతా వీడియో తీసి పెట్టుకున్నట్లు తెలి సింది. కానీ ఈ కేసుపై కొత్తగా బాధ్యతలు తీసుకున్న జిల్లా ఎస్పీ దృష్టి సారించి ఒత్తిడి చేయడంతో నిందితులందరినీ రిమాండ్ చేశారు. ఆంధ్ర వ్యాపారులను నమ్మకంగా పిలిపించి, కేసు చేసి, జైలు పాలు చేశారు. దీంతో ఖంగుతిన్న ఆంధ్ర వ్యాపారులు తామనుకున్నట్లే ఎస్సై మోసం చేశాడని గ్రహించి సీక్రెట్‌గా వారు తీసిన వీడియోల ను ఆ ప్రాంత నియోజకవర్గ ప్రజాప్రతినిధి కి.. సబ్ డివిజన్ పోలీస్ బాస్‌కు అందజేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### అంతా కుమ్మక్కైన వ్యవహారమిది..

ఈ నెల 5న రాష్ట్ర సరిహద్దు మండల కేంద్రంలో వాహన తనిఖీలు చేస్తుండగా పోలీసులకు ఆంధ్రవైపు వెళ్తున్న ఓ లారీ అనుమానాస్పదంగా తారసపడింది. దుండగులు లారీతో ఉడాయించేందుకు యత్నించగా వెంటాడి పట్టుకున్నారు. అందులో 440 సీల్ గోతాలతో కూడిన పిడిఎస్ బియ్యం కనిపించడంతో తమదైన శైలిలో విచారించారు. సూర్యాపేట జిల్లాకు చెందిన కొందరు రేషన్ డీలర్లు, పౌరసరఫరాల అధికారి, స్టేజ్ వన్ కాంట్రాక్టర్ కుమ్మక్కై పిడుగురాళ్ల, దాచేపల్లికి చెందిన అక్రమ బియ్యం వ్యాపారులకు అమ్ముకొని సొమ్ము చేసుకునేందుకు తరలిస్తున్నారన్న విషయం వెలుగుచూసింది. కేసులో తమ పేర్లు బయటపడకుండా ఆంధ్ర వ్యాపారులు, తెలంగాణ దళారులు కలిసి స్టేషన్‌కు చెందిన ఓ హోంగార్డు ద్వారా ఎస్సైను సంప్రదించినట్లు సమాచారం. ఇదే అదనుగా భావించి ఈ కేసులో డీల్ కుదుర్చుకునేందుకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సెవెన్ హోటల్‌ను ఎంచుకున్నారు. అందరూ అక్కడికి చేరుకొని ఏడున్నర లక్షలు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నట్టు, అందులో సగం సొమ్ము సైతం చెల్లించినట్టు సమాచారం. గతంలో ఇదే ఎస్ఐతో దెబ్బతిన్న ఆంధ్ర వ్యాపారులు తెలివిగా ఈ వ్యవహారాన్ని చాటుగా వీడియోలు తీసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొత్త ఎస్పీ చొరవతో మొత్తం 11 మందిపై కేసులుకాగా, బెయిల్‌పై బయటికొచ్చిన సదరు వ్యాపారులు ఎస్సై బాగోతంపై స్థానిక ఎమ్మెల్యేకు, సబ్ డివిజన్ పోలీస్ అధికారికి మొరపెట్టుకున్నట్టు, రహస్యంగా తీసిన వీడియోలు అందజేసినట్టు తెలిసింది. గతంలో ఇదే ఎస్సై సూర్యాపేట జిల్లాలో ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన ఓ స్టేషన్‌లో ఉండగా ఇలాగే వ్యవహరించడంతో అక్రమ వ్యాపారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ఇప్పుడు కూడా అదే దారిలో వెళ్తూ ఆరోపణలు ఎదుర్కోవటం గమనార్హం. హోటల్ సెవెన్‌లోని వీడియో ఫుటేజ్ పరిశీలిస్తే వ్యవహారమంతా బయట పడుతుందని వ్యాపారులు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి సరిహద్దు స్టేషన్ అక్రమాలపై చర్యలు చేపట్టాలని సర్వత్రా కోరుతున్నారు.

## నిషేధిత ఎండిఎంఏ డ్రగ్స్‌తో.. నలుగురు నిందితుల అరెస్టు

- ముంబై నుంచి హైదరాబాద్‌లోని మైలార్ దేవ్‌పల్లిలో సరఫరా
- 90 గ్రాముల ఎండిఎం డ్రగ్స్ స్వాధీనం. దీని విలువ రూ.10.80 లక్షలు గా అంచనా
- ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నలుగురు నిందితుల అరెస్టు





**రాజేంద్రనగర్, జూలై 28 (జనంసాక్షి) :**
నిషేదిత ఎండిఎంఏ డ్రగ్స్ ముంబై నుంచి తెచ్చి మైలార్ దేవ్‌పల్లి ఫ్రెండ్స్ కాలనీలో విక్రయిస్తున్నరాన్న సమాచారంతో మహిళాదేవపల్లి పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఆదివారం రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారంతో జూలై27న ఫ్రెండ్స్ కాలనీలో ఇంటి ఆవరణలో రైడ్‌ను నిర్వహించింది. ఈ దాడుల్లో నిందితులుగా జోగేశ్వరి ముంబైకి చెందిన సల్మాన్ షా (27)ఎ1, ఫ్రెండ్స్ కాలనీ చెందిన మహమ్మద్ అతీక్(35)ఎ2, టోలిచౌకి చెందిన రిజ్వాన్ అలీ(37)ఎ3, చార్మినార్ పందోడికి చెందిన మహమ్మద్ యాసిన్ (38)ఎ4, ముంబైకి చెందిన షహీద్ ఎ5, వాజిద్ ఏ6,నీతాఎ7, అబ్రార్ఎ8, నశీర్ఎ9, మహమ్మద్ సమీర్ఎ10 లుగా ఉన్నారని, పట్టుబడ్డారని అన్నారు. సోదాల్లో వీరినుంచి మొత్తం బరువు 90 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్‌ని స్వాధీనం చేసుకున్నారు. వారందరూ ఎండిఎంఏ డ్రగ్‌ని ముంబై మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన ఎ1 అయిన రజనీగంధతో కలిపి తాగుతున్నారు. ఎ2కి 50 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్ డెలివరీ చేయడానికి హైదరాబాద్ వచ్చారు. ఇంతలో టి-నాబ్ సిబ్బంది మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు వారిని అదుపులోకి తీసుకోగా నేరం అంగీకరించారు. నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు జ్యుడీషియల్ రిమాండ్ కోసం హాజరుపరిచారు. ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో మైలార్ దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ నరేందర్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో పాలుపంచుకోవాలి

- ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి, ఎన్సీసీ, ఏఎన్వో క్యాప్టెన్ డాక్టర్ విజయ్.



**మొయినాబాద్,28(జనం సాక్షి) :** విద్యార్థులు ఎన్సీసీ విభాగంలో పోటీ తత్వం ప్రదర్శించడం అభినందనీయమని ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి, ఎన్సీసీ, ఏఎన్వో క్యాప్టెన్ డాక్టర్ జి. విజయ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని హిమాయత్నగర్ గ్రామ సమీపంలో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాండ్ కాస్టింగ్ మంత్రుత్వ శాఖ, ప్రభుత్వ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కళాశాలలో వ్యస్థాపకులు ఛాన్సలర్ పురుషోతంరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు కార్గిల్ విజయ్ దివాస్కు సంబంధించిన పోటీలను నిర్వహించారు. ఎన్సీసీ విద్యార్థులకు వకృత్వ వ్యాసరచన క్రీడల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి, ఎన్సీసీ, ఏఎన్వో క్యాప్టెన్ డాక్టర్ విజయ్ పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్సీలో పాల్గొంటున్న విద్యార్థులు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ వి. పురుషోత్తంరెడ్డి, ఉపకులపతి డాక్టర్ ప్రొఫెసర్ దామోదర్, శ్రీధర్, ఎన్సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టికుండల్లో అమ్మవారికి బోనాల ఊరేగింపు



**మొయినాబాద్,28(జనం సాక్షి):** బోనాల సంబరాలను పురస్కరించుకోని మండల పరిధిలోని హిమాయత్నగర్ గ్రామ సమీపంలో గల ఎన్ఐఆర్టిస్ట్ విద్యా సంస్థల విద్యార్థినిలు మట్టికుండల్లో నీటి కుండలతో యావకొమ్మలను ఏర్పాటు చేసుకోని తెలంగాణ సాంప్రదాయానికి బద్ధంగా అద్దం పట్టేలా బోనాల సంబరాలను వైభవంగా నిర్వహించారు. విద్యను అభ్యసించే విద్యార్థులు బోనాలు ఎత్తుకోని అమ్మవారికి యావకోమ్మలతో నీటిని సమర్పించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల డీన్ రామారావు మాట్లాడుతూ తెలుగు సంప్రదాయ పండుగలను అందరు కలిసిమెలిసి చేసుకున్నప్పుడే ఆ పండుగలు ఎంతో ఉత్సవాన్ని ఇస్తాయని తెలిపారు. సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. విద్యార్థులు వివిద ప్రాంతాలకు చెందిన వారు అయినప్పటికీ మట్టి కుండలను, బోనాలను తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ఇంటర్, డిగ్రీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వరుస హత్యలు, నేరాలతో అట్టుడుకుతున్న కొత్తగూడెం








- మద్యం,గంజాయి, అక్రమ సంబంధాల మత్తులో పెరుగుతున్న నేరాలు
- వరుస హత్యలు, నేరాలతో అట్టుడుకుతున్న కొత్తగూడెం..
- క్షణికావేశంలో జరుగుతున్న దారుణాలపై భయాందోళనలు
- పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి కట్టడి చేయాలంటున్న ప్రజలు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 29 (జనంసాక్షి) :** నెల రోజులుగా కొత్తగూడెం పాల్వంచ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న వరుస హత్యలు, ఆత్మహత్యలు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలతో పాటు అక్రమ సంబంధాలు ఈ నేరాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి... క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. ఒక్క నెల రోజుల వ్యవధి లోనే కొత్తగూడెం నియోజక వర్గంలో పదుల సంఖ్యలో హత్యలు జరగడం పట్ల స్థానికులు భయబ్రాంతులకు గురవుతున్నారు..నిషేధిత మత్తు పదార్థాల సరఫరా, సేవనం పై పోలీస్ శాఖ ఎన్ని ప్రకటనలు గుప్పిస్తున్న వాటిని కట్టడి చేయడంలో విఫలం చెందుతుందని విమర్శలు ఎదుర్కొంటోంది. పట్టణం తో పాటు మారు మూల ప్రాంతాల్లో కూడా క్రైం రేట్ పెరుగుతుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది. సింగరేణి కార్మిక వాడల్లో పెరుగుతున్న హత్యల పరంపర ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల్లో కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది... రుద్రంపూర్ లో ఒక మహిళ తన ప్రియుడితో అక్రమ సంబంధం పెట్టుకుని పట్ట పగలు భర్తని హత్య చేయించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఉదంతం జరిగిన మరుసటి రోజే ఇదే ప్రాంతంలో నివసిస్తున్న ఓ వివాహిత తన భర్తతో ఎఫైర్ నడుపుతున్న మరో మహిళను టార్గెట్ చేస్తూ అటోలో వచ్చి ముసుగు వేసుకుని కత్తితో పొడిచింది. ఇదే చోట జరిగిన మరో అక్రమ సంబంధం వ్యవహారం కారణంగా ఓ వ్యక్తిని చంపి రామవరం పరిసర ప్రాంతాలలో మృత దేహం పారవేసినట్లు స్థానికులు చెబుతున్నారు.. వారం రోజుల క్రితం కొత్తగూడెం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న శ్రీనివాస్ భార్యపై అనుమానంతో హత్య చేసినట్లు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.తాజాగా జిల్లా కేంద్రం బూడిద గడ్డ బస్తీలో జులాయిగా తిరుగుతూ తన తల్లి సంపాదనతో జల్సాలు చేసే వినయ్ కుమార్ అనే యువకుడు తరచూ డబ్బుల విషయంలో గొడవలు చేస్తూ ఉంటాడని తెలుస్తుంది..శనివారం మరో సారి ఇదే విషయం పై వివాదం జరిగి ఆవేశంలో రోకలి బండతో తల్లిని కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మరణించింది. వెంటనే తేరుకుని ఆవేశంలో తాను చేసిన దారుణం తలుచుకుని భయంతో తాను సైతం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్పీ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇక్కడి నెత్తురు మరకలు అరక మునుపే సాయంత్రం పాల్వంచలో డిగ్రీ కళాశాలలో జరిగిన వివాదం ఓ విద్యార్థిని బలి తీసుకుంది... పాత కక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు తెలుస్తోంది. ఇదే మండలం జగన్నాథపురం గ్రామంలో బెట్టింగ్ యాప్ లో పెట్టుబడి పెట్టీ సుమారు 70 వేలు పోగొట్టుకున్న ప్రవీణ్ తల్లిదండ్రులకు సమాధానం చెప్పుకోలేక ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బలవన్మరణం చెందాడు. ఇలా వరుసగా జరుగుతున్న మర్డర్ లతో పాటు ఆత్మహత్యలు కొన్ని సివిల్ కేసులు పోలీసులకు తలనొప్పిగా మారాయి.... ఈ వ్యవహారంలో కొందరు విలేకరుల పాత్ర కూడా ఉండడంతో ఆ శాఖ అధికారులు కఠిన చర్యలకు సిద్ధం అవుతున్నారు. అడ్వకేట్ హత్య జరిగిన తరవాత ఈ విషయంలో బ్లాక్ మెయిల్ కు పాల్పడి విలేకరి ముసుగు తొడిగిన నలుగురు వ్యక్తులను జైలుకు తరలించారు. ఓ దళిత కాంట్రాక్టర్ తనను కొందరు బెదిరించారని , డబ్బులు డిమాండు చేశారని తనకు చావే శరణ్యం అంటూ విడుదల చేసిన విడియో సంచలనం సృష్టించింది. భూ కబ్జాలు, స్థలాల ఆక్రమణ, భవనాల నిర్మాణంలో జోక్యం నిత్యకృత్యంగా మారింది. యాడ్స్ పేరిట బలవంతపు వసూళ్ళతో భాదితులు బెంబేలెత్తుతున్నారు. మునిసిపల్ పరిధిలోని 16 వ వార్డ్ భూ మాఫియాకు కేంద్రంగా మారిందని ఇందులో కొందరు జర్నలిస్ట్ లు ముఖ్య భూమిక పోషిస్తున్నారని స్థానికంగా చర్చ జరుగుతుంది. 3 టౌన్ పరిధిలో ఇటీవల గంజాయి పట్టివేత కేసులో కొందరిని స్టేషనుకు పిలిచి మందలించినట్లు తెలిసింది. పాల్వంచలోని ఓ వ్యభిచార గృహంలో అక్రిడేషన్ కార్డు చూపించి పడతులను లొంగ దీసుకోవడమే కాకుండా కొంత మొత్తాన్ని డిమాండు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకునే ఈ ఘటన జర్నలిస్ట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. కనీస అర్హత , చదవడం, రాయడం కూడా రాని వ్యక్తులు ఈ రంగంలో ప్రవేశించి తమ చట్ట వ్యతిరేక వ్యాపారాలు, కార్యకలాపాలు నిర్వహించుకుందుకు పవిత్రమైన వృత్తిని భ్రష్టు పట్టిస్తున్నారని అరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ పబ్బం గడుపుకునేందుకు కొందరు రాజకీయ నాయకులు సైతం ఇటువంటి వారిని ప్రోత్సహిస్తున్నట్లు విమర్శలున్నాయి. వీరి ఆగడాలు శృతి మించడంతో అర్హత కలిగి, దశాబ్దాలుగా ఈ వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఓ పోలీస్ ఉన్నతాధికారి ఈ సీరియస్ గా ఉన్నట్లు, ఓ కుటుంబ వ్యవహారంలో అతిగా వ్యవహరించిన పాల్వంచకు చెందిన ఓ పాత్రికేయుడిపై చేయి కూడా చేసుకున్నట్లు ప్రచారం జరిగింది ..దీనిపై ఆందోళనకు సిద్ధం అని ప్రకటించిన ఓ సంఘం నాయకులు ఆ కార్యక్రమం రద్దు చేయటం ఆసక్తికర చర్చకు దారి తీసింది. యూనియన్ ల పేరుతో సంఖ్య బలం పెంచుకునేందుకు , ఉనికిని కాపాడుకునేందుకు ఇటువంటి వారిని ప్రోత్సహించడం వల్ల జర్నలిస్ట్ వృత్తికి కళంకం ఏర్పడుతుంది. జరుగుతున్న పరిణామాలపై పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో దృష్టి సారించి నేరాలను అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు చేపట్టాలని , తప్పు చేసిన వారు ఏ రంగంలో ఉన్నా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎన్టీపీసీ పవర్ తెలంగాణకు అక్కర్లేదా?

- ఎన్నిసార్లు లేఖలు రాసినా పట్టించుకోని తెలంగాణ సర్కారు
- రామగుండంలో ప్రతిపాదిత మరో 2400 మెగావాట్ల పవర్ ప్లాంట్ల పీపీఏపై అలసత్వం
- కేంద్రబొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి



**న్యూఢిల్లీ, జూలై 28 (జనంసాక్షి) :** తెలంగాణలో విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా.. రాష్ట్రప్రజలకు వీలైనంత ఎక్కువ విద్యుత్‌ను అందుబాటులో ఉంచాలనుకున్న కేంద్ర ప్రయత్నాలకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా రామగుండంలో సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటుచేసి 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టే ప్రాజెక్టునకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఆమోదముద్ర వేసిందని, మొదటి విడతగా 800 మెగావాట్ల సామర్థ్యమున్న 2 పవర్ ప్లాంట్లను ఎన్టీపీసీ ఆధ్వర్యంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందని, రూ.10,598.98 కోట్లతో చేపట్టిన ఈ రెండు పవర్ ప్రాజెక్టుల్లో మొదటి 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను 3 అక్టోబర్ 2023 నాడు, రెండో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను 4 మార్చ్ 2024నాడు ప్రధాని నరేంద్రమోదీ జాతికి అంకితం చేశారని తెలిపారు. ఈ 1600 మెగావాట్ల ప్రాజెక్ట్ లో 85% విద్యుత్ ను తెలంగాణ అవసరాలకే వినియోగిస్తున్నారని, ఈ 4వేల మెగావాట్ల ప్రాజెక్టులో మిగిలిన 2400 మెగావాట్ల ప్రాజెక్టును కూడా వీలైనంత త్వరగా ప్రారంభించుకుని.. రాష్ట్రంలో విద్యుత్ భద్రత కల్పించాలని కేంద్రం భావిస్తోందని, ఎన్టీపీసీతో రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్‌ట్రాన్స్‌కో) విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పీపీఏ) చేసుకోవాల్సి ఉంటుందని, దీని తర్వాతే ప్లాంట్ల ఏర్పాటుకు, తగినంత బొగ్గు అందుబాటులో ఉంచుకోవడం మొదలైన అంశాలపై ఎన్టీపీసీ పని ప్రారంభిస్తోందని, పీపీఏ విషయంలో త్వరగా స్పందించి సహకరించాలని.. రాష్ట్ర ప్రభుత్వానికి 4సార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని, 5 అక్టోబర్, 2023 నాడు, 9 జనవరి, 2024 నాడు, 29 జనవరి, 2024 నాడు.. ఆ తర్వాత మొన్న 29 ఏప్రిల్, 2024 నాడు లేఖలు రాస్తే.. వీటికి టీఎస్ ట్రాన్స్‌కో నుంచి సమాధానం లభించలేదు. ఇన్నిసార్లు లేఖలు రాసినా.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించని పక్షంలో.. దీన్ని రాష్ట్ర ప్రభుత్వానికి రామగుండంలో కేంద్రం నిర్మించనున్న ఎస్‌టీపీపీ-2 ప్రాజెక్టునుంచి విద్యుత్ కొనుగోలు చేసే ఆసక్తి లేదన్నట్లుగానే భావించాల్సి వస్తుందని ఎన్టీపీసీ లేఖలో పేర్కొంది. మార్చి 2024లో తెలంగాణలో గరిష్ఠంగా (పీక్ పవర్ డిమాండ్) 15.6 గిగావాట్ల డిమాండ్ ఎదురైంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ) అంచనాల ప్రకారం.. 2030 నాటికి తెలంగాణలో పీక్ పవర్ డిమాండ్ ఇప్పుడున్న దానికి రెట్టింపు కానుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని.. పెరుగుతున్న పరిశ్రమలు, గృహ అవసరాలకు నిరంతరాయంగా విద్యుత్ ను అందించేందుకు.. రెండోదశ ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ (2400 మెగావాట్లు)ను వీలైనంత త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడం అత్యంత అవసరముందని, ఎన్టీపీసీ రాస్తున్న లేఖలపై స్పందించి పీపీఏ చేసుకుంటే అంది రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడినట్లు అవుతుంది. దీన్ని వెంటనే తెలంగాణ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుని సానుకూల చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

## ఆగస్టు చివరికల్లా అందుబాటులోకి నయీమ్ నగర్ బ్రిడ్జ్

- పనులు వేగవంతంగా జరుగుతున్నాయి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ ఈస్ట్, జులై 28 (జనం సాక్షి) :** దశాబ్దాల కలగా ఉన్నటువంటి నయీమ్ నగర్ బ్రిడ్జి (పెద్ద మోరి) పనులు చివరి దశకు చేరుకున్నాయని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. రెండవ దశ పనులు పూర్తి కావచ్చాయని ఆగస్టు చివరికల్లా రవాణాకు సిద్ధంగా బ్రిడ్జి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికి రెండవ దశ బ్రిడ్జి పనులు కూడా పూర్తి కావచ్చాయని చివరి దశ బ్రిడ్జి పనులు పూర్థయినా క్రమంలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు.బ్రిడ్జ్ నిర్మాణ పనుల్లో నాణ్యత పరమైన ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు.చిరకాల కోరికగా ఉన్న పెద్దమోరి నిర్మాణం ద్వారా ప్రధాన రహదారికి మరియు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కలుగుతున్నాయని ఎమ్మెల్యే ఆశభావం వ్యక్తం చేశారు. తేలికపాటి వర్షాలకు సైతం కూరుకుతున్న పెద్ద మోరి వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో కోతలకు గురైన ప్రదేశాలను మరియు అక్రమా నిర్మాణాలను కూల్చి పనులు జరుగుతున్నాయని తెలిపారు.వచ్చే వర్షాకాలం నాటికి ఎంతటి వర్షభావ పరిస్థితి ఉన్నాకూడా ప్రజా రవాణకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా
- ఘనంగా అనుగ్రష్టమి అనుఘా దేవి దత్తవ్రతం





**హైదరాబాద్, జూలై 28 (జనంసాక్షి) :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఐవీఎఫ్ రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ మంజుల, రాజు ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి టెంపుల్ కొత్తపేటలో జరిగిన శ్రీ అనుగ్రష్టమి అనుఘా దేవి దత్తవ్రతంలో ముఖ్య అతిథిగా అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళ విభాగ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలు అందరూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, రైతులు అందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు బాగుండాలని,గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బిక్షపతి,ఐవీఎఫ్ యూత్ ట్రెజరర్ నరేష్, సంపత్, ఐవీఎఫ్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి మైసమ్మ జాతరలో బోనమెత్తిన వివేక్





**మంచిర్యాల, జూలై 28 (జనంసాక్షి) :** మందమర్రి మండలం బొక్కల గుట్ట రాజీవ్ రహదారి సమీపంలో గాంధారి మైసమ్మ తల్లి బోనాల జాతర పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.తో పాటు మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు తదితరులు మైసమ్మ తల్లికి బోనం సమర్పించుకుని మొక్కులు చెల్లికుంచుకున్నారు. అలాగే మందమర్రి మండలం బురుద గూడెం లోని అష్టలక్ష్మి అమ్మవారి బోనాల జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత గాంధారి మైసమ్మ తల్లికి బోనం సమర్పించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వర్షాలు మంచిగా కురిసి రైతులకు మంచి పంటలు పండాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పేదలలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుందని వివేక్ అన్నారు. మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు, కాంగ్రెస్ నేతలు బండిసదానందం తదితరులు పాల్గొన్నారు.










Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370